వ్యవస్థాపకులు
**కీ||శే|| మునుగంటి శ్రీరామమూర్తి**
గౌరవ సంపాదకులు
**డా|| శ్రీమాన్ కొమాండూరి శేషాద్రి**
సంపాదకుడు
**మునుగంటి వెంకట్రావు**

**64వ సంవత్సరపు ప్రచురణ**

# గానకళ

సంగీత మాసపత్రిక

**అంతర్జాతీయ సంగీత మాసపత్రిక**

**సంపుటి - 64** **నవంబర్ - డిసెంబర్ 2025** **సంచిక - 6 - 7**













64వ సంవత్సరపు ప్రచురణ

Dummy Publication

# గానకళ

డమ్మీ ప్రచురణ

అంతర్జాతీయ సంగీత మాసపత్రిక

30-1-29, రంగయ్యనాయుడువీధి, కాకినాడ - 533001, సెల్ : 9441488721

సహాయ సంపాదకులు

**శ్రీ వాసా గోపీనాథరావు**
విశ్రాంత ప్రిన్సిపాల్, సంగీత నృత్యకళాశాల, హైదరాబాద్

**శ్రీ కె.వి. బ్రహ్మానందం**
విశ్రాంతాచార్యులు, ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల, విజయవాడ

**శ్రీ మండలీక సీతారాఘవరావు**, చెన్నై

**శ్రీ జయంతి సత్యనారాయణ శాస్త్రి**, కాకినాడ

సంపుటి - 64 | నవంబర్ - డిసెంబర్ 2025 | సంచిక - 6 - 7

## ఈ సంచికలో....

పేజీలలో

1. గతానికి స్వాగతం - నాదానుభూతి : తంబుర - శ్రీ మల్లాది సూరిబాబు ........ 3
2. 'పండగ' అంటే - శ్రీ మోదుమూడి సుధాకర్ ........ 6
3. లలిత సంగీత చక్రవర్తి కృష్ణమోహన్ - శ్రీ ఆచారం షణ్ముఖాచారి ........ 8
4. అపురూపరాగాలలో కీర్తనలు వెలయించిన తిరువత్తియూర్ త్యాగయ్యర్ (1845-1917) - శ్రీ ఆకోండి శ్రీనివాస రాజారావు ........ 11
5. Kurnool as a Seat of Music and It's Prominence in the musical journey of Padmabhushan Sangeeta Kalanidhi Late Dr. Sri Sripada Pinakapani - M. Santha Kumari ........ 22
6. సంగీత సభల కార్యకలాపములు - 'విహారి' ........ 26

## ముఖచిత్రం

1) విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ, (కళాభారతి)లో విద్వాన్ ద్వారం దుర్గా ప్రసాదరావు గారికి సంస్థ 24వ వార్షిక జాతీయ పురస్కార దృశ్యం.

2) 2.7.25న కర్ణాటిక,పార్థసారథిస్వామి సభ చెన్నై నుండి "పల్లవి చక్రవర్తి"బిరుదు సన్మానం పొందిన విదుషి శ్రీమతి మండ సుధారాణి.

3) 12.7.25.న గుంటూరు శ్రీ గాయత్రి మహిళాసంగీత సన్మండలి లో గానకళానిధి శ్రీ వింజమూరి వరదరాజయ్యంగార్ స్మారక అవార్డును స్వీకరించిన విద్వాన్ శ్రీ ఏ.ఎస్.మురళి, చెన్నై.

4) 'గాయక సార్వభౌమ' సంగీత పరిషత్, స్వరఝరి సంయుక్త ఆధ్వర్యంలో ఘనసన్మానం పొందిన మృదంగ విశారదులు శ్రీ కొమ్మాజోశ్యుల సద్గురుచరణ్.

5) విజయనగరంలో "జయలయోత్సవం"లో ఘనసన్మానం పొందిన మృదంగ మార్తాండ విద్వాన్ శ్రీ వంకాయల వెంకటరమణ మూర్తి.

6) విశాఖ మ్యూజిక్ అకాడమీ, విశాఖ నుండి శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ అవార్డు అందుకొన్న విద్వాన్ డా.ఆర్.సూర్య ప్రకాశ్.

**Email : ganakalamagazine@yahoo.co.in** కు కళాకారులు, సంస్థలు - వార్తలు, ఫోటోలు పంపవచ్చు.

**ganakala.in వెబ్ పేజీలో గానకళ పూర్వ సంచికలు, కొత్త సంచికలు చూడవచ్చు.**

గతానికి స్వాగతం

# నాదానుభూతి : తంబుర



- మల్లాది సూరిబాబు
ఫోన్ : 9182718656

'గతకాలము మేలు వచ్చు కాలము కంటెన్' అంటాడో ప్రసిద్ధ కవి. తెలుగు వారికి కోసం 1948 లో విజయవాడలో రేడియో కేంద్రం ఆవిర్భవించింది.

స్థానికంగా ఉన్నకొందరు సంగీతవిద్వాంసులు నిలయకళాకారులయ్యారు. 'గాయక పితామహుడైన పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారి శిష్యులే ఎక్కువ. అప్పటికే సుప్రసిద్ధులైన కర్ణాటక సంగీత విద్వాంసులు, డా. మంగళంపల్లి బాలమురళీకృష్ణ, వోలేటి వేంకటేశ్వర్లు, శ్రీరంగం గోపాలరత్నం, వింజమూరి లక్ష్మి మొదలైన వారి పేర్లు శ్రోతకు బాగా పరిచయమయ్యాయి. యింటా బయటా రేడియో ఒక్కటే అందరికీ కాలక్షేపసాధనమయ్యింది. వినబడే సినిమా పాటలకోసం చాతక పక్షుల్లా శ్రోతలు ఎదురుచూస్తుండేవారు. యిష్టంగా వినాలనే కోరిక లేకపోయినా పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణ, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న గ్రామీణ స్త్రీలతో పరిచయాలు, నిమ్మతోటల సాగు, యాజమాన్య పద్ధతులు, అసంఘటిత కార్మికుల సమస్యలు, వంటి రొటీను కార్యక్రమాలమధ్య అప్పుడప్పుడు వినిపించే సినిమాపాటల కోసమే రేడియోలు ముందు పడిగాపులు పడేవారు.

చేదు మందును తేనెతో పుచ్చుకోమన్న విధంగ సినీగీతాలు అనుపానంగా వస్తుండేవి.

సమర్థులైన సంగీత విద్వాంసుల సంఖ్య అప్పట్లో ముప్పై మందికి పైనే. Care taker గా వివిధ వాద్యాలను పర్యవేక్షించే వారుకూడా ఉండేవారు.

వయొలిన్, వీణ, వేణువు, మృదంగం వంటి వాద్య కళాకారులే బహుళ సంఖ్యలో ఉండేవారు. బయటనుండి కాంట్రాక్టు పద్ధతిలో కళాకారుల్ని పిలిచేవారు. వాద్య బృందం పేరున సోమవారాల్లో మధ్యాహ్నం ఓ అరగంటసేపు నిలయవిద్వాంసుల గోష్టి ప్రత్యక్ష ప్రసారం యింద్ర సభను తలపించేది.

సాధారణంగా లోకంలో వృత్తులకూ ప్రవృత్తులకూ సంబంధముండదు. సంగీతమే

ప్రవృత్తిగా వున్న రేడియో నిలయకళాకారులకు, ఆ వృత్తులే దొరకటం వారి పుణ్యం. సంగీతాన్నే నమ్ముకుని అద్భుతంగా గానం చేసే వారందరూ హాయిగా జీవిస్తున్నారని చెప్పలేం.

నాదస్వరం, క్లారినెట్, వేణువు, వీణ, తబ్లా, మృదంగం వంటి వాద్యాలను నమ్ముకున్న వారెందరో ఉన్నారు. చాలామందికి ఉద్యోగ భద్రత ఉండదు. స్థిరమైన సంపాదన ఉండదు. ప్రతి సంగీత కచేరీలలో సాధారణంగా కనిపించే శృతి వాద్యం తంబురా. హిందూస్తానీ సంగీత కచేరీలలో రెండు తంబురాలుంటాయి. తంబురా శృతి సహకారం కోసం శాశ్వత ఉద్యోగార్హత కల్పించిన ఏకైక మాధ్యమం ఆకాశవాణి. గాత్రంలో గానీ, వాద్యంలో గానీ తగినంత అర్హత (B-High గ్రేడు) కలిగిన వారినే తంబురా వాద్య కళాకారునిగా నియమిస్తారు. యితర ఉద్యోగాల మాదిరిగా వీరికీ అన్ని సదుపాయాలూ ఉంటాయి.

విజయవాడ కేంద్రంలో ప్రసిద్ధులు NCV జగన్నాధాచార్యులు, బలిజేపల్లి రామకృష్ణ శాస్త్రి, చల్లపల్లి కృష్ణమూర్తి, అడసుమిల్లి కుటుంబయ్య, శ్రీమతి ఇందిరా కామేశ్వరరావు మొదలైన సంగీత విద్వాంసులు తంబురాశృతి కోసమే నియమింపబడిన నిలయకళాకారులు.

‘‘తంబురా వాద్యాన్ని ప్రణవనాదంగా భావించి చిత్తశుద్ధితో ఉద్యోగం చేసిన వీరు నాకు ఆదర్శ ప్రాయులు.

విద్వాంసుల వెనుక కూర్చుని ‘తంబురా వేయడం’ నామోషీగా భావించే వారున్న ఈ కాలంలో గాయనీ గాయకుల్లో దోషాలున్నా పక్కనబెట్టి, తంబురాను శృతిశుద్ధంగా సిద్ధంచేసి, కూర్చుని శ్రద్ధా భక్తులతో తంబురా వేయటంలో ఆదర్శ ప్రాయులైన విద్వాంసులను చూశాను. వారితో తరుచు సంగీత గోష్టులు చేశేవాడిని. మృదంగ విద్వాంసుడైన యల్లా సోమన్నకు యెల్లా వెంకటేశ్వరరావు దత్తపుత్రుడు. యిద్దరూ లబ్ధ ప్రతిష్టులే.

శృతిశుద్ధమైన, సొగసైన మృదంగ వాద్యానికి పెట్టిన పేరు ఎల్లా వెంకటేశ్వరరావు. తంబురా శృతి చేయటంలో నిష్ణాతుడు. తంబురాకు జీవాళి యే ముఖ్యం. తంబురాకున్న నాలుగు తీగలను ఒక్కసారి ఖచ్చితంగా శృతిచేస్తే కచేరీ పూర్తయ్యే వరకూ శృతిలో మార్పు రాకూడదు. పరిపక్వమైన మధురనాదం వచ్చేలా తంబురా శృతి చేయటం కూడా ఒక ప్రత్యేకమైన విద్య. అరియక్కుడి, సెమ్మంగుడి శ్రీనివాసయ్యర్, జి.ఎన్. బాలసుబ్రమ్మణ్యం, ఎం.ఎల్.

వసంతకుమారి మొదలైన పెద్ద విద్వాంసుల ప్రక్కన కూర్చుని తంబురా శృతి సహకారంతో గానంచేసిన వారి శిష్యులందరూ ఈ వేళ ఎంతో పేరు ప్రఖ్యాతులు గడించారు.

సంగీతం తెలిసినా తంబురా శృతిని అనుభవిస్తూ గానం చేయడం ఒక వరం. అలభ్యమైన ఆ అనుభూతి గాయకులందరికీ సిద్ధించదు. ఎలక్ట్రానిక్ తంబురాలు అవసరానికే తప్ప మానసిక ఆనందానుభవాన్నివ్వలేవు. వెనకటి తరంలోని మహావిద్వాంసులతో కూడా తప్పనిసరిగా తంబురాలుండేవి.

తంబురా శృతి చెదిరిపోకుండా కచేరీ పూర్తయ్యే వరకూ, ప్రశాంత చిత్తంతో సంగీతాన్ని ఆస్వాదించే గుణం కలిగిన వారు గానీ, శిష్యులుగానీ కూర్చునేవారు.

తంబురా అలంకార వస్తువు కాదు. ఆడంబరంగా ఫోటోలు దిగడానికీ కాదు. వీణ, సితార్, వంటి మీటు వాద్యాలు లక్షణంగా శృతి చేయగలిగితే మూడవవంతు సంగీతజ్ఞానం లభించినట్లే అంటారు పెద్దలు.

కచేరీ ప్రారంభమవ్వగానే తంబురా నాదం అవిచ్ఛిన్నంగా సాగాల్సిందే. అనుక్షణం శృతి చెదిరిపోతూ, సవరిస్తూంటే పాడేవారికీ వినేవారికీ తలనెప్పి వ్యవహారమే. తంబురా చంటి పిల్లవాడితో సమానం. ముద్దొస్తున్నాడని ఎత్తుకోబోతే ఒక్కసారి గుక్కపెట్టి ఏడ్చే పశి బాలునితో తంబూరాను పోల్చవచ్చు. ఒడుపుగా ఎత్తుకోలేని వారిని జూస్తే పిల్లలు గుక్కపెట్టి ఏడ్చినట్లుగా, తంబురా, మీటలేని వారి చేతిలో నాదం పుట్టకపోగా అపశృతితో తీగలన్నీ చెదిరిపోతాయి. ELE శృతి సౌకర్యానికీ సుఖానికీ అలవాటు పడ్డ చెవులకు తంబురాలో ప్రతిధ్వనించే స్వయంభూ ధ్వనుల సహజ నాదసుఖం తెలుస్తుందా? తెలియదు.

నదీనాం సాగరో గతిః (నదులన్నీ సముద్రంలోనే కలుస్తాయి) అన్నట్లు, కోలాహలంగా కనిపించే స్వరాలన్నీ, తిన్నగా కలిసేది ఆధార షడ్జంలోనే.

సుస్వరంతో కూడిన సుమధురనాదం తంబురా శృతిలోనే ఐక్యమవుతుంది. మెలోడీ అంటే అదే అర్థం. నాదం నిండిన కమ్మని కంఠస్వరంతో వేలాది పాటలు పాడి, సినిమా పాటలకు సంగీత గౌరవాన్ని కల్పించిన ఘంటసాల చేతిలో కనబడేది ఈ తంబురాయే అని గమనించే ఉంటారు.

★ ★ ★

సుధా తరంగమ్

# 'పండగ' అంటే



- మోదుమూడి సుధాకర్
9885183988. విజయవాడ

నాకు ఊహ తెలిసినప్పటి నుండీ 'పండగ' అంటే, నాకు తెలిసింది – తాతయ్యగారి (పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారి) వర్ధంతి ఉత్సవాలే. ఏడాదంతా ఆ అయిదు రోజులకోసమే ఎదురుచూస్తాను. ఆమాటకొస్తే, నాకే కాదు; నా సహాధ్యాయులకీ, మా గురువుగారైన అన్నవరపు రామస్వామిగారికి, వారితో పంతులుగారి దగ్గర సంగీతాభ్యాసం చేసినవారికీ.. అది పండగే.

కొత్త బట్టలు కొనుక్కునేదీ అప్పుడే.. కొత్త కీర్తనలు నేర్చుకొని, ప్రదర్శించేదీ అప్పుడే. ఎక్కడెక్కడి శిష్యగణం కలిసేదీ అప్పుడే. పిండి వంటలతో తృప్తిగా భోజనం చేసేదీ అప్పుడే.

ఈ పండుగ సంప్రదాయం ఈనాటిది కాదు. 101 ఏళ్ళనుండీ నిరాటంకంగా వస్తోంది. కన్న తల్లిదండ్రులనే మరచిపోతున్న ఈరోజుల్లో...విద్యనేర్పిన గురువును, పరమ గురువును, పరమేష్ఠి గురువును, గురువంశాబ్ధి చంద్రులైన త్యాగరాజస్వామిని ఆ పండుగలో స్మరించుకొని, వారందరికీ నాదనీరాజనం సమర్పించడం నిజంగా పూర్వజన్మ సుకృతమే!

1917 లో త్యాగరాజస్వామి ప్రశిష్యులైన సుసర్ల దక్షిణామూర్తి శాస్త్రులవారు, తాము పరమపదించేవరకూ, తమ గురువుగారైన ఆకుమడుల వేంకటసుబ్బయ్యగారి వర్ధంత్యుత్సవాలను, త్యాగరాజ ఉత్సవంతో కలిపి వైభవంగా నిర్వహించేవారు.

అంటే, ఈ గురు సంస్మరణోత్సవాలకు నూటయాభై సంవత్సరాల పైబడిన చరిత్ర ఉందన్నమాట! బహుశః ఇది సంగీత చరిత్రలోనే ఒక సువర్ణాధ్యాయం!

పంతులుగారు, తమ సహవిద్యార్థులతో కలసి, 1917 నుండీ కొన్నాళ్లు మచిలీపట్నంలో గురువుల ఉత్సవాలు నిర్వహించి, అనంతరం బెజవాడకు తమతోపాటు ఉత్సవ నిర్వహణ బాధ్యతనూ తీసుకువచ్చారు. తమ గురువులు ఏవిధంగా ఉత్సవాలను నిర్వహించారో– తు.చ తప్పకుండా అదే సంప్రదాయన్ని తమ జీవితాంతం కొనసాగించారు.

ఉత్సవ నిబంధనలు ఆసక్తికరంగా ఉండేవి.. 1.వారి గురుపరంపరలోని వారికే ఆ ఉత్సవాలలో పాల్గొనే అవకాశం ఉంటుంది. మృదంగ విద్వాంసులకు మాత్రం దీనినుండి మినహాయింపు.

2. కార్యక్రమాల నిర్వహణలో ఖచ్చితమైన సమయ పాలనచేయాలి.

3. పాల్గొనే శిష్యగణం, ఉత్సవ నిర్వహణ నిమిత్తం, తమ శక్తి కొలదీ విరాళం ఇవ్వాలి.

4. సమయానుకూలముగా ఎటువంటి సవరణ అవసరమైనా, అందుకు సిద్ధంగా ఉండాలి.

5. తమకు కేటాయించిన బాధ్యతలను, ప్రతి ఒక్కరూ శక్తివంచనలేకుండా నిర్వర్తించాలి.

పంతులుగారు, పై విధంగా ఒక నియమావళి రూపొందించి, కార్యక్రమాలను, ముందువరుసలో కూర్చొని, ప్రారంభం నుండి మంగళం వరకూ పర్యవేక్షిస్తూ, ఎంతో ఆదర్శవంతంగా నిర్వహించేవారు.

దుర్గాపురంలో, శరభయ్యగారి గుళ్ళలోని కళ్యాణ మంటపం వేదికగా ఆ ఉత్సవాలు జరిగేవి కళాపోషకులైన బేతపూడి శరభయ్యగారు, తమ వేదికను ఉచితంగా ఇవ్వటమేకాక, భోజన ఖర్చు తామే భరించేవారు. ఉత్సవాలలో అయిదు రోజులూ కళాకారులతోపాటు, హాజరైన శ్రోతలకూ భోజన ఏర్పాటు ఉండేది. బెజవాడ సత్యనారాయణపురంలోని సగం బ్రాహ్మణ్యం అయిదురోజులూ అక్కడే ఉండేవారు.

పంతులుగారు, మధ్య మధ్యలో భోజనాల పంక్తుల దగ్గరకువచ్చి, 'ఈరోజు ఫలానావారు ఏ కీర్తన చివరిగా పాడారు?' అంటూ ఒకరిని ప్రశ్నించేవారు. వారు భోజనంచేయడానికే వచ్చారా? లేక నిజంగానే కచేరీలు విన్నారా? అని నిర్ధారించుకొనేవారు.

ప్రతి సంవత్సరం, ఉత్సవాలలో భోజనం వండి, వడ్డించేందుకు హేమాద్రి వెంకయ్యగారనే పెద్దమనిషిని రప్పించేవారు పంతులుగారు. అయిదురోజులూ ఆయన చేతి వంట, అమృత తుల్యంగా ఉందని అందరూ ప్రశంసించడం కద్దు.

1950 వ సంవత్సరం, ఒక చిత్రం జరిగింది. ఉత్సవాలు అయిదురోజులూ దిగ్విజయవంతంగా ముగిశాక, భోజనాలకు ముందు, పంతులుగారు, ఒక ప్రకటనచేశారు– 'దయచేసి హేమాద్రి వెంకయ్యగారు వేదికపైకి రావాలి' అని. పాకశాల నుండివచ్చి, వెంకయ్యగారు వినయంగా చేతులు కట్టుకొని నిలుచున్నారు. తన వల్ల ఏదైనా పొరపాటు జరిగిందేమోనని ఆయన ఒకింత ఆందోళన చెందారు.

పంతులుగారు, సభనుద్దేశించి, 'ఉత్సవాలలో, ఇన్ని సంవత్సరాలుగా మనకు ఎంతో రుచికరమైన భోజనం పెట్టిన 'హేమాద్రి వెంకయ్యగారి చేయి నిజంగా బంగారమే! అందుకే ఆ చేతికి ఈ బంగారు కంకణం' అంటూ, ఒక బంగారు కంకణాన్ని ఆయనచేతికి తొడిగారు.

ఊహించని ఈ సన్మానానికి ఉబ్బితబ్బిబ్బై, వెంకయ్యగారు, ఆనందబాష్పాలతో పంతులుగారికి పాదాభివందనం చేశారు.సభికుల చప్పట్లతో హాలు మారుమ్రోగింది.

ఇటువంటి దృశ్యం ఎంత అరుదు? ఏ స్థాయివారైనా, తమ వృత్తిపై కనబరచే శ్రద్ధాసక్తులను గౌరవించే సద్గుణ సంపన్నులు పంతులుగారు!

అయితే ఆ సంవత్సరమే ఆ సత్కారం ఎందుకు చేశారో తరువాత తెలిసింది అందరికీ... ఆ రోజే పంతులుగారు చివరిసారిగా అక్కడ భోజనం చేసినది! ఆ మరుసటి సంవత్సరం అదే ఉత్సవాల ప్రారంభం రోజు ఉదయం, గురు పూజానంతరం మడిబట్టలతోనే.. తమ గురువుల సన్నిధికి చేరిపోయారు 'గాయక సార్వభౌములు'.

★ ★ ★

# లలిత సంగీత చక్రవర్తి కృష్ణమోహన్

ఆచారం షణ్ముఖాచారి



"లాలిత్యమే ప్రాణంగా, సరళత్వమే మార్గంగా, రసభావాలు ఆధారంగా, పండిత, పామరజనాన్ని రంజింపజేసేదిగా విలసిల్లేకవితా సుధా ఝురుల సుందర సాహిత్యమే లలిత గీతం" అని ప్రముఖ లలిత గీతాల విద్వన్మణి చిత్తరంజన్ గారు సెలవిచ్చారు. అన్ని రకాల సంగీత రీతులను తనలో ఇముడ్చుకునే తత్త్వం లలిత సంగీతానికి వుంది. తేలిక పదాలద్వారా తక్కువ వాద్య పరికరాల సమ్మేళనంగా ప్రజలను చైతన్యవంతులను చేసే లక్షణం లలితగీతానికి, ఆ సంగీతానికి వుంది. మద్రాసు ఆకాశవాణి కేంద్రంలో 'గీతావళి' అనే పేరుతో లలిత సంగీత కార్యక్రమాలను బాలాంత్రపు రజనీకాంత రావు గారు ప్రసారం చేయిస్తూ వుండేవారు. మల్లిక్, గోపాల శర్మ, కామేశ్వర శర్మ, నారాయణ అయ్యర్ వంటి కళాకారులతో లలిత గీతాల రికార్డింగ్ కోసం ఒక వాద్యబృందాన్ని రజనీకాంతరావు యేర్పాటుచేశారు. 'రమ్యలోకం' పేరుతో రజనీకాంతరావు గారు లలిత గీతాలను ప్రసారం చేయిస్తుండేవారు. అప్పట్లో వైజయంతిమాల తల్లి వసుంధరాదేవి, డి.కె. పట్టమ్మాళ్, టంగుటూరి సూర్యకుమారి, రావు బాలసరస్వతీదేవి, సాలూరు రాజేశ్వరరావు, ఘంటసాల, ఎం.ఎస్. రామారావు ఈ లలితగీతాలను ఆలపించేవారు. ఈ గీతాలకు ఈమని శంకరశాస్త్రి, ద్వారం వెంకటస్వామి నాయుడు, ఎస్. బాలచందర్ స్వరాలు సమకూర్చి రికార్డు చేయించేవారు. విజయవాడ, హైదరాబాద్, కడప ఆకాశవాణి కేంద్రాలు రూపు దిద్దుకున్న తర్వాత శ్రీరంగం గోపాలరత్నం, వింజమూరి లక్ష్మి, వేదవతి ప్రభాకర్, కనకదుర్గ, ఎం.ఎస్. రామారావు, రమణమూర్తి, ఓలేటి వెంకటేశ్వర్లు, KBK మోహన్ రాజు, NCV జగన్నాధాచార్యులు మొదలైన గాయకులు ఎన్నో లలితగీతాలకు ప్రాణప్రతిష్ఠ చేశారు. చిత్తరంజన్, మల్లిక్, బి. గోపాలం, పాలగుమ్మి విశ్వనాథం, వంటి మహానుభావులు లలిత గీతాల సాహిత్యానికి స్వరాలు అల్లి శ్రవణపేయంగా వాటిని సంగీత ప్రియులకు అందుబాటులోని తెచ్చారు. వర్తమాన కాలంలో అటువంటి సంగీత దర్శకులలో కలగ కృష్ణమోహన్ గారు ప్రధములు.

**కలగ కృష్ణమోహన్.. గురించి...**

కలగ కృష్ణమోహన్... ఈ పేరు సంగీత రసజ్ఞులకు చిరపరిచయమే. రేడియో శ్రోతలకు ఇంకా ఎక్కువగా పరిచయం. ఐదు దశాబ్దాలుగా లలిత, భావ గీతాలకు అద్భుతంగా స్వరాలు అల్లి, లలిత గీతాలు రాసి, వాటిని ఆలపించి, సంగీత నిర్వహణ చేస్తూ సంగీత సరస్వతికి సేవచేస్తున్న సంగీత జ్ఞాని కృష్ణమోహన్. ఆల్ ఇండియా రేడియో, హైదరాబాదు కేంద్రంలో సంగీత శాఖకు

ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ గా పనిచేసి ఇటీవలే ఉద్యోగ విరమణ చేశారు. సంగీత రచనతోబాటు దాశరథి, డాక్టర్ సి. నారాయణ రెడ్డి, ఆచార్య తిరుమల, ఇంద్రగంటి శ్రీకాంత శర్మ, గుంటూరు శేషేంద్ర శర్మ వంటి సాహితీ మూర్తుల సాంగత్యం వలన, నిరంతర అధ్యయనం వలన గేయరచనా నైపుణ్యాన్ని కూడా అందిపుచ్చుకున్నారు. అలా అనేక గీతాలకు రూపకల్పనచేసి, వాటికి సంగీతం సమకూర్చారు. కృష్ణమోహన్ గారు శ్రీ రావి కొండలరావు గారిచే స్థాపించబడి, సాహిత్య సంగీత సేవలు అందిస్తున్న సాహిత్య సంగీత సమాఖ్యలో సభ్యులుగా వున్నారు. ఆ సంస్థకు నేను (షణ్ముఖాచారి) కార్యదర్శిని కావడం నా అదృష్టం.

కృష్ణమోహన్ గారి తండ్రి రామజోగేశ్వర శర్మ గారిది పశ్చిమ గోదావరి జిల్లా సిద్ధాంతం. తల్లి గారిది గుంటూరు జిల్లా. వారు రక్షణ శాఖలో పనిచేసేవారు. ఉద్యోగ రీత్యా కృష్ణమోహన్ గారి కుటుంబం 1962లో హైదరాబాద్ నగరంలో స్థిరనివాసం యేర్పరచుకుంది. తల్లి పద్మావతీదేవి ద్వారా కృష్ణమోహన్ కు సంగీత జ్ఞానం అబ్బింది. హైస్కూల్ చదువులు హైదరాబాద్ లోని చాదర్ ఘాట్ బాలుర పాఠశాల లో పూర్తిచేశారు. సైన్స్ విద్యార్థిగా హైదరాబాద్ అన్వర్–ఉలూమ్ కాలేజీలో పట్టభద్రుడయ్యారు. కర్ణాటక, హిందూస్తానీ సంప్రదాయ సంగీతం తోబాటు, వెస్ట్రన్ సంగీతంలో కూడా కృష్ణమోహన్ నిష్ణాతులు. పియానో, తబలా, వయొలిన్ వంటి వాద్యాలను అద్భుతంగా వాయించగల నేర్పరి. ఆయన సోదరి కూడా సంగీత విద్వాంసురాలే. కృష్ణమోహన్ ఆమెను చిన్నతనంలో విద్యానగర్ కాలనీలోని మల్లాది అన్నపూర్ణమ్మ గారి వద్ద సంగీత పాఠాలు నేర్పించేందుకు తీసుకొనివెళ్ళి ఇంటికి తీసుకొని వచ్చేవారు. ఆమె క్లాస్ పూర్తయ్యేదాకా కిటికీ ప్రక్కనే కూర్చుని ఆ సంగీత పాఠాలను తనుకూడా వల్లెవేస్తుండడంతో సంగీతం మీద జిజ్ఞాస ఎక్కువయింది. అన్నపూర్ణమ్మ కేవలం అమ్మాయిలకు మాత్రమే సంగీతం నేర్పేవారు. ఒకసారి తన సోదరికి నేర్పుతున్న కీర్తనను వింటూ అప్రయత్నంగా తనుకూడా ఆలపించడం మొదలెట్టారు. ఆది గమనించిన అన్నపూర్ణమ్మ గారు బయటకువచ్చి కృష్ణమోహన్ ని లోనికి తోడ్కొనివెళ్లి సంగీతం నేర్పారు. జంధ్యాల సీతారామశాస్త్రి గారి వద్ద కర్ణాటక సంప్రదాయ సంగీతాన్ని అభ్యసించారు. స్కూలుకు వెళ్ళేటప్పుడు ఆయన నేర్చుకున్న కీర్తనలు, పాటలు బాలానందంలో పాడుతూవుండేవారు. బాలానంద కేంద్రంలో రేడియో అన్నయ్య న్యాపతి రాఘవరావు గారు వారి కార్యక్రమంలో 'కొంటెకృష్ణయ్య' అనే హాస్యపాత్ర ద్వారా చిన్నారులకు హాస్యంతో కూడిన నీతిని బోధిస్తూ, వారి సంస్కారాన్ని పెంచేవారు. ధ్వని ఎఫెక్ట్స్ ఎలా వుండాలో కృష్ణమోహన్ అక్కడే వారిద్వారానే నేర్చుకున్నారు.

కృష్ణమోహన్ గారి ఇంటికి దగ్గరలోనే శాంసన్ అనే కుటుంబం వుండేది. వాళ్ళ ఇంటిలో 40 మంది సభ్యులుండేవారు. వారంతా పాశ్చాత్య సంగీత కళాకారులే. వారివద్ద కృష్ణమోహన్ వెస్ట్రన్ మ్యూజిక్ అభ్యసించారు. శాంసన్ ప్రోత్సాహంతో బెంజమిన్ మార్తాండ్ వద్ద పియానో, అతని సోదరునివద్ద వయొలిన్ వాయించడం నేర్చుకున్నారు. సమాంతరంగా హిందూస్తానీ క్లాసికల్ తోబాటు తబలా వాయించడం కూడా నేర్చుకున్నారు. 1970 ప్రాంతంలో ఆకాశవాణి లో 'యువవాణి' అనే కార్యక్రమం రూపుదిద్దుకుంది. ఆ ప్రారంభ కార్యక్రమంలో పాటలు పాడిన

నలుగురు యువ గాయకులలో కృష్ణమోహన్ ఒకరు. అప్పుడే కృష్ణమోహన్ కు చిత్తరంజన్, పాలగుమ్మి విశ్వనాథం వంటి మహానుభావులతో పరిచయం యేర్పడింది. చిత్తరంజన్ గారు లలిత సంగీత పాఠాలు నేర్పారు. సాహితీవేత్త కోపల్లె శివరాం గారి ప్రోత్సాహంతో రేడియో ప్రచార కార్యక్రమాలకోసం కృష్ణమోహన్ జింగిల్స్ చేసి ఇచ్చారు. కేవలం 30 సెకన్ల వ్యవధిలో వాణిజ్య ప్రకటనకోసం సంగీతం సమకూర్చడం కత్తిమీద సాము వంటిదే. సంగీత దర్శకుడు రెహమాన్ కూడా సినిమా అవకాశాలకోసం ఎదురుచూస్తున్నప్పుడు జింగిల్స్ ఎక్కువగా చేసేవారు. అలా కృష్ణమోహన్ కూడా వందలాది జింగిల్స్ కు రూపకల్పన చేశారు. దాంతో ఆయన సంగీత పరిజ్ఞానం పదును తేలింది. అలా రాయల్ అకాడమీ వారి గ్రేడ్ 1 పరీక్షలకు హాజరయ్యారు. అందుకోసం ఎగ్జామినర్లు విదేశాలనుంచి వచ్చారు. వారు కృష్ణమోహన్ ప్రజ్ఞను పరీక్షించారు. వారు సంతృప్తి చెంది, కృష్ణమోహన్ కు సంగీత నిర్వాహకుడిగా ఉజ్వల భవిష్యత్తు వుందని దీవించారు. తర్వాత 1979లో కృష్ణమోహన్ సీఫెల్ ఎడ్యుకేషన్ బ్రాడ్కాస్టింగ్ ప్రాజెక్టులో చేరారు. సీఫెల్ సంస్థ రూపొందించిన పాఠాలను శారదా శ్రీనివాసన్ చేత రికార్డు చేయించి, తెలంగాణాలో పల్లెపల్లెలన్నీ తిరుగుతూ ఆ పాఠాలను విస్తృతంగా ప్రచారం చేశారు. 1980లో ఆకాశవాణిలో చేరారు. అందులో చేరిన తొలిరోజుల్లో కృష్ణమోహన్ కు తనకు వెస్ట్రన్ మ్యూజిక్ నేర్పిన గురువుగారు ఇచ్చిన సలహా గుర్తుకొచ్చింది. "సంగీతంలో యేమి చేసినా అది నీదై వుండాలి. అప్పుడే నువ్వు రాణించగలవు" అనేదే ఆ సలహా. ఆ సలహాను కృష్ణమోహన్ చిత్తశుద్ధితో పాటించారు. కడప రేడియో స్టేషన్ లో "ఈ మాసపు పాట" అనే వినూత్న కార్యక్రమానికి కృష్ణమోహన్ శ్రీకారం చుట్టారు. ఇంకా కొన్ని కొత్త కార్యక్రమాలు కూడా చేపట్టారు. తర్వాత విజయవాడ ఆకాశవాణిలో 12 సంవత్సరాలు వున్నారు. అక్కడ ఇంద్రగంటి శ్రీకాంత్ శర్మ, ఉషశ్రీ వంటి సాహితీమూర్తులతో కలిసి అరుదైన రూపకాలను చేసి, సినిమాలను మరిపించే స్థాయిలో వాటిని తీర్చిదిద్దారు. కృష్ణమోహన్ సంగీతం అందించిన 'గంగావతరణం' అనే రూపకం ప్రిక్స్ ఇటాలియా అంతర్జాతీయ పోటీకి అధికారిక ఎంట్రీగా ఎంపికైంది. ఆ తర్వాత హైదరాబాద్ ఆకాశవాణికి బదిలీపై వచ్చి, 'ఆనోటా... ఆనోటా' అనే పుస్తకాన్ని ప్రచురించారు. ఆ పుస్తకానికి బాపు అట్టమీది బొమ్మను వేయగా, గుంటూరు శేషేంద్ర శర్మ ముందుమాట రాశారు. ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం వంటి ప్రముఖుల చేత ఆ లలిత గీతాలను, భక్తి గీతాలను ఆలపింపజేసి దాదాపు 20 ఆల్బమ్ లను రూపొందించారు. రెండు చలనచిత్రాలకు సంగీత దర్శకత్వం వహించారు. మరొక రెండు డాక్యుమెంటరీ చిత్రాలకు కూడా సంగీతం అందించారు. 'పాపం పసివాళ్లు' అనే 52 ఎపిసోడ్ల టెలివిజన్ ధారావాహికకు సంగీత దర్శకత్వం వహించడంతోబాటు ఆ సీరియల్ కు గీత రచన కూడా చేశారు. ఈ సీరియల్ కు అందించిన పాటల సాహిత్య సంగీతానికి కృష్ణమోహన్ కు నంది బహుమతి లభించింది. కృష్ణమోహన్ ఆకాశవాణిలో ఐదు సార్లు జాతీయ బహుమతులు గెలుచుకున్నారు. ప్రముఖ నేపథ్య గాయనీమణులు సునీత, సురేఖామూర్తి లు కృష్ణమోహన్ గారి శిష్యబృందమే. వీరితోబాటు ఎందరో మేటి శిష్యులను తయారు చేసిన ఘనత కృష్ణమోహన్ గారిది. వారిది లలిత సంగీతంలో ఒక ప్రత్యేకమైన ముద్ర.

★ ★ ★

# అపురూపరాగాలలో కీర్తనలు వెలయించిన తిరువత్తియూర్ త్యాగయ్యర్ (1845-1917)

ఆకొండి శ్రీనివాస రాజా రావు

కాంభోజి రాగంలో 'సరసిజానన' అనే అటతాళ వర్ణంలో, ముక్తాయి స్వరంలో మూడే ఆవృత్తాలు ఉన్నాయి. సాధారణంగా అవృత్తాలు సరిసంఖ్యలో ఉంటాయి. బేసి సంఖ్యలో ఉండడం ఆక్షేపణీయం. కనుక దీనిని పూర్తి చేయించాలనే ఆలోచన కొందరు విద్వాంసులకు వచ్చింది. అందుకు సమర్థులైన వారి కోసం దక్షిణభారతదేశం అంతా గాలించారు. కానీ ఎవరూ ఆ పని చేయలేకపోయారు. చివరకు ఓ వాగ్గేయకారుడు ఎంతో సమర్థవంతంగా పూర్తి చేసారు. ఆ విద్వాంసులు అందరూ ఎంతో సంతోషించి, ఆ వాగ్గేయకారునికి 'స్వరసింహ' అనే బిరుదును ప్రదానం చేసారు. అసాధారణ ప్రతిభావంతులైన ఆ వాగ్గేయకారులే తిరువత్తియూర్ త్యాగయ్యర్.

**త్యాగయ్యర్ చరిత్ర**

త్యాగయ్యర్ 1845లో సంగీత కుటుంబంలో జన్మించారు. వీరిది భారద్వాజస గోత్రం. వీరి పితామహులు సాంబశివశాస్త్రి ఎంతో గొప్ప వైణికులు. ఆరోజులలో సంగీతరసికులు 'సాంబుడు (సాంబశివశాస్త్రి) వాయించవలె సాంబుడు (అంటే సాక్షాత్తూ శంకరుడు) వినవలె, అని సాంబశివశాస్త్రి వీణావాదన నైపుణ్యాన్ని ప్రశంసించేవారంటే, శాస్త్రి ఎంత గొప్ప విద్వాంసులో మనకు తెలుస్తుంది.

త్యాగయ్యర్ తండ్రి వీణకుప్పయ్యర్ (1798-1860). కుప్పయ్యర్ 'వాగ్గేయకార శిరోమణి' యైన త్యాగరాజస్వామి ప్రత్యక్ష శిష్యులు. కుప్పయ్యర్ గాత్రం, వీణ, వైలెన్ వాదనంలో ఎంతో నైపుణ్యం గల విద్వాంసులు. 'గాన చక్రవర్తి' బిరుదాంకితులు. అంతేకాకుండా ఎన్నో గొప్ప సంగీత రచనలు చేసిన వాగ్గేయకారులు. కుప్పయ్యర్ తమ కుమారునికి తమ గురువుగారి పేరే పెట్టుకొన్నారు. కుప్పయ్యర్కు రామస్వామి, కృష్ణస్వామి అనే మరో ఇద్దరు కుమారులు కూడా ఉండేవారు. త్యాగయ్యర్ అందరి కన్నా చిన్నవారు.

కుప్పయ్యర్ చెన్నైకు సమీపంలోని తిరువత్తియూర్లో జన్మించారు. చాలా కాలం అక్కడే నివసించి, తరువాత ముత్యాలపేటకు మారారు. ఈ ముత్యాలపేటనే జార్జిటవున్ అని, పారిస్ కార్నర్ అని కూడా పిలుస్తారు. ముత్యాలపేటలోని రామస్వామి వీధిలో, ఇంటి నెంబరు 89లో కుప్పయ్యర్ నివసించారు. కుప్పయ్యర్ కుల దైవం వేణుగోపాలస్వామి. వీరి ఇంటి ద్వారంపైన అందమైన వేణుగోపాలస్వామి దారు శిల్పం ఉండేది. కుప్పయ్యర్ తమ సంగీత రచనలలో 'గోపాలదాస' అనే ముద్రను వాడారు.

కుప్పయ్యర్ తమ ఇంట, ప్రతీ చైత్ర పౌర్ణమికి, వినాయకచవితికి పదిరోజులపాటు వైభవోపేతంగా ఉత్సవాలను నిర్వహించేవారు. గోపాలస్వామికి ఎంతో భక్తి ప్రపత్తులతో పూజాదికాలు జరపడమే కాకుండా, సంగీత కచేరీలను కూడా ఏర్పాటుచేసేవారు. ఒకసారి కుప్పయ్యర్ గురువుగారైన త్యాగరాజస్వామి తమ

శిష్యుని ఇంటికి వచ్చారు. కొన్ని రోజులు అక్కడే ఉన్నారు. తమ శిష్యుని ఇంట జరుగుతున్న ఉత్సవశోభను తిలకించి, పులకించి 'వేణుగాన లోలునిగన వేయి కన్నులు కావలెనె' అనే కేదారగౌళ కీర్తనను రచించారు.

చెన్నై నగరంలో ఎన్నెన్నో సంగీత సభలు ఏర్పడి, సంగీతానికి చిరునామాగా మారడానికి కుప్పయ్యర్ చేసిన ఉత్సవాలు ఎంతో తోడ్పడ్డాయని చెప్పవచ్చును.

ఇటువంటి సంగీతవాతావరణంలో పెరిగిన త్యాగయ్యర్, గొప్ప విద్వాంసునిగా, వాగ్గేయకారునిగా ఎదగడంలో ఆశ్చర్యం ఏముంది? త్యాగయ్యర్ తమ తండ్రి అనంతరం ఉత్సవాలను కొనసాగించారు. సంగీత విద్వాంసులకు, సంగీత రసికులకు, వాగ్గేయకారులకు వీరి గృహం ఆరోజులలో స్వర్గధామంలా భాసిల్లింది. అంతటి మహత్తర చరిత్ర గలిగిన ఈ ఇల్లు ప్రస్తుతం కనుమరుగైపోవడం ఎంతో శోచనీయం.

త్యాగయ్యర్ సంగీతాన్ని తొలుత తమ తండ్రి శిష్యులైన ఫిడేలు పొన్నుస్వామి వద్ద ఆరంభించారు. తరువాత తండ్రి వద్దనే సంగీతాభ్యాసం చేసి అసాధారణ ప్రతిభావంతులైన గాత్ర విద్వాంసునిగా, వైణికునిగా, వాగ్గేయకారునిగా కీర్తిని పొందారు.

త్యాగయ్యర్ స్వగ్రామం తిరువత్తియూర్ కనుక తిరువత్తియూర్ త్యాగయ్యర్ అని, ముత్యాలపేట వీరి నివాసం కావడం చేత ముత్యాలపేట త్యాగయ్యర్ అని, వీరి బిరుదు 'స్వరసింహ' కావడం వలన స్వరసింహ త్యాగయ్యర్ అని ప్రఖ్యాతి గాంచారు.

1904లో ప్రఖ్యాత హిందుస్థానీ సంగీత విద్వాంసులు, గ్రంథకర్త అయిన విష్ణునారాయణ్ భాత్ఖండే (1860–1936) చెన్నై వచ్చి త్యాగయ్యర్ను కలుసుకొన్నారు. కర్ణాటక సంగీతానికి సంబంధించిన ఎన్నెన్నో విషయాల గురించి భాత్ఖండే, త్యాగయ్యర్తో చర్చించారు. త్యాగయ్యర్ నిరాడంబరతను, విద్వత్తును భాత్ఖండే అమితంగా ప్రశంసించారు.

త్యాగయ్యర్ ఎందరో శిష్యులకు సంగీత విద్యాదానం చేసారు. టైగర్ వరదాచారి, తుని ప్రాంతానికి చెందిన గణపతిరావు అనే సంగీతరావు, అన్నామలై విశ్వవిద్యాలయంలో పనిచేసిన దేవర, నెల్లూరి రాఘవ, పిరాట్ల శంకరశాస్త్రి, ఇంకా వాగ్గేయకారులు, సంగీతావధాని అయిన దుడ్డు సీతారామశాస్త్రి మొదలైనవారు త్యాగయ్యర్ శిష్యులు,

తమ తండ్రి కుప్పయ్యర్ రచించిన సంగీత రచనలన్నింటినీ, త్యాగయ్యర్ 'పల్లవి స్వరకల్పవల్లి' అనే పేరుతో 1900వ సంవత్సరంలో ప్రచురించి, తమ తండ్రి ఋణాన్ని తీర్చుకొన్నారు. కుప్పయ్యర్ రచనలు ప్రాచుర్యంలోకి వచ్చేందుకు ఈ గ్రంథం ఎంతగానో ఉపయోగపడింది.

'జయ జయగోకుల బాల' అనే నారాయణతీర్థుల తరంగాన్ని ఐదు రాగాల మాలికగా త్యాగయ్యర్ స్వరపరచారు. భైరవి, అఠాణ, కాంభోజి, కల్యాణి, సురటి రాగాలను ఉపయోగించారు. ప్రతీచరణం చివర చిట్ట స్వరాలను కూడా రచించి, ఈ తరంగానికి ఎంతో సొబగు కూర్చారు.

**వాగ్గేయకారులుగా త్యాగయ్యర్**

త్యాగయ్యర్ వర్ణాలు, కృతులు, రాగమాలికలు రచించారు. వీరి వర్ణాలు కొన్ని చాలా ప్రసిద్ధి చెందాయి.

దర్బారులో 'చలమేల', శహనలో 'కరుణింప', గౌళలో 'చెలిమికోరి', మధ్యమావతిలో 'సరగుననన్నేల', కానడలో 'నిన్నేకోరి', ధన్యాసిలో 'వనజాక్షి నిన్నేకోరి' మొదలైన వర్ణాలు వీరి రచనలే. బిలహరి రాగంలోని 'ఇంతచౌక' వర్ణం కొన్ని గ్రంథాలలో కుప్పయ్యర్ రచనగాను, మరికొన్ని గ్రంథాలలో తిరువత్తియూర్ త్యాగయ్యర్ రచనగా పేర్కొనడం జరిగింది. త్యాగయ్యర్ వర్ణాలలో తమ తండ్రి వాడిన 'వేణుగోపాల' ముద్రనే ఉపయోగించారు. ఇంకా సారంగ రాగంలో 'ఇంతమోడి' వర్ణాన్ని తిరువత్తియూర్ త్యాగయ్యర్, ఫిడేలు పొన్నుస్వామి కలసి రచించారని తెలుస్తోంది. ఈ వర్ణంలో మాత్రం 'త్యాగేశ' ముద్ర కనిపిస్తోంది.

'శ్రీరమణ పద్మనయన హరే' అనే పదహారు రాగాల మాలికను ఆదితాళంలో త్యాగయ్యర్ రచించారు. దీనిలో గల రాగాలు, నాట, గౌళ, ఆరభి, వరాళి, శ్రీరాగం, రీతిగౌళ, నారాయణగౌళ, శ్రీరంజని, కేదారం, బేగడ, అఠాణా, వసంత, ఆనందభైరవి, శహన, యదుకుల కాంభోజి, సురటి. ఈ రాగమాలిక చరణాలలో దశావతారాలను దాల్చిన ఓ శ్రీహరీ నన్ను రక్షించు అనే భావం, అదేవిధంగా విభీషణుని, ధృవుని గాచిన రీతిని నన్ను కాపాడమని వేడుకోవడం కనిపిస్తుంది.

**సంకీర్తన రత్నావళి – పరిశీలన**

త్యాగయ్యర్ తమ స్వీయరచనలను 'సంకీర్తన రత్నావళి' అనే పేరుతో 1907, ఆగస్టు 30వ తేదీన ప్రచురించారు. ఇది చెన్నైలోని డౌడన్ ముద్రాక్షరశాలలో ముద్రితం అయ్యింది. ఈ గ్రంథంలోని సంగీత రచనలన్నీ స్వరసహితంగా ఉన్నాయి.

భగవత్ కటాక్షం చేత సంగీత విద్య త్యాగయ్యర్కు లభించిందని, వారి తండ్రి గారికి ఇష్టదైవమైన వేణుగోపాలస్వామిపై అష్టోత్తర శత కీర్తనలు రచించడమే దానికి పరమ ప్రయోజనం అని భావించానని ముందుమాటలో త్యాగయ్యర్ వ్రాసారు. ఈ కీర్తనలను సంగీత విద్వాంసులైన తెన్మఠం వెంకట నరసింహాచార్యులు, వరదాచార్యులు ఇంకా ఇతర సంగీత విద్వాంసులకు వినిపించానని, వారు వీటిని ప్రచురించమని ప్రోత్సహించారని, ఈ కీర్తనలు ఉళ్లియ నెల్లూరు అళగం కృష్ణమాచార్యులకు వినిపించగా వారు ఎంతో సంతోషించి వీటిని ముద్రింపించారని కూడా త్యాగయ్యర్ ముందుమాటలో పేర్కొన్నారు.

'సంకీర్తన రత్నావళి'లో గల సంగీతరచనలను పరిశీలిస్తే ఐదువర్ణాలు, వినాయకునిపై ఒక కీర్తన, సరస్వతి స్తుతి, త్యాగయ్యర్ పరమ గురువైన త్యాగరాజస్వామిపై ఒక కీర్తన, గోపాలస్వామిపై 108 కీర్తనలు, చివరలో 108 కీర్తనలను సమర్పించానని తెలిపే కీర్తన, లక్ష్మీస్తోత్ర కీర్తన, వేణుగోపాలునికి మంగళహారతి కీర్తన మొత్తం 119 సంగీత రచనలు ఈ గ్రంథంలో పొందుపరచబడి ఉన్నాయి. (ఈ గ్రంథం ఆన్లైన్లో మ్యూజిక్ రిసెర్చ్ లైబ్రరీ అనే వెబ్సైట్లో లభిస్తోంది. ఆసక్తిగలవారు పరిశీలించవచ్చును.)

ఇందులోని వర్ణాలను చూద్దాం.

1. కల్యాణి రాగం – 'చిన్ననాటి నుండి'
2. వరాళి రాగం – 'తామరసాక్షి నిన్నెపుడు'
3. వసంతరాగం – 'చిరుత ప్రాయము నాట నుండి'
4. కేదార రాగం – 'నిను చాల నమ్మియున్నదిరా'

5. సురటి రాగం – ఆది తాళం – 'ఎంతో ప్రేమతో నేబిలచితే'

మనం ముందు చెప్పుకొన్న త్యాగయ్యర్ వర్ణాలు ఈ గ్రంథంలో లేవు. వర్ణాలలో 'వేణుగోపాల' ముద్రను త్యాగయ్యర్ ఉపయోగించారు. ఈ వర్ణాలన్నీ మంచి రాగ భావంతో అలరారుతూ, ఉన్నత స్థాయిలో ఉన్నాయి. వర్ణాలలోని సాహిత్యం తెలుగులో ఉంది. ఈ గ్రంథంలోని కీర్తనలు కూడా తెలుగులోనే ఉన్నాయి.

వర్ణాలు తరువాత గణపతి ప్రార్థన, సరస్వతీ స్తుతి, ఆ తరువాత పరమ గురువైన త్యాగరాజస్వామిని స్తుతిస్తూ రచించిన కీర్తనలు ఉన్నాయి. 'కాపాదుగణనాథ – కరుణతో ఇపుడు' అనే గణేశస్తుతి ధన్యాసి రాగంలో ఝంపె తాళంలో ఉంది. సరస్వతీ స్తుతిని కల్యాణి రాగంలో 'సరస్వతి నన్నెపుడు చల్లగా జూడవమ్మ' అంటూ రూపక తాళంలో రచించారు.

త్యాగరాజస్వామిని స్తుతిస్తూ రచించిన కీర్తన ఖరహరప్రియ రాగంలో ఉంది. త్యాగరాజస్వామి ప్రాచుర్యంలోకి తెచ్చిన ఖరహరప్రియ రాగంలో స్వామిని కొనియాడుతూ కీర్తన రచించడం ఎంతో సముచితంగా ఉంది. 'త్యాగరాజస్వామి గురుని దలతునెపుడు అతి ప్రేమతో' అనే పల్లవితో ప్రారంభం అయిన ఈ కీర్తనలో మూడు చరణాలు ఉన్నాయి. తాగ్యరాజస్వామి ; భాగవతాగ్రేసరులని, ధీరులని, నారదాంశ సంభూతులని, నాదలీనము తెలిసినవారని ఈ కీర్తనలో వర్ణించారు. త్యాగయ్యర్ తమ కీర్తనలు అన్నింటిలోనూ, తమ తండ్రి వలె 'గోపాలదాస' ముద్రను ఉపయోగించారు. త్యాగరాజస్వామి పై రచించిన కీర్తనలో 'గోపాలదాస' ముద్రను ఎంత బాగా వచ్చేలా వ్రాసారో చూడండి.

చ॥ **పాపరహితులైన వేణుగోపాలదాసవరులనెల్ల**
**దాపుజేర్చి వారికుపదేశ మొసగి బ్రోచినట్టి**

ప॥ **త్యాగరాజస్వామి గురునిదలతునెపుడు**
**అతి ప్రేమతో**

ఇంకా ఈ కీర్తనలలో 'గు' అనే అక్షరానికి 'గ' స్వరాక్షరాన్ని ప్రయోగించడం విశేషం.

ఈ మూడు కీర్తనలు తరువాత వేణుగోపాల స్వామిపై రచించిన అష్టోత్తరశతకీర్తనలు ఈ 'సంకీర్తన రత్నావళి' గ్రంథంలో కనిపిస్తున్నాయి. ఈ నూట ఎనిమిది కీర్తనలు, నూట ఎనిమిది రాగాలలో ఉన్నాయి. అన్ని కీర్తనలు స్వరసహితంగా ఉన్నాయి. ఇవన్నీ పల్లవి, అనుపల్లవి, ఒకే చరణంతో కృతి పద్ధతిలో రచించబడి ఉన్నాయి. కృతులకు మంచి సంగతులు ఉన్నాయి. కొన్ని కృతులకు చిక్కని చిట్ట స్వరాలను కూడా కూర్చారు. కృతులలో పల్లవిలో నాలుగు, ఐదు, ఆరు, ఏడు సంగతులు కనిపిస్తున్నాయి. కొన్ని కీర్తనలలో అనుపల్లవిలోను చాలా సంగతులు ఉన్నాయి. పల్లవికి, అనుపల్లవికి ద్వితీయాక్షరప్రాస అలాగే చరణంలోనూ ద్వితీయాక్షర ప్రాసలు అన్ని కృతులకు పాటించారు. నారాయణగౌళ రాగంలో రచించిన 'మనసున నిన్నే మరువక దలచితి' కీర్తన చరణంలోని ద్వితీయాక్షరప్రాసను చూడండి.

చ॥ **కంటిరెప్పగాచు రీతికావ నీ ॥**
**వంటి వారెవరులేరని యెంచుచు**
**నుండిగాని భజియింపక ఏమరి ॥**
**యుంటినా గోపాలదాసనుత**

నాట రాగంలోని 'తామసముసేయ సమయము గాదు' అనే ఆది తాళ కీర్తన చరణం గమనించండి.

చ॥ **పాకారి వినుతనాదు పాలిటి దైవము నీవేయని**
**యేకాంతమైన మనసుతో యెంచితి**
**గోపాలదాసనుత**

త్యాగయ్యర్ తన పాలిట దైవము గోపాలుడే అని ఏకాంతమైన మనసుతో అంటే నిశ్చయమైన మనసుతో తలచాను అంటున్నారు.

బౌళి రాగంలోని కీర్తన మానసిక బోధ.

**"హరినారాయణ యనుచు ప్రేమతో**
**అనవరతము ధ్యానింపనె మనసా"** అనే పల్లవితో ప్రారంభం అవుతుంది. తన మనసులో మంచి భావనలు ఉదయించాలనే తలంపుతో ఉదయరాగమైన బౌళిలో రచించారు.

శంకరాభరణ రాగ కీర్తన 'ఎవరున్నారురా నను బ్రోవ' చరణం చూడండి.

**'దారపుత్రుల పోషించుకొరకై ధనవంతులతో చెలిమిజేయుచు**

**వారము వదలక వసుధలొ తిరిగితి వారిజాక్షగోపాలదాసనుత'**

భార్యా, బిడ్డలను పోషించుకోవడానికి, ధనవంతులతో స్నేహం చేసి ఎల్లప్పుడూ, వారిని వదలకుండా తిరిగానని,

నన్ను ఎవరు కాపాడతారని వాపోయారు త్యాగయ్యర్.

**'తల్లి గర్భము నుండి ధరను బొందిన మొదలు**
**ఉల్లమునకు సుఖమెందును లేక**
**పల్లవాంఘ్రియుగ పలుమరు వేడితి**
**చల్లగ జూడు గోపాలదాసనుత'**

ఈ చరణం పంతువరాళి రాగం ఆది తాళంలోనిది. పుట్టినది మొదలు సుఖము ఎందులోనూ లేదని అంటూ ఈ ధరలోని సుఖములు శాశ్వతమైన, నిజమైన సుఖాలు కావని తెలుపుతున్నారు. 'చల్లగజూడు' అనే పదం రెండు, మూడు కీర్తనలలో కనిపిస్తోంది.

దేవగాంధారి రాగం త్రిపుట తాళంలో 'పురుషోత్తమా' అనే కీర్తన చరణంలో కుచేలోపాఖ్యానాన్ని వర్ణించారు.

**అలనాడు కుచేలుడు అటుకుల నొసగను ఆరగించివాని అభీష్టమెల్లను**

**ఇలలో నొసగి ముక్తి ఇచ్చి బ్రోవ లేదా ఈశ వేణుగోపాల దాస**

మరికొన్ని కృతులలో గజేంద్రమోక్షం, గీతోపదేశం వంటి ఘట్టాలు వర్ణితమయ్యాయి.

ఈవిధంగా కృతులన్నీ మంచి భావాలతో, సరళమైన తెలుగులో, వేణుగోపాలునిపై త్యాగయ్యర్ యొక్క భక్తి ప్రపత్తులను ప్రకటించేవిగా ఉన్నాయి.

సంకీర్తన రత్నావళి గ్రంథాన్ని పరిశీలిస్తే కొన్ని రాగాల యొక్క లక్షణాలు గతంలో ఎలా ఉండేవి? ఇప్పుడు ఎలా మారాయి అన్న విషయాలను మనం తెలుసుకోవచ్చును. కొన్ని రాగాలను పరిశీలిద్దాం.

శ్రీరాగం మూర్చన ఈ గ్రంథంలో సరిమపనిస / సనిపదనిపమరిగరిస అని ఇవ్వడం జరిగింది. త్యాగరాజస్వామి శ్రీరాగంలో రచించిన 'ఎందరో

మహానుభావులు' కీర్తనలో 'పదని' ప్రయోగం కనిపించదు. త్యాగయ్యర్ కాలానికి ఈ 'పదని' ప్రయోగం వచ్చి చేరిందని తెలుస్తుంది.

గౌళిపంతురాగం మాయామాళవగౌళ జన్యంగా ఈ గ్రంథంలో పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం

ఈ గౌళిపంతు రాగాన్ని ప్రతి మధ్యమంతో పాడుతున్నారు.

వసంతరాగాన్ని ఈ గ్రంథంలో మాయామాళవ గౌళ జన్యం అని పేర్కొన్నారు. అలాగే మూర్ఛనను సరిగమదనిస / సనిదమగరిస అని పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం వసంతరాగం 17వ మేళకర్త సూర్యకాంతం జన్యంగా, సగమదనిస / సనిదమగరిస అనే మూర్ఛనతో ఉపయోగంలో ఉంది.

సౌరాష్ట్రరాగం ఈ గ్రంథంలో మాయామాళవగౌళ జన్యం అని ఉటంకించారు. దీని మూర్ఛన ఈ గ్రంథం ప్రకారం సరిగమపదనిస / సనిదపమగరిస. కానీ సౌరాష్ట్రరాగం ప్రస్తుతం సూర్యకాంతం జన్యంగా సరిగమపమదానిస / సనిదనీదపమాగరిస అనే ఆరోపణ అవరోహణతో వాడుకలో ఉంది.

అఠాణా ఆరోహణ, అవరోహణను ఈ గ్రంథంలో ఏవిధంగా ఇచ్చారో చూడండి. సరిమపనిస/ సనిదపమగరిస. అయితే ప్రస్తుతం అఠాణా ఆరోహణ సరిమపనిపసనిస లేదా సరిమపదనిస అని, అవరోహణ సనిదపమపగరిస అని మనకు గ్రంథాలలో కనిపిస్తోంది.

దర్బారు రాగం ఆరోహణ అవరోహణ ఈ గ్రంథంలో సరిమపదనిస అని అవరోహణ సనిదపమగరిస అని కనిపిస్తోంది. కానీ ప్రస్తుతం దర్బారు ఆరోహణ సరిమపదనిస అని, అవరోహణ సనిదపమరిగగరిస అని వాడుకలో ఉంది.

నీలాంబరి రాగం ప్రస్తుతం ధీరశంకరాభరణ రాగ జన్యంగా, కైశికి నిషాదం అన్యస్వరంగా ఉపయోగంలో ఉండగా, 'సంకీర్తన రత్నావళి' గ్రంథంలో నీలాంబరి రాగం హరికాంభోజి జన్యం అని పేర్కొన్నారు. మనోహరి రాగంలో త్యాగరాజస్వామి 'పరితాపముగనియాడిన పలుకులు' అనే కీర్తన రచించారు. దీని ఆరోహణ అవరోహణ సరిగమపదస / సదపమగరిస గా వాడుకలో ఉంది. ఇది 22వ మేళకర్త ఖరహరప్రియ జన్యం. అయితే త్యాగయ్యర్ ప్రకారం ఈ రాగం మూర్ఛన సగరిగమపదస / సదపమగరిస. ఈ రాగంలో 'కాపాడను ఎవరున్నారు' అనే కృతి త్యాగయ్యర్ రచించారు.

'కన్నడ బంగళా' రాగంలో ముత్తుస్వామి దీక్షితర్ 'రేణుకాదేవి సంరక్షితోహం' అనే కీర్తనను రచించారు. ఈ రాగం 15 మేళకర్త మాయామాళవగౌళ జన్యం. దీని ఆరోహణ అవరోహణ సరిమపదస / సదపమగరిస. అయితే ఈ రాగ మూర్ఛన, మలహరి మూర్ఛన ఒకటే. కాని త్యాగయ్యర్ ప్రకారం ఈ రాగమూర్ఛన సరిమగమదపదస / సదపమగరిస. ఈ రాగంలో 'ఇలలో నీకు' అనే కీర్తనను త్యాగయ్య రచించారు.

త్యాగయ్యర్ వేణుగోపాలునిపై రచించిన 108 కీర్తనల యొక్క సంగీతం గురించి పరిశీలిద్దాం. ఈ 108 కీర్తనలు 108 వేరు వేరు రాగాలలో ఉండడం విశేషం. త్యాగయ్యర్ ప్రసిద్ధ రాగాలను, అపురూప రాగాలను కూడా ఉపయోగించారు. త్యాగయ్యర్కు ముందు

వాగ్గేయకారులు ఒకటి, రెండు కీర్తనలు రచించిన అపురూప రాగాలలో త్యాగయ్యర్ కృతులు రచించారు. అంతేకాకుండా కేవలం త్యాగయ్యర్ మాత్రమే తొలిసారి కొన్ని అపురూప రాగాలలో కీర్తనలను వెలయించారు. అపురూప రాగాలలోని కృతులలో త్యాగయ్యర్ ఎన్నో సంగతులను రచించడం చూస్తే, ఆయనకు ఎంత సృజనాత్మకత ఉండేదో, అపురూపరాగాలపైన కూడా ఎంత సాధికారత ఉండేదో మనకు అవగతం అవుతుంది.

త్యాగయ్యర్ ఉపయోగించిన ప్రసిద్ధ రాగాలను పరిశీలిద్దాం. నాట, గౌళ, ఆరభి, వరాళి, శ్రీ, రీతిగౌళ, నారాయణ గౌళ, నాటకురంజి, కేదారం, బౌళి, తోడి, భైరవి, శంకరాభరణం, కాంభోజి, కల్యాణి, పంతువరాళి, ధన్యాసి, బేగడ, అఠాణా, శహన, దర్బారు, సావేరి, మోహన, శుద్ధ సావేరి, దేవగాంధారి, కేదారగౌళ, సురటి, సౌరాష్ట్ర, వసంత, ఆనందభైరవి, హుసేని, ఫరజు, పూర్వికల్యాణి, కానడ, అసావేరి, ముఖారి, బిలహరి, నీలాంబరి, సారంగ, నాయకి, మధ్యమావతి, ఆహిరి, నాదనామక్రియ, నాటకప్రియ, వకుళాభరణం, చక్రవాకం, కీరవాణి, ఖరహరప్రియ, మణిరంగు, గౌరీమనోహరి, హరికాంభోజి, సరసాంగి, సామ, హంసధ్వని, కన్నడ, షణ్ముఖప్రియ, ధర్మవతి, వాచస్పతి, లతాంగి, సరస్వతి, హమార్ కల్యాణి వంటి ప్రసిద్ధ రాగాలను త్యాగయ్యర్ ఉపయోగించారు. గతంలో నారాయణగౌళ రాగం చాలా ప్రచారంలో ఉండేది. కానీ ఇప్పుడు అంతగా ప్రచారంలో లేదు. రీతిగౌళ, నారాయణగౌళ ఈ రెండు రాగాలు వీణ కుప్పయ్యర్ ఇంటి సొమ్ముగా భాసిల్లాయి. అలాగే నాటకప్రియరాగం త్యాగయ్యర్ కాలానికి అంత ప్రసిద్ధరాగం కాదని తోస్తోంది.

త్యాగయ్యర్ కాలానికి ఒకటి, రెండు కీర్తనలు మాత్రమే ఉన్న అపురూప రాగాలలో త్యాగయ్యర్ రచనలను పరిశీలిద్దాం.

**1. గౌళి పంతు :** ఈ రాగంలో త్యాగరాజస్వామి కీర్తన 'తెరతీయగరాదా' ప్రసిద్ధం.

త్యాగయ్యర్ కృతి 'ముద్దుమోము జూపగరాదా' – ఆది.

**2. ధేనుక :** తెలియలేరు రామ – త్యాగరాజు

ఏవేళనీదయవచ్చునో – త్యాగయ్యర్

**3. కోకిలప్రియ :** దాశరథేదయాశరధే – త్యాగరాజు

తామసమేమి – త్యాగయ్యర్

**4. జగన్మోహిని :** శోభిల్లు సప్తస్వర – త్యాగరాజు

ఇంతపరాకేలనయ్యా – ఆది – త్యాగయ్యర్

ఈ రాగం పేరును త్యాగయ్యర్ 'జగన్మోహన'గా పేర్కొన్నారు.

**5. గుండక్రియ :** ఇంతను వర్ణింప – త్యాగరాజు

తరుణమిదెనన్నుబ్రోవ – ఆది – త్యాగయ్యర్

**6. ఆదేశి :** శ్రీగణేశాత్పరం – ముత్తుస్వామిదీక్షితర్

నీవేదిక్కని నమ్మితి – ఆది – త్యాగయ్యర్

**7. కన్నడబంగళా :** ఈ రాగం గురించి ముందు తెలిపాను ఇలలో నీకు – త్యాగయ్యర్

**8. మంగళ కైశికి :** శ్రీభార్గవి – ముత్తుస్వామిదీక్షితర్

ప్రేమతోడనను – త్యాగయ్యర్

**9. సుప్రదీపం :** వరశిఖివాహన – త్యాగరాజు

తలచినిన్నెపుడు – ఆది – త్యాగయ్యర్ ఈ రాగం పేరును త్యాగయ్యర్ 'సుప్రదీప'గా పేర్కొన్నారు.

**10. జయంతసేన :** వినతాసుతవాహన– త్యాగరాజు

ధరలోనినువినా – త్యాగయ్యర్

**11. మారువధన్యాసి:** మృదుభాషణనతవిభీషణ – త్యాగరాజు నన్ను బ్రోవ ఇంత జాగేలర – ఆది – త్యాగయ్యర్

ఈ రాగం పేరును 'మారుధన్యాసి'గా త్యాగయ్యర్ పేరొనడం జరిగింది.

త్యాగరాజస్వామి 'మృదుభాషణ' కీర్తనను బట్టి ఈ రాగ మూర్ఛన సగమపదస / సనిదపమదమగస గా, ఖరహరప్రియ జన్యంగా ఉంది. కాని త్యాగయ్యర్ ప్రకారం ఈ రాగమూర్ఛన సగమపదస / సనిదపమగరిస గా ఉంది.

**12. మనోహరి :** ఈ రాగం గురించి ముందు తెలపడం జరిగింది. కాపాడనను ఎవరున్నారు – తాగ్యయ్యర్

**13. మంజరి :** పట్టివిడువరాదు – త్యాగరాజు

కరుణతోడ బ్రోచువారు – త్యాగయ్యర్

**14. సాగళ భైరవి :**పదవినీసద్భక్తియు – త్యాగరాజు

మాధవానిను మది నమ్మినాను

**15. బలహంస :**తల్లిదండ్రులు – త్యాగరాజు – త్యాగయ్యర్ పలుకవదేల పరమాత్మ – రూపకం – త్యాగయ్యర్

**16. కాపినారాయణి :** సరససామదాన – త్యాగరాజు

జగదీశబ్రోవ – ఆది – త్యాగయ్యర్

**17. అంధాళి :** బృహన్నాయకి – ముత్తుస్వామి దీక్షితర్ నామనవి వినరాదా ఆది – త్యాగయ్యర్

**18. ఈ శమనోహరి :** శ్రీగణనాథం భజరే – ముత్తుస్వామిదీక్షితర్ మనసా శ్రీరామచంద్రుని – త్యాగరాజు నీపాదాంబుజములను ఆది – త్యాగయ్యర్

**19. ఛాయా తరంగిణి :** కృపజూచుటకు – త్యాగరాజు సరస్వతి ఛాయాతరంగిణి – ముత్తుస్వామిదీక్షితర్ నినుబాసి ఆది – త్యాగయ్యర్

**20. కోకిలధ్వని :** తొలినేను జేసిన – త్యాగరాజు చిరకాలముగ ధ్యానించిన – త్యాగయ్యర్

**21. పూర్ణచంద్రిక :** తెలిసిరామ చింతన – త్యాగరాజు శంఖచక్రగదా – ముత్తుస్వామి దీక్షితర్ ఏమని ఎంచితివో – ఆది – త్యాగయ్యర్

22. గంగాతరంగిణి : ఈ రాగం 33వ మేళకర్త గాంగేయ భూషణి జన్యం. ఈ రాగంలో దీక్షితర్ 'వరదరాజ అవ' అనే కీర్తన రచించారు. దీక్షితర్ ప్రకారం ఈ రాగం మూర్ఛన సరిగమపదనిస / సనిపదమగమరిస. త్యాగయ్యర్ ప్రకారం ఈ రాగ మూర్ఛన సరిగమపస / సనిదపమగమరిస. 'మాటాడరాదనాతో' అనే కీర్తనను త్యాగయ్యర్ ఈ రాగంలో రచించారు.

**23. గానవారిధి :** దయజూచుటకు – త్యాగరాజు నాతోవాదేలర – త్యాగయ్యర్

**24. విజయశ్రీ:** వరనారదనారాయణ – త్యాగరాజు బాగుగాను బ్రోతువని ఆది – త్యాగయ్యర్

**25. భవప్రియ:** శ్రీకాంతనీఎడ – త్యాగరాజు మాటలాడుమనివేడిన – త్యాగయ్యర్

**26. రామమనోహరి:** సీతామనోహర – త్యాగరాజు పాపములను – ఆది – త్యాగయ్యర్

ఈ విధంగా త్యాగయ్యర్ తమ పూర్వవాగ్గేయకారులు ఉపయోగించిన ఎన్నో అపురూప రాగాలలో కీర్తనలు రచించి వాటిని మరింత విస్తృత పరచారు. ఇప్పుడు త్యాగయ్యర్ మాత్రమే మొదటిసారిగా ఉపయోగించిన రాగాలను పరిశీలన చేద్దాం.

**1. కుంతల** :– కుంతల రాగం 16వ మేళకర్త చక్రవాకం జన్యం. దీని మూర్ఛన సరిగమపదనిదస / సదనిపమగమరిస త్యాగయ్యర్ ఈ రాగంలో 'మాటిమాటికి నీనామమె' అనే కృతి రచన చేసారు.

ముత్తుస్వామి దీక్షితర్ కుంతల రాగంలో 'శ్రీసుగంధి కుంతలాంబిక' అనే కీర్తన రచించారు. కానీ ఈ కుంతల రాగం 61వ మేళకర్త కాంతామణి జన్యం. దీని ఆరోహణ అవరోహణ సరిగమపదస అవరోహణ సనిదపమగరిస.

**2. ఘోషిణి :–** ఈ ఘోషిణి రాగం 16వ మేళకర్త చక్రవాకం జన్యం. దీని మూర్ఛన సమగమపదనిదస / సనిదపమగమరిస త్యాగయ్యర్ ఈ రాగంలో 'నిను చాలా నమ్మియున్నానురా' అనే కృతిని రచించారు.

**3. సింహేళ :–** ఇది 18వ మేళకర్త హాటకాంబరి జన్యం. సరిగమపదనిస సనిదనిపమగరిస దీని మూర్ఛన. ఈ రాగంలో 'నీపాదమహిమ' అనే కీర్తనను త్యాగయ్యర్ రచించారు.

**4. గౌడమల్లారు :–** గౌడమల్లారు రాగం 29వ మేళకర్త ధీర శంకరాభరణం జన్యం. దీని ఆరోహణ, అవరోహణ సరిమపదస అవరోహణ సనిదమగరిస. ఈ రాగాన్ని హరికేశనల్లూర్ ముత్తయ్య భాగవతార్ (1877–1945) కనుగొన్నట్లుగా ప్రసిద్ధి. కాని త్యాగయ్యర్ 'చింతదీర్చ్చబోతువని' అనే కీర్తన సంకీర్తన రత్నావళి గ్రంథంలో కనిపిస్తోంది. అయితే ముత్తయ్య భాగవతార్ కృతి 'సారసముఖి' చాలా ప్రసిద్ధి గాంచింది.

**5.హంసనారాయణి:–** ఇది 51 మేళకర్త కామవర్ధిని జన్యం. దీని మూర్ఛన సరిగమపస / సనిపమగరిస. ఈ రాగంలో 'ప్రోవనీకు భారమానను బహు విధముల ప్రార్ధింపగను' అనే కీర్తనను త్యాగయ్యర్ రచించారు.

**6. లోకరంజని:–** 52వ మేళకర్త రామప్రియ జన్యరాగం ఈ లోకరంజని. సగమపమదనిస / సనిదనిపమగరిస ఈ రాగం యొక్క మూర్ఛన. 'ఎన్నడు జూతును' అనే కీర్తన త్యాగయ్యర్ రచించారు.

**7.మేచకాంగి :–** 'గోపికామనోహరా' అనే కృతిని ఈ రాగంలో త్యాగయ్యర్ రచించారు. ఈ రాగం 53వ మేళకర్త గమనశ్రమ జన్యం. దీని ఆరోహణ సరిగమపదపనిస అవరోహణ సనిపదపమగరిస.

**8.పూషకల్యాణి:–** 54వ మేళకర్త విశ్వంభరి జన్యరాగమైన ఈ పూషకల్యాణి రాగ మూర్ఛన సరిగమపదనిస / సనిపమగరిస. 'కోరిభజించితి' అనే కీర్తన ఈ రాగంలో త్యాగయ్యర్ రచన కనిపిస్తోంది.

**9. శేషనాద :–** ఈ రాగం ఆరోహణ సరిగమపదస అవరోహణ సనిదపమగరిస. ఇది 57వ మేళకర్త సింహేంద్రమధ్యమం జన్యం. 'కోరినిన్నెపుడు' అనే కృతిని ఈ రాగంలో త్యాగయ్యర్ రచించారు.

**10. సింహారవ:–** 'ఏలనాపై ఇంత చలము' అనే

కీర్తన సింహారవ రాగంలో త్యాగయ్యర్ రచించారు దీని మూర్ఛన సరిమపనిస / సనిపమరిగరిస ఇది 58వ మేళకర్త హేమవతి జన్యం.

**11.విజయనాగరి :–** విజయనాగరి రాగాన్ని ముత్తయ్య భాగవతార్ (1877 –1945) కనుగొన్నట్లు ప్రచారంలో ఉంది. కానీ సంకీర్తన రత్నావళిలో విజయనాగరిలో 'ఎవరితోదెలుపుదు' అనే కీర్తన కనిపిస్తోంది. ఇది 59వ మేళకర్త ధర్మవతి జన్యం. దీని మూర్ఛన సరిగమపదస సదపమగరిస. ముత్తయ్య భాగవతార్ 'విజయబింకే' కృతి ఈ రాగంలో సుప్రసిద్ధం.

**12.దేశ్యగానవారిధి:–** 60వ మేళ కర్త నీతిమతి జన్యరాగమైన దేశ్యగానవారిధిలో త్యాగయ్యర్ 'నీవేనా తల్లివి తండ్రివని' అనే కృతిని రచించారు. దీని మూర్ఛన సరిగమపదనిపస / సనిసపమగరిస,

**13.రత్నభాను :–** 'బ్రోవవేల ఇపుడు' అనే త్యాగయ్యర్ కృతి ఈ రత్న భాను రాగంలో కనిపిస్తోంది. ఇది 62వ మేళకర్త రిషభప్రియ జన్యరాగం. దీని మూర్ఛన సరిమపనిదనిస / సనిదపమగరిస.

**14. రత్నకాంతి :–** రత్నకాంతి రాగం యొక్క ఆరోహణ సరిగమపనిస అవరోహణ సనిపమగరిస. ఇది 63వ మేళకర్త లతాంగి జన్యం. ఈ రాగంలో 'శ్రీనాథనను చేరబిలచి' అనే కృతిని త్యాగయ్యర్ రచించారు.

**15. కనకకుసుమావళి :–** 61వ మేళకర్త కాంతామణి జన్యరాగం కనక కుసుమావళి. దీని మూర్ఛన సరిగమపదస సదపమగరి. 'కరుణారస శరధీ' అనే కీర్తనను త్యాగయ్యర్ ఈ రాగంలో వెలయించారు.

**16. చూర్ణికావినోదిని :–** 66వ మేళకర్త చిత్రాబరి జన్యం ఈ 'చూర్ణికా వినోదిని'. సరిగమపదనిస / సనిదనిపమగరిస దీని మూర్ఛన. 'కంసాంతక నను బ్రోచుటకు' అనే కృతిని త్యాగయ్యర్ రచించారు ఈ రాగంలో.

**17.హంసగిరి :–** 72వ మేళకర్త జన్య రాగం 'హంసగిరి', 'కామజనక కాపాడుటకు' అనే కృతిని త్యాగయ్యర్ రచించారు. దీని ఆరోహణ సరిగమపదనిస అవరోహన సనిపదనిపమగస.

**18.శారదాభరణ :–** శారదాభరణ రాగంలో 'సారమైన నీనామమే' అనే కీర్తనను త్యాగయ్యర్ రచించారు. ఇది 34వ మేళకర్త వాగధీశ్వరి జన్యరాగం. దీని మూర్ఛన సమగమపదనిస / సనిదమపమరిస.

త్యాగయ్యర్ ఉపయోగించిన తాళాలు పరిశీలిస్తే ఆది తాళంలోనే ఎక్కువ రచనలు చేసారు. ఇంకా రూపక తాళం, త్రిపుటతాళం కూడా ఉపయోగించారు. వేణుగోపాలునిపై 108 కీర్తనలు తరువాత పున్నాగవరాళి రాగం రూపకతాళంలో కీర్తన ఉంది. ఈ కీర్తనలో నా కష్టములను దీర్చికాపాడమని, అష్టోత్తర శత కీర్తనలు సమర్పించానని గోపాలునికి వినతి చేసారు. ఈ కీర్తనకు మాత్రం నోటేషన్ లేదు. ఈ కీర్తనను పరిశీలించండి.

ప॥ **కష్టములను దీర్చినను కాపాడుము శ్రీకృష్ణ**

అ॥ **అష్టోత్తర శత కీర్తన సమర్పణ జేయుచు వేడితి**

చ॥ **దుష్టసంహార దురిత దూర నిను ఇష్టదైవమని**
**యెంచుచు మదిలో**
**తుష్టుడనైనే ఎల్లపుడు ధ్యానించిన నా**
**'కభీష్టవరము**

**లొసగి బ్రోవు గోపాల దాస వినుత॥**

ఈ కీర్తన తరువాత 'క్షీరసాగర కన్యక ఇపుడు నాదు చింతదీర్పవమ్మ' అనే లక్ష్మీస్తోత్ర కీర్తన అఠాణా రాగంలో కనిపిస్తోంది. చివరగా మధ్యమావతి రాగంలో 'శ్రీ వేణుగోపాలునకు శుభమంగళం' అంటూ మంగళహారతి కీర్తనను రచించారు త్యాగయ్యర్.

త్యాగయ్యర్ వర్ణాలు, కృతులు, రాగమాలికలు కూడా రచించిన గొప్ప వాగ్గేయకారులు. ముఖ్యంగా ఎన్నెన్నో అపురూప రాగాలలో త్యాగయ్యర్ రచించిన కృతులు ఆయనను ఎంతో ఉన్నతస్థాయి వాగ్గేయకారునిగా నిలుపుతున్నాయి. అపురూప రాగాలలోని వీరి కృతులు నొటేషన్తో సహా లభ్యం అవుతున్నా ప్రచారంలో లేకపోవడం ఎంతో శోచనీయం. విద్వాంసులు ఈ కృతులపైన దృష్టిసారించి వాటిని వెలుగులోకి తేవలసిన అవసరం ఎంతో ఉంది.

References :


1) సంకీర్తన రత్నావళి – తిరువత్తియూర్ త్యాగయ్యర్

2) Raga Nidhi – B. Subba Rao – Published by The Music Academy, Madaras.

3) సంగీత సౌరభం – శ్రీపాదపినాకపాణి

4) Carnatic Music Composers – Edited by Dr. B.Dayananda Rao

5) కొత్త సంగీత విద్యాదర్పణం – శ్రీ ఏకా సుబ్బారావు

6) ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము – శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు

7) సంగీత శాస్త్ర చంద్రిక – డా॥ శ్రీమతి లలితా అన్నప్పారావు

8) Music to dust, the house of Tiruvottiur Tyagier – Author : Sriram V. – The Hindu Dated : 18-12-2012.

9) ఆదితాళ వర్ణ సర్వస్వము – మొదటి భాగం – సంకలనం : ప్రొ॥ వి. తిరుపతయ్య




త్యాగయ్యర్ నివసించిన ఇల్లు



త్యాగయ్యర్ ఇంటి ద్వారంపై గల వేణుగోపాలుని దారు శిల్పం

# Kurnool as a Seat of Music and It's Prominence in the musical journey of Padmabhushan Sangeeta Kalanidhi Late Dr. Sri Sripada Pinakapani

**By Santha Kumari Medicherla,** MA
Sri Padmawati Mahila Viswa Vidyalayam

**Purpose of this article**

This article is an effort to enumerate the musical pursuit of Padmabhushan Sangeeta Kalanidhi Late Dr. Sri Sripada Pinakapani while he was in Kurnool and how such efforts may have contributed to the growth of Kurnool as a prominent centre of Carnatic music.

**Abstract**

The legendary musical journey and the contributions of Padmabhushan Sangeeta Kalanidhi Late Dr. Sri Sripada Pinakapani to Carnatic music are widely known and appreciated by followers of Carnatic music. Dr. Sri Sripada Pinakapani spent most of his professional life in Kurnool and consequently, most of his musical efforts, including his mentoring of many renowned Carnatic music exponents happened in Kurnool. These aspects of Sri Pinakapani's life are relatively unknown and are explored in considerable detail in this article.

**Sri Pinakapani Garu's Childhood & His Introduction to Carnatic Music**

Sri Sripada Pinakapani garu was born in the village of Priya Agraharam in Srikakulam district in Andhra Pradesh in 1913 to Sri Sripada Kameswara Rao and Smt. Jogamma.

At the age of 6 or 7 years, the young Pinakapani garu would accompany his sister to her music class, he would observe his sister learn from her Guru, Sri Mysuru Lakshmana Rao Panthulu garu. Apparently, he would complain that his sister is not singing correctly and that she is not following her Guru's instruction. It seems the Guru later informed Sri Pinakapani's parents that the boy had better music abilities than his sister, that he should learn music and that he had a great future in music. But the young Pinakapani garu was not interested in learning music since he thought that it was only meant for girls.

Sri Pinakapani's grandfather, Sri Kameswara Rao, used to take his grandchildren to dramas that were staged in town; most of these dramas involved actors singing poems and verses in between dialogues and the young Pinakapani garu would repeat some of those poems in similar singing style as that of the drama actors, upon returning home.

Later his grandfather (Sri Kameswara Rao) convinced the young Pinakapani garu to learn music by advising him that music is not just for girls and that learning music would help him a lot in his future life. Sri Pinakapani garu agreed and started learning from Sri Mysuru Lakshmana Rao Panthulu garu. It seems the Guru had a distinct style of instruction where he would teach even the basic through notation. He would ask the young Pinakapani to sing the 'swaras' associated with any song. This laid a strong musical foundation for Sri Sripada Pinakapani garu. It seems he used to notate any song he used to listen from anyone. It seems Sri Pinakapani garu learnt 18 or 19 varnams from his Guru at a young age. He also taught him many krithis and asked Sri Pinakapani garu to write down all varnams and Krithis and notate them; the Guru would then review everything and make any required corrections.

After he taught everything he knew to Sri Pinakapani garu, the Guru advised him to go to Madras to learn since there were no music scholars in the Telugu speaking regions, apart from one or two – one of them, apparently was the Guru of Late Sri Balamurali Krishna garu.

**Sri Pinakapani Garu's Formal Learning and Grooming in Carnatic Music**

Sri Pinakapani garu took his Guru's advice and used to go to Madras to attend all the concerts (Kacheris) happening during the music season. He would diligently carry a notebook and pencil to every concert and would notate any new krithi he would listen to, during the concert. He would share those notations with his Guru once he came back to his native place. To pursue his passion in music, Sri Pinakapani garu wanted to stay back in Madras and joined the Madras Medical college. Once he joined his medical studies, it was very challenging for him to pursue learning music.

When Sri Pinakapani garu was in his 4th year of his medicals studies he started singing on All India Radio. He used to live in a shared accommodation with two other medical college students and walk almost an hour to his college during his initial college years. Subsequently, he would ride a bicycle to the college. While returning from college one day, a stranger stopped him on the road and asked if he was Pinakapani. Sri Pinakapani confirmed his identity and asked as to why the stranger stopped him – the stranger told him that he listened to Sri Pinakapani's program on radio and that his rendition of the 'Deenarakshana' krithi in Aahiri raaga was very good and wanted to know where he learned it.

Apparently, Sri Pinakapani wouldn't take appreciation at face value and he questioned the stranger as to what he liked about that rendition. The stranger replied that no one in Tamilnadu presented such detail in Aahiri raga, that was the reason he was impressed and wanted to know how he was able to present that detail. Sri Pinakapani garu replied that he listened to 3 separate vidwans present that Krithi, wrote down the notation for each version, and then developed his own version taking portions of the notation from the 3 other vidwans. It seems the stranger was Sri Ranga Ramanuja Iyengar – he used to work in a school as a history teacher but was also an expert in Carnatic music. Sri Pinakapani garu then started learning from Sri Ranga Ramanuja Iyengar. It seems the real Carnatic music training of Sri Pinakapani garu started under the tutelage of Sri Ranga Ramanuja Iyengar.

It seems Sri Ranga Ramanuja Iyengar also served as secretary for one of the local Carnatic music sabhas. It seems many popular vidwans at that time used to line up at Sri Iyengrar's home for kacheri opportunities at the sabha. He had a very good analysis and assessment of the styles and capabilities of various Carnatic music exponents. Sri Iyengar was also a veena expert and it seems Sri Pinakapani would jokingly comment that Sri Iyengar sang more 'veena sangathis' than 'vocal sangathis' in his singing. Whenever he got time, Sri Pinakapani garu would go to Sri Iyengar to learn.

Sri Iyengar would advise Sri Pinakapani as to what are the strong areas of some of the vidwans like Sri Ariyakudi Ramanujam, Sri Semmangudi Srinivas Iyer, Sri Maharajapuram and others are, who is good at what – aalapana, swarakalpana, improvisation and so on and would suggest picking only those specific aspects from each expert. Sri Pinakapani garu learnt from Sri Ranga Ramanuja Iyengar for over 11 years.

In addition to the above learning in Madras, whenever he was in Visakhapatnam for summer holidays, he would go to Vizianagram to learn from Sri Dwaram Venkata Swami Naidu garu. It seems Sri Naidu garu would ask Sri Pinakapani

garu to improvise what he would play on the violin and sing that back to him. His medical experience also helped Sri Pinakapani garu to develop his analytical skill to be able to analyse any musician's singing or playing to be able to annotate those renditions thoroughly.

**Sri Pinakapani Garu's Musical Life in Kurnool**

Sri Pinakapani garu got transferred to Kurnool in 1956 and he considered that his biggest blessing since it gave him a lot of time to do things that he wanted to do. He was able to replicate exactly how some of the other vidwans sang, based on the notation he had made for each of their renditions. But he started to think as to which style of singing should he follow and came to the conclusion that he should develop his own style of thinking. His move to Kurnool helped him a great deal in developing his own style of singing. He would devote at least a couple of hours every day after he came back from the hospital to develop his style of singing.

Looking at all his work of analyzing and singing of various krithis Sri Pinakapani garu's wife thought it would be good to document all his work. So his notations for around 1,100 krithis of various composers – Sri Thyagaraja, Sri Deekshitar and other composers, were written down in around 24 notebooks. Sri Pinakapani garu also composed music for 108 annamacharya keerthanas.

While notating, apparently Sri Pinakapani would sing and revise each keertana and would strike down what he sang and wrote 5 or 6 times – he would finalize it only after he thought it cannot be improved anymore. It seems it took him 12 years after his retirement from his medical profession, to complete this exercise of finalizing his own style of rendering each of the 1,100+ keerthanas. TTD (Tirumala Tirupathi Devasthanam) created 4 volumes of Sri Sripada Pinakapani garu's work under the title of Sangeetha Saurabhamu.

All renowned Carnatic music vidwans who follow the practice of singing based on notation, follow Sri Pinakapani garu's notation. Notable amongst such singers are Malladi brothers. Many other experts have written notation for many krithis but most of those are somewhat cursory or high-level; the distinguishing feature of Sri Pinakapani garu's notation was that it was very detailed, including notation for 'anuswaras'. He also composed 6 varnams by himself. He did this work almost like a 'tapas' like a yogi. His family members were afraid of disturbing him and would enter his room only after knocking. When he had nothing more to analyze about singing, his attention turned towards mridangam, at age of around 96. He wanted to do similar analysis on the works of renowned mridangam vidwans like Mani Aiyer, Pichi Sankaran, Mayapuram Sivaraman and others.

Many renowned musicians were students of Sri Sripada Pinakapani garu – amongst them were Padmabhushan Sri Nookala Chinna Satyanarayana, Sangeeta Kalanidhi Sri Nedunuri Krishnamoorthy, Sri Voleti Venkateswarlu and Sri Srirangam Gopalarathnam. They were the top students of Sri Pinakapani garu. Sri Nedunuri Krishnamoorthy garu learned from Sri Pinakapani garu for almost 10 years staying at Sri Pinakapani garu's home. Sri Pinakapani garu would expect to teach his students at the time of his choosing and the student needs to be available when the Guru is available to teach. Sri Nedunuri Krishnamoorthy garu learnt over 200 krithis from Sri Pinakapani garu. Sri Krishnamoorthy in turn trained the Malladi brothers. Sri Malladi Soori Babu garu, father of the Malladi Brothers was a student of Sri Voleti Venkateswarlu who passed away at an early age. It seems Sri Venkateswarlu garu used to write a two liner letter to Sri Pinakapani garu asking for notation for a particular keerthana, Sri

Pinakapani garu would send him a detailed notation and Sri Venkateswarlu garu would sing that keerthana on radio within a couple of days after receiving the notation.

It seems Sri Pinakapani never liked singing to huge audiences – he preferred to sing to a small group of expert musicians. Once when Sri Kameswara Rao garu (Sri Pinakapani's son) complemented to Sri Voleti Venkateswarlu garu that he liked Sri Venkateswarlu garu's singing compared to his father's (Sri Pinakapani garu's) singing, Sri Venkateswarlu garu replied that he and his peers would sing for the audience whereas Sri Pinakapani garu would sing for people like him.

One of Sri Pinakapani garu's closest friends was Sri Dr. Bramhayya Sastry garu – they would occasionally go for a walk on the beaches of Visakhapatnam. Sri Sastry garu had a deep understanding of music but was not a singer. Sri Pinakapani would ask Sri Sastry garu to pick the most difficult raaga and would ask him to sing – they would sing hours going back and forth on that raga on the beach. Likewise, Sri Pinakapani garu would spend an entire day with Sri Nedunuri Krishnamoorthy garu on a particular raaga, while doing shopping, while walking the hilly terrains of Visakhapatnam and so on.

Sri Pinakapani published the 108 Annamayya krithis that he composed. He also published a book transliterating his musical journey in a kind of his own autobiography titled 'Sangeetha Yatra'. Unfortunately, copies of this book are not available anywhere except with some of the very close students of Sri Pinakapani. He also wrote a narrative of the 72-melakarta ragamalika composition of Sri Mahavaidyanatha Aiyer, titled 'Mela Raga Malika'. He also wrote a book titled 'Manodhrma Sangeetham' addressing all the 6 aspects of manodharma sangeetham.

Once an Election Commission officer, Smt. Jayanthi Ravi, was in Kurnool and she came to visit Sri Pinakapani gari. She wanted to learn music from Pinakapani garu. He asked her to sing whatever she could – after listening to her, Sri Pinakapani told her that in order for her to learn from him, she would have to unlearn what she knew and that such a process would take a long time. She replied that she was in Kurnool for 40 days and that she will try and learn as much as she can, during those 40 days. Sri Pinakapani garu was impressed with her sincerity and agreed to teach her. She indeed attended classes diligently for the time she was in Kurnool. Apparently, Smt. Jayanthi Ravi went to become a very senior official in the Government of Gujarat in later years. It seems many musicians used to visit Sri Pinakapani from Madras and they used to call it a 'Pilgrimage to Pinakapani'.

**Conclusion**

Dr. Sri Sripada Pinakapani garu's life in Kurnool enabled him to discover and enhance his own style of music through years of deep analysis and refinement. He was also able to mentor many stalwart musicians such as Sri Nedunuri Krishnmoorthy, Sri Nookala Chinna Satyanaryana, Sri Voleti Venkateswarlu and Sri Maharajapuram Santhanam, each of who went on to become legends themselves in the field of Carnatic music. Sri Pinakapani also published many of his works during the 50+ years he spent in Kurnool. His presence, all of his musical pursuits and the visits of his scholarly disciples to the city, enhanced the stature of Kurnool as a prominent place for Carnatic music.

**References:**

1. Interview with Sri Sripada Kameswar Rao, son of Dr. Sri Sripada Pinakapani

2. The Unique Style and Personality of Padma Bhushan Sangita Kalanidhi Dr. Sripada Pinakapani by Prof. K. Saraswathi Vidyardhi.

# సంగీత సభల కార్యకలాపములు - 'విహారి'

## వైభవంగా ప్రపంచ సంగీత దినోత్సవం





ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ విజయనగరం మరియు రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ సంయుక్త నిర్వహణలో కొత్త అగ్రహారం లోగల రోటరీ కమ్యూనిటీ హాల్ లో 21-6-2025 శనివారం రాత్రి ప్రపంచ సంగీత దినోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ముందుగా ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అధ్యక్షులు ధవళ సర్వేశ్వర రావు, ద్వారం నరసింగరావు స్కూల్ అధ్యక్షులు ఉసిరికల చంద్రశేఖర్ రావు తదితరులచే జ్యోతి ప్రకాశంతో ఉత్సవం ప్రారంభం అయ్యింది. అకాడమీ అధ్యాపకులు డాక్టర్ కె.ఎ.పద్మప్రియ, మంగతాయారు వీణలపై, మోడేకుర్తి వెంకట కామేశ్వర రావు వేణువుపై, పద్మావతి శారద, మహేశ్వర రావులు గాత్రంపై, భానుహర్ష వయొలిన్ పై, శ్యామ్ గిటార్ పై, డాక్టర్ డి వి శ్రీకాంత్ కీ బోర్డు పై, డాక్టర్ మండపాక రవి మృదంగం తో సంగీత కార్యక్రమం జరిగింది. నాట రాగంలో దీక్షితార్ కృతి మహాగణపతిం, త్యాగరాజ కృతి రామనన్ను బ్రోవరా, శోభిల్లు సప్తస్వర, హిందోళ రాగంలో సామజవరగమన ప్రధానాంశంగా జరిగింది. దీనిలో లయపరంగా డాక్టర్ మండపాక రవి తన్యావర్తనం విశేషంగా ఆకట్టుకుంది. తర్వాత అన్నమాచార్య కీర్తన రాగామాలిక ఎంతమాత్రమున విద్వాంసులు పాడారు. తర్వాత 6 వివిధ వాగ్గేయకారుల కీర్తనలు పాటలను సంగీత నీరాజనం గా అన్ని రకాల శ్రోతలకు అనుకూలంగా జరిగింది. సంగీత కార్యక్రమంలో చివరగా శ్యామ్ గారు, శ్రీకాంత్ గిటార్, కీబోర్డ్ పై కొన్ని పాశ్చాత్య సంగీతాన్ని, దేశభక్తి గీతాల్ని ఆలపించారు. అనంతరం మన విజయనగరానికి చెందిన ప్రఖ్యాత సంగీత దర్శకులు ఎం. భీష్మారావుకి 2 సంస్థలు కలిసి ముఖ్య అతిథి ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఇ.ఆర్ సోమయాజులు చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రెండు సంస్థల సభ్యులు ఉసిరికల చంద్రశేఖర్ రావు, డాక్టర్ ఎ. గోపాల్ రావు, డి. బాలాజీ, రోటేరియన్లు, సంగీతాభిమానులు, కార్యవర్గ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**–డాక్టర్ మండపాక రవి**



# అమెరికా హ్యూస్టన్ నగరం లో స్వర రాగ అవధానం అపూర్వ సంగీత నూతన ప్రక్రియ కార్యక్రమం




జూన్ 14, 2025, శనివారం మధ్యాహ్నం మన హ్యూస్టన్ లో సుమారు 2 గంటల సేపు అసాధారణమైన సంగీత వీనుల విందు కార్యక్రమం హ్యూస్టన్ తెలుగు సాంస్కృతిక సమితి శ్రీ శారదాంబ దేవాలయం ఆధ్యాత్మిక సాంస్కృతిక వేదికపై గాన విద్యా ప్రవీణ', 'స్వర ఘనాపాఠి', 'స్వర శుభకర' డా. గరికిపాటి వెంకట ప్రభాకర్, హైదరాబాద్ వారిచే మధ్యాహ్నం 3:00 PM –5:30 PM మధ్య స్వర రాగావధానం (వివిధ రాగాలతో, ఎనిమిదిమంది పృచ్ఛకులతో సంగీత, సాహిత్య సమలంకృత అష్టావధానం) కార్యక్రమం రసవత్తరంగా సభికులకు ఆహుతులకు ఆశ్చర్యకరముగా వీనుల విందుగా సాగింది తమ సంగీత పరిజ్ఞానం తో 8 మంది హ్యూస్టన్ పృచ్ఛకులు సంధించిన క్లిష్టమైన, సరదా అయిన ప్రశ్నలకి అవధాని గారు అప్పటికప్పుడు స్పందించి సముచితంగా సంగీతపరమైన వినోదాన్ని విజ్ఞానాన్నీ అందిస్తూ ఈ నూతన సంగీత ప్రక్రియ వశేషంగా ప్రవాసాంధ్రులను అలరించి హర్షధ్వానాల ప్రశంసలను అందుకుంది

సీతారామ్ అయ్యగారి (సంచాలకులు గా పృచ్ఛకులను పరిచయం చేయగా; రాజేశ్వరి ప్రభల (అప్రస్తుతం తో అనేక చమత్కార ప్రశ్నలతో అవధానిని ప్రక్కదోవ పట్టించడానికి ప్రయత్నం చేశారు. అన్నపూర్ణ దేవరకొండ (స్వరాక్షరం కోసం ఇచ్చిన పద్యం లో స్వరస్థానాలను వెతికియేరుకుంటూ అవధాని ప్రభాకర్ గారు భావయుక్తముగా రసస్ఫూర్తి తో పూరించారు ఇంద్రాణి పాలపర్తి (భావ వర్ణన లో ఇచ్చిన సందర్భ భావానికి అనువైన మిశ్రమరాగ మిళిత గానంతో అప్పటికప్పుడు బాణీని కూర్చి అవధాని శహభాష్ అనిపించారు; దీప్తి పెండ్యాల (రాగ మాలిక అంశంలో వారు అడిగిన అన్నిరాగాలను అవధాని ప్రభాకర్ గారు అప్పటికప్పుడు పాడి వినిపించి ఆ రాగ లక్షణాలను కూడా వివరించడం విశేషం మురళి లంకా (భావ, రస మార్పు అంశంలో విరాటపర్వం అర్జున పద్యాన్ని భావం సందర్భం మార్చి పాడమని అడిగినప్పుడు అలవోకగా అవధాని మర్చిపాడటం సభికిల హర్షతిరేకములనందుకొన్నది

ప్రముఖ గాయని మణి శాస్త్రి (నిషిద్ధ స్వరం) అంశంలో వసంత రాగం గాంధారం నిషిద్ధము చేసి గానంచేయమన్న ప్రక్రియను




అవధాని అలవోకగా చేసి చూపించినారు యువతరం పృచ్ఛకులు: దత్త ముళ్ళపూడి (తాళం మార్పు; సిద్ధార్ధ అయ్యగారి (రాగం మార్పు విశేషాలను అవధాని విశదీకరించి వివరించి చూపించినారు కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసి నిరావాహకులను కూడా మంచికార్యక్రమం అందించినందుకు ప్రశంసించినారు. కార్యక్రమ అనంతరం వంగూరి ఫౌండేషన్ అధినేత ప్రముఖ హాస్య చతుర కథా రచయిత శ్రీ వంగూరి చిట్టెంరాజుగారు, ప్రముఖ సాహితీ వేత్త రచయిత విశ్లేషకులు శ్రీ సాయి రాచకొండ గారు అవధాని ప్రభాకర్ గారిని ప్రశంసిస్తూ తెలుగు సాంస్కృతిక సంస్థ తరుపున అవధాని గారిని ఘనం గా సత్కరించారు. హ్యూస్టన్ తెలుగు సాంస్కృతిక సంస్థ తరపున అధ్యక్షులు శ్రీ శ్రీకాంతరెడ్డి సాంస్కృతిక కార్యదర్శి కావ్యా రెడ్డి గార్లు అభినందనలు తెలియచేసారు అవధానకార్యక్రమం ముందు స్థానిక హ్యూస్టన్ నగర ప్రముఖ అంతర్జాతీయగాయని కలగ రాజేశ్వరిగారి అన్నమాయకీర్తనగానం అలాగే జానపద దినోత్సవం సందర్భంగా జానపద గేయ సామ్రాజ్ఞి' స్వర్గీయ అవసరాల (వింజమూరి) అనసూయా దేవి గారి దివ్యస్మృతిలో హ్యూస్టన్ లోని అనేక మంది స్థానిక గాయనీగాయకులు, ప్రముఖ అంతర్జాతీయ గాయని ఆకునూరి శారద మొదలగువారు లబ్ధప్రతిష్ఠులు తెలుగు నాట ప్రాచుర్యం పొందిన పల్లె పదాలు పాడి అందరినీ అలరించ. జే.సారు కార్యక్రమం అనంతరం విందు భోజన కార్యక్రమం జరిగింది. హ్యూస్టన్ తెలుగు సాంస్కృతిక సమితి ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మూడు సంగీత కార్యక్రమాలకీ విశేషముగా తెలుగు ప్రవాసభారతీయులు హాజరు అయ్యి ఆనందించారు.





# "విద్వన్మూర్తికి ఘన నివాళి"




తిరుపతికి చెందిన ప్రముఖ సంగీత సంస్థ స్వరభారతి వారు ఇటీవల స్వర్గస్తులైన ప్రముఖ మార్దంగిక శిరోమణి శ్రీ వి కమలాకర్ రావు గారి 89వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని వారిని స్మరిస్తూ జూన్ నెల కార్యక్రమాన్ని 15వ తేదీన వారి స్మృతికి సమర్పించారు. స్వర భారతి వారు ప్రతి నెల ఏర్పాటు చేసే సోదాహరణ ప్రసంగాలు, పానెల్ డిస్కషన్స్ కచేరీలు ఇత్యాది కార్యక్రమాల్లో భాగంగా ఈనెల శ్రీ కమలాకర్ రావు గారి జీవిత విశేషాలు, వారి వాద్య శైలి, వారి గురుభక్తి, వారి యొక్క సంగీత ప్రయాణం, వారు చేసిన విద్యావ్యాప్తి మొదలైన అంశాలతో ప్యానల్ డిస్కషన్ చాలా చక్కగా నిర్వహించారు. వారి శిష్యులు, కుమారులు ప్రముఖ మృదంగ విద్వాంసులు శ్రీ కె యోగీష్ మరియు వారి ప్రియ శిష్యులు తిరుపతి శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల మృదంగ అధ్యాపకులు శ్రీ కోటిపల్లి రమేష్, బుద్ధవరపు మారుతి రఘురాం గారు పాల్గొన్నారు.

శ్రీ మారుతి రఘురాం గారి పరిచయ వాక్యాలతో ప్రారంభమైన ఈ చర్చ రెండు గంటల పాటు శ్రోతలకు శ్రీ కమలాకర్ రావు గారిని విభిన్న కోణంలో ఆవిష్కరింపజేసింది. ప్రథమంగా శ్రీ యోగీష్ గారు గురువుగారి యొక్క కుటుంబ నేపథ్యం వారి మృదంగ విద్యాభ్యాసానికి పురిగొల్పిన వాతావరణం శ్రీ వారణాసి యజ్ఞ నారాయణ శాస్త్రి గారు శ్రీ ఎల్లా సోమన్న గారు శ్రీ పాల్ఘాట్ టి.ఎస్. మణి అయ్యర్ గారి వద్ద శిష్యరికం, వారి సంగీత ప్రయాణం ఆరంభం మొదలైన విషయాలు స్థాలీ పులాక న్యాయంగా వివరించారు. శ్రీ రమేష్ గారు గురువుగారి కచేరీలో మృదంగం ఏ విధంగా ఉండాలి ఈఅంశంపై వారి రాజీలేని అభిప్రాయాలు మృదంగం తయారీ, రిపేర్ సమయంలో వారు పాటించే మెళకువలు, సూచనలు తెలియజేశారు.

శ్రీ మారుతీ రఘురామ్ గురువుగారి వద్ద విద్యాభ్యాస సమయంలో వారు విద్య నేర్పే పద్ధతి, వారి రాజీలేని క్రమశిక్షణ విద్యావ్యాప్తి మొదలైన అంశాలు తాను స్వయంగా హాజరైన కొన్ని కచేరిలో గాత్ర, వాద్య కచేరిలో వారి యొక్క ప్రత్యేక శైలితో కూడిన విశేష మృదంగ అనుసరణ, గమనించిన విషయాలు ఎదురైన అనుభవాలు పంచుకున్నారు.

ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన యువతరం కోసం వారికి మరింత చేరువుగా ఉండాలని కొన్ని ఆడియో క్లిప్స్ ద్వారా శ్రీ టి ఆర్ సుబ్రహ్మణ్యంచ ఎంఎస్ బాలసుబ్రహ్మణ్య శర్మ, ఆలత్తూరు

శ్రీనివాస్ అయ్యర్, ద్వారం సోదరులు వైలెన్ సోలో, శ్రీ నేదునూరి కృష్ణమూర్తి వంటి విద్వాంసుల కచేరిలో వారి యొక్క మృదంగ అనుసరణకు సంబంధించిన అరుదైన విషయాలను తెలియజేశారు.

ప్రముఖ సంగీత విద్వాంసులు శ్రీ కొమాండూరి శేషాద్రి, డాక్టర్ కొల్లూరు వందన, శ్రీ పారుపల్లి బాలసుబ్రహ్మణ్యం, శ్రీ ఏఎస్ శంకర్ ఇంకా అనేకమంది విద్వాంసులు యువ కళాకారులు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మొదటి కార్యక్రమంగా అనంతపురం వాస్తవ్యురాలు శ్రీమతి మొదలి వైదేహి చైతన్య గారి కచేరి చాలా అద్భుతంగా జరిగింది. వారికి శ్రీ అభిజిత్ వయొలిన్ తో వారి సోదరులు మొదలి కృష్ణ సాయి మృదంగంతో సహకరించారు. కచేరి ఎంతో ప్రతిభావంతంగా కొనసాగింది ఈ కార్యక్రమం శ్రీ కొమాండూరి వెంకటకృష్ణ గారి వందన సమర్పణతో ముగించారు. శ్రీమతి శరద్యుతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రోటరీ మ్యూజిక్ అకాడమీలో జగన్నాధస్వామి ఉత్సవం ...




విజయనగరం కొత్తగ్రహారంలో గల ద్వారం నరసింగరావు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సొసైటీ ద్వారా నడుపబడుతున్న రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీలో తేది 26-7-2025 శుక్రవారం సాయంత్రం జగన్నాధస్వామి ఉత్సవం జరిగింది. అధ్యాపకురాలు శారద జగన్నాధస్వామి జీవిత విశేషాలు విద్యార్థులకు తెలియజేసి స్వామి యొక్క నామసంకీర్తనము చేయించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవి త్వమేవ శరణం అనే అన్నమయ్య జగన్నాధస్వామి మీద వ్రాసిన కీర్తన పాడి వినిపించారు.. అధ్యాపకులు మంగతాయారు, భానుహర్ష, మహేశ్వర రావు, శ్యామ్, కార్యాలయ సిబ్బంది మురళీకృష్ణ, భవాని విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు ...

**– డాక్టర్ మండపాక రవి**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) నిర్వహించిన గరికపాటి వేంకట ప్రభాకర్ గారి స్వరరాగావధానం కార్యక్రమం



డాలస్, టెక్సస్: జూన్ 16 2025 ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) నిర్వహించిన గరికపాటి వేంకట ప్రభాకర్ గారి స్వరరాగావధానం కార్యక్రమం జూన్ 16 సోమవారం సాయంత్రం, డాలస్ నగరం దగ్గరలోని కాకతీయ లగ్జరీ బాంక్వెట్ హాల్, లూయిస్ విల్ లో అనేక సంగీత సాహిత్య ప్రియుల సమక్షంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమనిర్వహణకు తానా ప్రతినిధులు పరమేశ్ దేవినేని, రాజేశ్ అడుసుమిల్లి నాయకత్వం వహించగా, మద్దుకూరి చంద్రహాస్ సంధానకర్తగా వ్యవహరించారు. ముందుగా తానా సంస్థ తరఫున రాజేష్ అడుసుమిల్లి సభికులకు స్వాగతం పలికి, గరికపాటి ప్రభాకర్ గారికీ తనకూ వున్నగురుశిష్య సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

సంధానకర్త మద్దుకూరి చంద్రహాస్ స్వర రాగవధానం గురించి సభకు పరిచయం చేస్తూ, సంగీతసాహిత్య సమలంకృతంగా రాగాలతో తాళాలతో ప్రదర్శించబడే అపూర్వ చారిత్రాత్మక కార్యక్రమం స్వరరాగావధానం అని, ఇందులో స్ఫురణ ప్రేరణ ప్రధానమైనవని వివరించారు. అవధాని గానవిద్యాప్రవీణ స్వరశుభకర గరికపాటి వేంకట ప్రభాకర్ శాస్త్రీయ సంగీతం సామాన్యులకు కూడా అర్థమయ్యే విధంగా జనరంజకంగా సమాజానికి అందించటమే తన లక్ష్యంగా చెప్పారు. రాగమార్పు, రసమార్పు, తాళమార్పు, రాగమాలిక, నిషిద్ధస్వరం, స్వరాక్షరి, భావవర్ణన అనే అంశాల మీద వరుసగా చంద్రహాస్ మద్దుకూరి, ప్రభాకర్ కోట, రామకృష్ణ నేతి, జయ పండ్రంగి, విశాల అవధానం, సవిత నముదూరి, అనంత్ మల్లవరపు పృచ్ఛకులుగా అవధాని పై ప్రశ్నల వర్షం కురిపించారు.

ఎంతో సమయస్ఫూర్తితో, సృజనాత్మకతతో, ప్రతిభావ్యుత్పత్తులతో, అప్పటికప్పుడు స్వరరచన చేస్తూ, రాగతాళరసాదులను మారుస్తూ, సామాన్యులకు కూడా అరటిపండు వలచి పెట్టినట్లు సంగీతరహస్యాలను వివరిస్తూ అవధాని గరికపాటి వేంకట ప్రభాకర్ కార్యక్రమాన్ని అద్భుతంగా రక్తి

కట్టించారు. భాస్కర్ రాయవరం మధ్య మధ్య అప్రస్తుత ప్రసంగంతో అవధాని గారిని ఇరుకున పెట్టడానికి ప్రయత్నించినపుడు సభలో నవ్వుల విరబూసాయి. ఇది వారాంతం కానప్పటికీ హాలు పూర్తిగా నిండిపోయేలా ఆసక్తిగా అధిక సంఖ్యలో డాలస్ వాసులు ఈ కార్యక్రమానికి హాజరై అవధాని గారికి తమ హర్షాతిరేకాలను తెలియజేశారు. అనంతరం పుర ప్రముఖులు డాక్టర్ ప్రసాద్ తోటకూర, ప్రఖ్యాత రచయిత పద్మభూషణ్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ ముఖ్య అతిథులుగా ప్రసంగించి నిర్వాహకులను, అభిమానులను, పృచ్ఛకులను, అవధాని గారిని అనేక విధాల ప్రశంసించారు.

తానా నిర్వాహకవర్గం అవధాని గారిని సన్మానించడంతో కార్యక్రమం ముగిసింది. మాడ దయాకర్ నిర్వహణలో డాక్టర్ ఊరిమిండి నరసింహారెడ్డి, లెనిన్ వేముల పాల్గొన్న ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) వారి నెల నెల తెలుగు వెన్నెల కార్యక్రమం కూడా ఈ స్వరరాగావధానం తో అనుసంధానంగా జరగటం సభికులకు మరింత ఆనందాన్ని ఇచ్చింది. ఇంకా ఈ కార్యక్రమంలో మురళి వెన్నం, మల్లి వేమన, సతీశ్ కొమ్మన, సతీశ్ కోటపాటి, సుధీర్ చింతమనేని, వీర్నపు చినసత్యం, చంద్రా పొట్టిపాటి, నరసింహ పోపూరి, కొండా తిరుమలరెడ్డి, సురేష్ మండువ మొదలైన వారు పాల్గొన్నారు.

★ ★ ★

## ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోషియేషన్ లో అలరించిన గాత్రకచేరి




ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ విజయనగరం 719వ కార్యక్రమం శ్రీనాదవర్ధని సంగీతాలయం సంయుక్తంగా 12-7-2025 శనివారం సాయంత్రం ఆర్య సోమయాజుల కాశీపతిరావు స్మారక భవనంలో జరిగిన "వందే గురుపరంపరాం" శీర్షికగా శ్రీకాకుళం కి చెందిన కరి యామినికృష్ణ గాత్ర కచేరి అందరిని అలరించింది. వసంత రాగవర్ణంతో కచేరి ప్రారంభించి, హంసవినోదిని రాగంలో బాలమురళి రచన గురువుని స్మరింపుము, కాంభోజ రాగంలో మైసూర్ వాసుదేవాచార్య కృతి లంబోదర మవలంబే, ప్రధానాంశంగా కల్యాణి రాగంలో త్యాగరాజ కృతి ఏ తావున రా, తర్వాత జావళి, తిల్లాన, అభంగ్ మీరాభజన్ తదితర కృతులు, ఆలపించారు. వీరికి సరస్వతుల పార్థివ వయొలిన్ పై, ప్రముఖ మృదంగ విద్వాంసులు సంస్థ కార్యదర్శి అయిన డాక్టర్ మండపాక రవి మృదంగంపై అద్భుతంగా సహకారాన్ని అందించి కచేరి రక్తి కట్టించారు. ఈ కచేరికి అసోసియేషన్ అధ్యక్షులు ధవళ సర్వేశ్వర రావు, సభ్యులు మోదేకుర్తి శ్రీనివాస రావు, డాక్టర్ కె.ఎ.పద్మప్రియ, వి.అప్పలస్వామి, భోగరాజు సూర్యలక్ష్మి, శారద, తదితరులు, శ్రోతలు విశేషంగా పాల్గొన్నారు.

# అలరించిన శ్రీనిధి సంగీత కచేరి






ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ విజయనగరం 717వ కార్యక్రమంగా తేది 5-7-2025 శనివారం సాయంత్రం ఆర్యసోమయాజుల కాశీపతిరావు స్మారక భవనంలో జరిగిన నారాయణతీర్థుల 350వ జయంతి ఉత్సవంలో హైదరాబాద్ కి చెందిన శ్రీనిధి గాత్రకచేరి అందరిని అలరించింది. ముకుందమాల స్తోత్రంతో కచేరి ప్రారంభించి పాహిమాం అనే నారాయణ తీర్థ తరంగం, సరసదామదాన, రఘువంశ, ఆలపిస్తూ ప్రధానాంశంగా కల్యాణి రాగంలో అమ్మరావమ్మా, తర్వాత గోవిందమిహ తదితర కృతులు, కీర్తనలు ఆలపించారు. దీనికి వయొలిన్ పై భానుహర్ష, మృదంగం పై మొకర మహేశ్వరరావు సహకరించారు. ఈ కచేరికి అసోసియేషన్ అధ్యక్షులు ధవళ సర్వేశ్వర రావు స్వాగతం పలుకగా డాక్టర్ మండపాక రవి కళాకారులను సభకు పరిచయం చేశారు. ఉపాధ్యక్షులు యామిజాల ప్రభాకర సన్యాసిరావు, దూసి శివరాం శర్మ, టి.మహేశ్వర రావు, సలహాదారులలో ఒకరు పి.ఆర్.కె.శాస్త్రి ఈ కార్యక్రమాన్ని సమర్పించారు. కాంభట్ల శ్రీధర్, రాఘవాచారి, మూర్తి, మృదంగ విద్వాంసులు ఏడుకొండలు తదితరులు, సంగీతాభిమానులు పాల్గొన్నారు....

**– డాక్టర్ మండపాక రవి**




**హిందూ ఉపాధ్యాయ సమితి గురుపౌర్ణమి సందర్భంగా 13-7-25న బాపట్లలో నిర్వహించిన సభలో సంగీతరంగంలో విశిష్ట సేవలను అందించినందుకు ఆకొండిశ్రీనివాస రాజారావుకు వ్యాసమహర్షి పురస్కారాన్ని అందించింది.**

**ఈ పురస్కారాన్ని పూజ్యశ్రీ శివస్వామివారి కర కమలాలనుంచి అందుకోవడం జరిగింది.**

# భక్తిశ్రద్ధలతో శ్రీ నారాయణ తీర్థుల తరంగ గానార్చన






స్థానిక లక్ష్మీపురం త్యాగరాజస్వామి కళావేదికపై గాయత్రి మహిళా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో తేది 06-07-2025 ఆదివారం జరిగిన నారాయణ తీర్థుల తరంగ గానార్చన ప్రేక్షకులను ఆకట్టుకుంది. తొలుత భారతీయ విద్యాభవన్ గౌరవ కార్యదర్శి పి. రామచంద్రరాజు, శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘు కార్యదర్శి వల్లూరి కృష్ణ కిషోర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. శ్రీ నారాయణ తీర్థ తరంగాలను తొలుత ఏం. వై. శేషురాణి, పి. లలితాదేవి, డాక్టర్ కే. మృణాళిని, ఏం. మాధవి కృష్ణ, జీ. శ్రీవల్లిలు శ్రావ్యంగా గానం చేశారు. అనంతరం స్థానిక కళాకారులచే నిర్విరామంగా గానార్చన జరిగింది. వయోలిన్ పై చావలి శ్రీనివాస్, మృదంగం పై కామరాజు కిషోర్ లు వాయిద్య సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి విజయ, ప్రధాన కార్యదర్శి ఎం వై శేషరాణి, ఉపాధ్యక్షులు డాక్టర్ ఎమ్. రాజరాజేశ్వరి, మాధవపెద్ది మీనాక్షి, పాటిబండ లలితా దేవి, కార్యదర్శి ఎ.వీ. మంగాదేవి, కోశాధికారి విజయలక్ష్మి కళాకారులను, అతిథులను సత్కరించారు.






**శ్రీసద్గురు సంగీత విద్వత్ గానసభ, వరంగల్ లో శ్రీ జక్కిపల్లి ఫణిధర్ గాత్రం : శ్రీ చిన్ని కృష్ణ వయొలిన్ ; శ్రీ ఏడిద భీమశంకర్ మృదంగం 13 జూలై 2025 ఆక్స్ ఫర్డ్ స్కూల్, హనుమకొండ.**


# సరస్వతీ గానసభ, కాకినాడ లో నారాయణతీర్థుల జయంతి






ప్రముఖ సంగీత వేత్త, కృష్ణ భక్తుడు నారాయణ తీర్థులు మన తెలుగువాడే నని, ఆయన స్వస్థలం గుంటూరు జిల్లా కాజ గ్రామమని వాగ్గేయకారుడు ఆకొండి శ్రీనివాస రాజారావు తెలిపారు. జిల్లా కేంద్రం కాకినాడలోని సూర్యకళామందిరంలో సరస్వతీ గానసభ ఆధ్వర్యంలో తేది 07-07-2025 సోమవారం నారాయణ తీర్థుల జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత సరస్వతీగానసభ చైర్మన్ కొమ్మిరెడ్డి శ్రీరామ నరసింగరావు, గౌరవాధ్యక్షులు పెద్దాడ సూర్యకుమారి, కమిటీ సభ్యులు చావలి సూర్యకుమారి, వట్టూరి జగన్నాథ సుబ్బారావు, గోపు కాశీ విశ్వనాథ్ దీపారాధన చేశారు. అనంతరం ఆకొండి శ్రీనివాస రాజారావు మాట్లాడుతూ నారాయణతీర్థులు కొంతకాలం కాశీలో ఉన్నారని, దాంతో ఆయనకు హిందుస్తానీ సంగీత పరిచయం కలిగిందని, అందువల్లే ద్విజావంతి వంటి రాగాలలో సంకీర్తనలు రచించారన్నారు. ఆయన రచించిన 'శ్రీకృష్ణ లీలాతరంగిణి' నృత్యరూపకం ప్రసిద్ధి చెందిందన్నారు. నారాయణతీర్థులకు ఎందరో శిష్యులున్నారని, అయితే వారిలో కూచిపూడి నృత్య రూపకర్త సిద్ధేంద్రయోగి ప్రముఖులని తెలిపారు. నారాయణ తీర్థుల కీర్తనలు కూచిపూడి సంప్రదాయంలో ప్రముఖ స్థానం పొందాయన్నారు. అనంతరం స్థానిక కళాకారులు నారాయణ తీర్థుల సంకీర్తనలను చక్కగా గానం చేసి అలరించారు. ఆకొండి శ్రీనివాస రాజారావు గాత్ర కచేరీతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఆ తర్వాత శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి శిష్యులు, శ్రీమతి పుష్పా రామ్మోహన్ శిష్యులు, శ్రీమతి చిలుకూరి సుబ్బలక్ష్మి శిష్యులు, శ్రీమతి చావలి సూర్యకుమారి శిష్యులు, విష్ణుభొట్ల శ్రీరామచంద్రమూర్తి శిష్యులు, పేపకాయల రామకృష్ణ, శ్రీమతి లక్కరాజు శేషకుమారి స్మారక సంగీత శిక్షణ కేంద్రం విద్యార్థులు, సుధా అనంత్ శిష్యులు, శ్రీరెహమాన్ శిష్యులు నారాయణతీర్థుల కీర్తనలు, తరంగాలను గానం చేశారు. బి.వి.ఎస్.శర్మ శిష్యులు వేణుగానాలాపన చేశారు. వీరికి వయోలిన్పై విష్ణుభొట్ల శ్రీరామచంద్రమూర్తి, మహేంద్రవాడ నరసింహమూర్తి, మృదంగంపై వారణాసి శ్రీనివాస్, ఎ. అనిల్ కుమార్, కంజీరపై పవన్ సహకారం అందించారు.


సరస్వతీ గాన సభ


సరస్వతీ గాన సభ


సరస్వతీ గాన సభ


సరస్వతీ గాన సభ


సరస్వతీ గాన సభ


సరస్వతీ గాన సభ








సరస్వతీ గాన సభ

# సంగీత విద్వాంసులు ఏ.ఎస్. మురళికి సత్కారం



స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళా వేదికపై గాయత్రీ మహిళా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో డాక్టర్ వింజమూరి వరదరాజ అయ్యంగార్ 110వ జయంతి సందర్భంగా తేది 12-7-2025 శనివారం ప్రముఖ సంగీత విద్వాంసులు ఏఎస్ మురళికి డాక్టర్ వింజమూరి వరదరాజ అయ్యంగార్ మెమోరియల్ అవార్డుతో ఘనంగా సత్కరించారు. తొలుత వరదరాజ అయ్యంగార్ కుమర్తె శ్రమతి వింజమూరి సంధ్య, ఎన్ గిరిజా శంకర్, వల్లూరి కృష్ణ కిషోర్, లంక విజయబాబులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సంస్థ ఉపాధ్యక్షురాలు డాక్టర్ ఎం రాజేశ్వరి అధ్యక్షత వహించారు. సభలో సంస్థ ప్రధాన కార్యదర్శి ఎం వై శేషు రాణి, డాక్టర్ ఎం. రాజేశ్వరి, మాధవ పెద్ది మీనాక్షి, పాటిబండ లలితాదేవి, ఏ.వి. మంగాదేవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొని సంగీత విద్వాంసులు ఏ.ఎస్ మురళిని ఘనంగా సత్కరించారు. సభానంతరం ఏ.ఎస్. మురళి తమ గాత్ర ధారణలో పలువురు వాగ్గేయకారుల కీర్తనలను శ్రావ్యంగా ఆలపించారు. వయోలిన్ పై మంథా శ్రీరమ్య, మృదంగంపై పి.ఎస్. ఫల్గున్ వాయిద్య సహకారం అందించారు.

# గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ శేషం రమణగారి ఆధ్వర్యంలో నాదరమణీమ్, వేణుగాన సభ





గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ శేషం రమణగారి ఆధ్వర్యంలో నాదరమణీమ్, వేణుగాన సభ, నాగోల్ వద్ద గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో తేది 13-7-2025 ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు గురువులకు స్వర నీరాజనం చేసారు. ముందుగా ఆది శంకర విరచిత రాగమాలికలో గణేశ పంచరత్నం, గౌరీమనోహరి రాగంలో త్యాగరాజ స్వామి రచన గురు లేక ఎటువంటి గుణినికి తెలియకపోదు, గానమూర్తి రాగంలో గానమూర్తే, నాదాతనుమనిశం, రాగమాలికలో చిన్నన్ చిరుకెలియే కృతులు శ్రీ శేషం రమణగారు మరియు వారి శిష్యులు వేణు గానం చేశారు. అనంతరం ప్రముఖ సంగీత విద్వాంసురాలు శ్రీమతి డా. వై. రమాప్రభ గారికి, ప్రముఖ కూచిపూడి నాట్య గురువు శ్రీమతి దుర్గేశ్ నందిని గారికి, విద్యారణ్యం వేద

పాఠశాల వ్యవస్థాపకులు శ్రీ మాడుగుల శశిభూషణ సోమయాజి గారికి గురు సన్మానం చేశారు. తదుపరి గురువులు శ్రీ శేషం రమణ, శ్రీమతి కిడాంబి మైథిలి, శ్రీమతి శాంతి చంద్రిక, శ్రీమతి రాధికా శ్రీనివాసన్, శ్రీ భట్టి పవన్ సింగ్ గార్ల శిష్యులు వేణువు, వీణ మరియు వైయొలిన్ పై పలు కృతులు, కీర్తనలు వాయించి గురువులకు స్వరార్చన చేశారు. లయ సహకారం మృదంగంపై శ్రీ డా. శ్రీకాంత్ గారు, శ్రీ శ్రీధరాచారి గారు, చి. అచ్యుతానంద, చి. వేదాంత్ సహకారం అందించారు.

## శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘము, గుంటూరు




శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘము గుంటూరు. వారి నెలవారీ కార్యక్రమాలలో భాగంగా జులై 20 ఆదివారం సాయంత్రం లక్ష్మీపురం లోని శ్రీ త్యాగరాజ కళావేదికపై చెన్నై నుండి వచ్చిన కుమారి ఆత్రేయి కృష్ణ గాత్రసంగీత కచేరి జరిగినది. కుమారి శ్రీలక్ష్మి భట్ –చెన్నై– వాయులీనంపై, శ్రీ మల్లాది శివానంద్ (విజయవాడ) మృదంగం పై సహకరించారు. కచేరి తొలుత గురు ధ్యానం తో ఆరంభించి శుద్ధ బంగళ రాగంలో రామభక్తి సామ్రాజ్యం కీర్తన రాగ స్వర సహితంగా పాడేరు. పిమ్మట బేగడ రాగాలాపన చేసి త్యాగరాజ విరచిత 'తనవారితనము' స్వరసహితంగా వినిపించి తదుపరి ఎన్నగాను రామభజన, పంతువరాళి రాగంలో ని కీర్తన నెరవు కల్పనస్వరం తో అందించారు. తదుపరి బృందావనసారంగలో దీక్షితులు వారి, "సౌందరరాజం ఆశ్రయే" కీర్తన కొంత భిన్నంగా పాడేరు. తరువాత భోగీంద్ర శాయినం కుంతలవరాళి లో (స్వాతి తిరునాల్) దురితకాల కీర్తనే అలానే పాడటం జరిగింది. ప్రధానాంశంగ తోడి లో స్వామివారి కృతి "కొలువమరె గదా!" రక్తి లోపించింది. గాత్రధర్మం పై మరింత శ్రద్ధ అవసరం.

వైలిన్, మృదంగాలు మెయిన్ ఆర్టిస్ట్ ని అనుసరించాయి. విద్వాంసుల సత్కారం అనంతరం ద్విజావంతి లో రామచంద్రుడితడు, ఖమాస్ లో పురందరదాసు కీర్తనా నంతరం మంగళం తో కచేరి ముగిసింది.

యీ కార్యక్రమం కుమారి వంగర శ్యామసుందరి గారు వారి మాతృమూర్తి స్వర్గీయ శ్రీమతి కమలమ్మ గారి జ్ఞాపకార్థం సమర్పించారు. కార్యక్రమం గౌరవ కార్యదర్శి శ్రీ వల్లూరి కృష్ణకిశోర్, సంఘ సలహాదారు శ్రీ విశ్వేశ్వరావు గార్ల పర్యవేక్షణ లోసుసంపన్నం అయ్యింది.

**S. GIRIJASANKAR.**

# విశాఖ మ్యూజిక్ అకాడెమి, పద్మవిభూషణ్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ జన్మదినం సందర్భంగా సంగీతసభ - అవార్డు ప్రదానం




విశాఖ మ్యూజిక్ అకాడెమి ప్రతియేటా పద్మవిభూషణ్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ జన్మదినం సందర్భంగా, ఆ మహావాగ్గేయకారుని రచనలపై సంగీతపోటీలను నిర్వహిస్తూ, పోటీలలో ప్రథమ బహుమతి పొందిన వారికి వేదికపై పాడే అవకాశం కల్పించి, బహుమతి ప్రదానం చేస్తూ తనవంతు బాధ్యతను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ వస్తోంది. అంతేకాకుండా ఈ సందర్భంగా ప్రఖ్యాత సంగీతజ్ఞునికి మంగళంపల్లి బాలమురళీకృష్ణ అవార్డు ను సమర్పిస్తూ సంగీతసభను కూడా ఏర్పాటు చేస్తోంది.

ఈ ఏడాది ఈ కార్యక్రమాన్ని జూలై 8వ తేదీన స్థానిక కళాభారతి హాలు వేదికగా సాయంత్రం 4గం. నుండి నిర్వహించింది.

సరిగ్గా 4గం. శ్రీ వి.యస్.యన్.మూర్తిగారు వినాయక ప్రార్థనతో ఆహూతులకు ఆహ్వానం పలికాక, అంతకు ముందు జూన్ 13-14తేదీలలో నిర్వహించిన గాత్రసంగీత పోటీలలో మొదటి విభాగంలో ప్రథమ బహుమతి నందుకున్న కుమారి అయ్యన్ ప్రణతి తనకొసంగిన 10ని. వ్యవధిలో బాలమురళీకృష్ణ రచించన తోడిరాగ వర్ణం, బహుదారి రాగంలో "కమలదళాయత లోచనములవే" కీర్తన వినిపించి సంగీత సభకు శుభారంభం కల్పించింది.

అనంతరం రెండవ విభాగంలో ప్రథమ బహుమతినందుకున్న కుమారి వల్లూరి ప్రణవి సంతోషి 15ని. వ్యవధిలో చారుకేశి రాగంలో "పరదేవిం ఉపాస్మహే" కీర్తనను, అహీర్ భైరవి రాగతిల్లాన శ్రావ్యభరితంగా వినిపించింది. తరువాత మూడవ విభాగంలో ప్రథమ బహుమతి పొందిన కుమారి కొమ్మాజోస్యుల ఆలేఖ రాగాలాపన స్వల్పస్వరకల్పనలతో మనోధర్మ ప్రదర్శనతో కానడ రాగంలో "బృహదీశ్వర మహాదేవ" కీర్తన, బేహాగ్ రాగ తిల్లాన వినిపించి శ్రోతలనలరించింది. అయితే న్యాయనిర్ణేతల నిర్ణయాన్ని అనుసరించి మరొక ప్రథమ బహుమతి నందుకున్న కుమారి నిట్టల అనన్య రాగాలాపన స్వల్పస్వరకల్పనలతో శహన రాగంలో "కావవే కన్యాకుమారి" కీర్తన అనంతరం బేహాగ్ రాగతిల్లాన వినిపించి కరతాళధ్వనులందుకుంది. చివరిగా క్లిష్టమైన రాగం-తానం-పల్లవి విభాగంలో ప్రథమ బహుమతి నందుకున్న కుమారి రుద్రావజ్జల

లక్ష్మీకృష్ణప్రియ బాలమురళీకృష్ణ సృష్టించిన మహతి రాగంలో మహనీయ మధురమూర్తే – కమనీయ గానమూర్తే పాహి అన్న ద్వినడ పల్లవిని మనోహరంగా గానంచేసి ప్రశంసలనందుకుంది. ఇంతటితో ఆనాటి కార్యక్రమంలో ప్రథమభాగం సుసంపన్నం కాగా వెనువెంటనే అవార్డు ప్రదానోత్సవ సభ ప్రారంభమైంది.

సభను వెనువెంటనే ఆరంభించిన శ్రీ వి.యస్. యన్.మూర్తిగారు, బహుమతి గ్రహీతల గానం విన్నాక పక్కవాద్య సహకారం లేకుండా రాగం –తానం–పల్లవి అందించడంలో చాలా ప్రతిభ కనిపించిందనీ ఇటువంటి యువకళాకరుల చేతిలో కర్ణాటక సంగీత భవిష్యత్తు నాలుగైదు దశాబ్దాల కాలం పదిలమేనని, వీరంతా ఆశాదీపాలని తెలియజేశారు. విశాఖ మ్యూజిక్ అకాడెమి ఈ పోటీల నిర్ణయం తీసుకోవడం వెనుకనున్న రూపశిల్పి డా.యస్వీరంగరాజన్ గారేనని తెలియజేస్తూ వారిని ఈ కార్యక్రమం పూర్వాపరాల గురించి తెలియజేయవలసినదిగా వేదికకు ఆహ్వానించగా శ్రీ రంగరాజన్ నాలుగేళ్ళుగా అకాడమీ ఈ విషయంలో ఎంత పరిశ్రమ చేసినదీ వివరిస్తూ, ప్రతియేటా ఎలా విస్తృతపరచడం జరిగిందో తెలియజేశారు. సభానిర్వహణకై అకాడమి ఉపాధ్యక్షులు డా.పేరాల బాలమురళీకృష్ణ, కార్యదర్శి శ్రీ వి. చంద్రశేఖర్, కోశాధికారి శ్రీ సి.హెచ్. దుర్గాప్రసాద్ మరియు అవార్డు గ్రహీత డా.ఆర్. సూర్యప్రకాశ్ (చెన్నై) వేదికపై ఆసనగ్రహణం చేశాక, కుమారి శిష్టా సంస్కృతి గణపతిపై కీర్తనతో ప్రార్థననందించాక వారంతా "జ్యోతి ప్రదీపనం" గావించారు. అనంతరం అందరికీ మరొక్కమారు ఆహ్వానం పలుకుతూ డా.పేరాల తమసందేశంలో బాలమురళీకృష్ణ గారితో అకాడమికి గల అనుబంధం వివరించగా, తరువాత సన్మాన కార్యక్రమం నిర్వహించారు మూర్తిగారు. ప్రత్యేకాసనం గ్రహించిన అవార్డు గ్రహీత డా. సూర్యప్రకాశ్ ను కుంకుమ చందనాదులతో శ్రీయుతులు భుజంగరావు మరియు దుర్గాప్రసాద్ గారలు గౌరవించగా, శ్రీయుతులు డా.యస్వీ రంగరాజన్ పూలమాలతోను, డా.పేరాల దుశ్శాలువతోను, దుర్గాప్రసాద్ చందనమాలతోను, బి.ఏ.రాజారావు అందమైన జ్ఞాపికతోను, సత్కరించారు. శ్రీ కె.యస్.రామచంద్రన్ తాను రూపొందించిన సన్మానపత్రం వినిపించిన అనంతరం కార్యదర్శి చంద్రశేఖర్ సన్మానపత్రం సన్మానగ్రహీతకు సమర్పించడంతో సన్మాన కార్యక్రమం ముగిసింది.

సన్మానగ్రహీత డా.ఆర్.సూర్యప్రకాశ్ తనస్పందనలో అకాడమికి ధన్యవాదాలు చెబుతూ బాలమురళీకృష్ణ రచనలోనున్న గొప్పదనాన్ని రెండుమూడు కీర్తనలు ఉటంకిస్తూ తెలియజేయడం విశేషం.

తరువాత బాలమురళీకృష్ణ రచనలపై

అకాడమి నిర్వహించిన పోటీలకు శ్రమతీసుకుని న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన డా.మండపాక శారద, విదుషి శ్రీమతి కె.ఉదయలక్ష్మి, మరియు విదుషి శ్రీమతి వి.లలిత చంద్రశేఖర్ గారలను జ్ఞాపిక, ఫలములు మరియు శాలువాలతో అకాడమి సత్కరించింది. పోటీలలో విజేతలకు, అకాడమి పూర్వాధ్యక్షులు డా.యస్వీరంగరాజన్, ఉపాధ్యక్షులు డా.పేరాల బాలమురళీకృష్ణ నగదుబహుమతి, జ్ఞాపిక, ప్రశంసాపత్రములను అందజేశారు. బహుమతులను గెలుచుకున్న 16మందిలో 9మంది ప్రత్యక్షంగా వేదికపై గ్రహించగా, మిగిలిన వారికి అందజేసే బాధ్యత అకాడమి తీసుకుంది. బహుమతి ప్రదాన కార్యక్రమం శ్రీ మంథా జ్వాలాప్రసాద్ గారు ముగించిన అనంతరం, మూర్తిగారు న్యాయనిర్ణేతలకూ, పాల్గొన్న పోటీదారులకు, నగదురూపంలో బహుమతులన్నిటికీ ప్రాయోజకత చేకూర్చిన డా.యస్వీరంగరాజన్, డా.పేరాల బాలమురళీకృష్ణ, శ్రీ అయ్యగారి భుజంగరావు మరియు శ్రీ వి.యస్.యన్.మూర్తి గారలకు, విజేతలను అభినందించిన శ్రీ ఏ.పి.యస్. మూర్తి గారికీ, "పోటీలకు వేదికనొసగిన కార్యదర్శి శ్రీ వి.చంద్రశేఖర్ మరియు అవార్డు స్వీకరించిన డా.సూర్యప్రకాశ్ గారికీ ధన్యవాదాలు సమర్పించి సభను ముగించారు.

సమయానుసారంగా సరిగ్గా 7గం. శ్రీ సూర్యప్రకాశ్ తన గాత్రసంగీతసభను సూర్యవసంత రాగంలో వినాయకస్తుతితో ఆరంభించి, వరుసగా సారంగ రాగంలో "ఎంత భాగ్యము", సర్వశ్రీ రాగంలో "ఉమాసుతం నమామి" (స్వరాక్షరాలతో సాగిన బాలమురళీకృష్ణ రచన), కల్యాణి రాగంలో "నీదుచరణ పంకజములె", శహన రాగంలో బాలమురళీకృష్ణ రచన "కావవే కన్యాకుమారి", కీర్తనలను మంచి రాగాలాపన స్వరకల్పనలతో వినిపించారు. అనంతరం బాలమురళీకృష్ణ సృష్టించిన "లవంగి" రాగంలో "త్రిముఖి" తాళంలో "స్వర లయ రాగ భావ సంగమం – మురళీ గానం" అన్న రాగం–తానం–పల్లవిని ప్రదర్శించి, బేహాగ్ , శ్రోతస్విని రాగాలలో స్వరకల్పనలతో శ్రోతలను మైమరపింప జేశారు సూర్యప్రకాశ్. కాపీ రాగాలాపనతో "నీవల్ల గుణదోషమేమి", జోన్పురి రాగంలో "ఎప్పోవారువా", వెస్టర్న్ నోట్, సింధుభైరవి భజన్ చివరి అంశాలుగా రసికుల మనసులో నిలిచిపోయాయి. శ్రీ పప్పు జ్ఞానదేవ్ వాయులీనంపై తగినవిధంగా మేలైన రాగాలాపనలతో స్వరకల్పనలతో సహకరించగా శ్రీ మంగళగిరి శ్రీధర్ తన సహజసిద్ధమైన మృదు గంభీరనాద మిళితమైన మృదంగవాద్యంతో దీటైన సహకారం అందించారు. ఘటంపై శ్రీ సరస్వతుల హనుమంతరావుగారు మంచి లయవిన్యాసంతో ఉపపక్కవాద్య ధర్మాన్ని అనుసరిస్తూ శ్రోతలను ఆనందపరిచారు. డా.పేరాల సమీక్షతో నాటిసభ విజయవంతంగా మంచి జ్ఞాపకంగా సుసంపన్నమైంది.

**వియెస్సెన్మూర్తి**, విశాఖ మ్యూజిక్ అకాడెమి.

# విశాఖ మ్యూజిక్ అకాడెమి - యువకళాకారుల సంగీతోత్సవాలు

కేవలం లబ్ధప్రతిష్ఠులకే కాకుండా వర్ధిష్ణుకళాకారులకు కూడా, ప్రతిష్ఠాకరమైన తమవేదిక నొసగి యువకళాకారులను ప్రోత్సహించడం లక్ష్యంగా దశాబ్దాల నుండి వారికోసమే, ప్రతియేటా "యువకళాకారుల సంగీతోత్సవాల"ను విశాఖ మ్యూజిక్ అకాడెమి, క్రమం తప్పకుండా నిర్వహిస్తూవస్తోంది. ఈ సంవత్సరం ఈ వేడుకలను స్థానిక కళాభారతి ఆడిటోరియంలో 20-06-25 నుండి 22-06-25 వరకూ మూడురోజులుపాటు విశాఖ మ్యూజిక్ అకాడెమి మరియు "సద్యోజాతం ట్రస్టు" సంయుక్తంగా నిర్వహించాయి.

మొదటిరోజు యథావిధిగా వి.యెస్.యెన్. మూర్తి "సుతుడను నేను" అంటూ వినాయకునిపై స్వయంగా రచించిన చంపకమాల పద్యంతో స్వాగతం పలికాక శుభారంభం కల్పిస్తూ, అకాడమి అధ్యక్షులు శ్రీ కే.వి.రామమూర్తి, ఉపాధ్యక్షులు డా. పేరాల బాలమురళీకృష్ణ, కార్యదర్శి శ్రీ వి. చంద్రశేఖర్, కోశాధికారి శ్రీ సి.హెచ్. దుర్గాప్రసాద్ మరియు సద్యోజాతం ట్రస్టు గౌరవ ట్రస్టీ శ్రీమతి లలిత చంద్రశేఖర్ గారలు జ్యోతి ప్రదీపనం గావించారు. శ్రీ కే.వి.రామమూర్తిగారి సందేశానంతరం ముందుగా కుమారి యాడ్ల కనిష్క గాత్ర సంగీతసభ జరిగింది. వీరికి వాయులీనంపై చి. మోహిత్ శ్రీవ్యాస్ మంగళగిరి, మృదంగంపై చి.దేవినేని సందీప్ సహకారం అందించి సభను రక్తి కట్టించారు. కుమారి కనిష్క కదనకుతూహలం రాగవర్ణంతో ఆరంభించి, నాటరాగంలో "పార్వతీసుతుని", చింతామణి రాగంలో "దేవి బ్రోవ సమయమిదే", సురటి రాగంలో "శ్రీ వేంకట గిరీశం", కీర్తనల అనంతరం కల్యాణి రాగంలో "అమ్మ రావమ్మ" కీర్తనను వినిపించి శ్రోతలను ఆనందపరిచారు. రతిపతిప్రియ రాగంలో "జగజ్జనని శుకపాణి", ముఖ్యాంశంగా తోడి రాగంలో "కద్దనువారికి" కీర్తనలో నెరవు స్వరకల్పనలతో వినిపించి సభను ముగించారు.

రెండవ అర్ధభాగంలో నామతీర్థాల సోదరీమణులు శ్రీమతి లక్ష్మీ ప్రసన్న మరియు కుమారి కృష్ణప్రియ ల వాయులీనవాద్య సభ, శ్రీ బాలాజీ యువరాజ్ మృదంగ సహకారంతో జనరంజకంగా జరిగింది. నాటరాగంలో "స్వామినాథ పరిపాలయ" అంటూ ఆరంభించి, జింగ్లారాగ త్యాగరాజకీర్తన "అనాథుడను గాను" అంటూ వేగవంతమైన కీర్తనతో విజృంభించి, వరాళి రాగాలాపన, "మామవమీనాక్షి" కీర్తన స్వరకల్పనలతో సోదరీమణులు తమసాధనను తెలియజేశారు. తరువాత ప్రేక్షకులను ఆకట్టుకునే వాయులీన అంశం "వెస్ట్రన్ నోట్" వినిపించి ఫరజురాగ తిల్లానతో సభను ముగించారు. మంచి లయవిన్యాసంతో బాలాజీ యువరాజ్ సెబాసులందుకున్నాడు.

రెండవరోజు అనగా 21.06.25 నాటి ప్రథమార్థంలో తిరుపతికి చెందిన కుమారి లక్ష్మి వడలి తన మురళిగానంతో శ్రోతలను ఆహ్లాదపరిచారు. కుమారి కోట గాయత్రి వరేణ్య వాయులీనంపైన, చిరంజీవి సి.హెచ్.చాణక్య చంద్ర మృదంగంపైన

సహకారం అందించగా కుమారి లక్ష్మి గౌరిమనోహరి రాగంలో "గురులేక ఎటువంటి" అంటూ గురువులకు కృతజ్ఞతగా విద్యార్థులకు సూచనవంటి కీర్తనతో మురళీ గానం ఆరంభించి నాసికాభూషణి రాగంలో "మారవైరి", కీర్తన అనంతరం అరుదుగా వినే స్వరరంజని రాగంలో రామనాథపురం శ్రీనివాస అయ్యంగార్ రచన "రఘునాథ నన్ను" అన్న అంశాన్ని మధురంగా మురళిపై పలికించారు కుమారి లక్ష్మి. ముఖ్యాంశంగా వినిపించిన కాంభోజి రాగం కీర్తన "ఓ రంగశాయి", ఈ కళాకారిణికి మంచి భవిష్యత్తు కలదని చాటి చెప్పింది. బాలమురళీకృష్ణ రచన "రాగ తాయమాలిక" తో సభనుముగించడం జరిగింది. కుమారి కోట గాయత్రి వరేణ్య వాయులీనంపై దీటైన సహకారం అందిస్తూ, తన ప్రతిభచూపే వేళ సమయాన్ని సద్వినియోగ పరచుకుంటూ తనజ్ఞానపరిధిని తెలియజేశారు. మృదంగంపై చిరంజీవి చాణక్యచంద్ర ముఖాన మాయని చిరునవ్వుతో మంచిముందుచూపుగల సహకారంతో, అలవోకగా సాగిన లయవిన్యాసంతో, శ్రోతల కరతాళ ధ్వనులను పుష్కలంగా అందుకున్నాడు. రెండవ అర్ధభాగంలో స్వీడన్ నుండి వచ్చిన, శ్రీమతి కొండా సాయితేజోమానస గాత్రసభ, శ్రద్ధగా సాధన చేయగా విద్వత్తు లభించడానికి వృత్తి ఎంతమాత్రం అవరోధం కాదని ఘంటాపథంగా చెప్పినట్లు అనిపించింది. శ్రీ ఎ.వి.కె.ఆదిత్య వాయులీనంపైనా, శ్రీ కార్తిక్ నిష్ఠల మృదంగంపైనా సహకరించగా కానడ రాగ అటతాళ వర్ణంతో ఆరంభించి, షణ్ముఖప్రియరాగంలో "సిద్ధి వినాయకం" కీర్తనను ఆకట్టుకునే స్వరకల్పనతో వినిపించి, జగన్మోహిని రాగంలో "శోభిల్లు సప్తస్వర", ద్విజావంతి రాగంలో "అఖిలాండేశ్వరి" , అంశాలను మనోరంజకంగా వినిపించారు. ముఖ్యాంశంగా ఎన్నుకున్న ఖరహరప్రియ రాగకీర్తన "ప్రక్కల నిలబడి" ప్రేక్షకుల ప్రశంసలనందుకుంది. రాగమాలికగా అన్నమయ్య రచన "ఎంత మాత్రమున", ఖమాస్ రాగ తిల్లానాలతో ముగిసిన మానస గాత్రసంగీతసభ ఆద్యంతం రసవత్తరంగా సాగింది. శ్రీ ఆదిత్య వాయులీన సహకారం, శ్రీ కార్తిక్ మృదంగం సహకారం సభను రక్తికట్టించడానికి దోహదపడ్డాయి.

వేడుకలలో చివరిరోజు అనగా 22.06.25 నాటి ప్రథమార్థంలో శ్రీ లోహితదత్తా నిడమర్తి గానం, కుమారి కోట గాయత్రి వరేణ్య వాయులీన సహకారంతో, శ్రీ జి.చరిత్ మృదంగం సహకారంతో వీనులవిందుగా సాగింది. నాటరాగంలో "స్వామినాథ పరిపాలయ" అంటూ గంభీరమైన గాత్రంతో దీటైన స్వరకల్పనతో మొదలుపెట్టారు దత్తా. తరువాత లతాంగి రాగాలాపనతో నెరవు స్వరకల్పనతో "మరివేరెదిక్కెవ్వరు" అంటూ ప్రతిభను చూపించి, వేగంగా ఖమాస్ రాగంలో "సీతాపతే" కీర్తన వినిపించారు. ముఖ్యాంశంగా విస్తృతమైన ఖరహరప్రియ రాగాలాపనతో గానంచేసిన "రామ నీ సమానమెవరు" కీర్తన తన సంగీత జ్ఞానప్రదర్శనకు నిదర్శనంగా నిలిచింది. సింధుభైరవిరాగంలో భజన్ తో సభను ముగించారు లోహిత్ దత్తా. వాయులీన సహకారంలో కుమారి గాయత్రి, మృదంగ సహకారంలో శ్రీ చరిత్ తమతమ ప్రతిభను సరియైనవేళ చూపిస్తూ మన్ననలనందుకున్నారు. చివరి రోజు రెండవ అర్ధభాగంలో USA నుండి

వచ్చిన కుమారి వైజయంతి పప్పు వీణావాద్యసభ జరిగింది. చిరంజీవి కుమార్ విఘ్నేశ్ సుసరాపు మృదంగ సహకారంతో కాస్త వైవిధ్యం చూపుతూ మధ్యలో గానంచేస్తూ సాగిన ఈ వీణావాద్యసభను కుమారి వైజయంతి త్యాగరాజస్వామి రచించిన శ్రీరాగ పంచరత్నం "ఎందరో మహానుభావులు" తో ఆరంభించడం విశేషం.హంసనాదం రాగాలాపన, "బంటురీతి కొలువు" కీర్తన, వేగంగా పరుగెత్తించిన స్వరకల్పన వైజయంతికి వాద్యంపైగల పట్టును తెలియజేసాయి. ముఖ్యాంశంగా బిలహరి రాగాలాపన, పరిపుష్టి గలిగిన తానం, "పరిదానమిచ్చితే" కీర్తన, స్వరకల్పనలు కళాకారిణి సాధనతో మంచి భవిష్యత్తు గలదని నిరూపించాయి. మధ్యలో ఆమె తాతగారికి ఇష్టమైనదని కల్యాణి రాగంలో "గణనాయకం శుభదాయకం" అన్న కీర్తనను పాడడంకూడా జరిగింది. కుమార్ విఘ్నేశ్ మృదంగ సహకారం అటు వాద్యానికీ యిటు గాత్రానికీ కూడా ఉభయతారకంగా సాగింది. మృదంగంపై గురువుల శిక్షణకు సంపూర్ణన్యాయం చేశాడనే చెప్పాలి. ఈ వీణావాద్యసభతో విశాఖ మ్యూజిక్ అకాడెమి నిర్వహించిన మూడురోజుల యువకళాకారుల సంగీతోత్సవాలు ఘనంగా ముగిశాయి. మూడురోజులు జరిగిన ఆరుసభలపై ప్రతిరోజూ చివరిలో డా.పేరాల బాలమురళీకృష్ణ గారి సమీక్షలు కళాకారులకు ప్రోత్సాహకరంగా సాగాయి. పాల్గొన్న కళాకారులకు, సహకరించిన "సద్యోజాతం" నిర్వాహకులకు, శ్రమించి ఏర్పాట్లు చూసుకున్న కార్యవర్గ సభ్యులకు పేరాలవారి ధన్యవాదాలతో వేడుకలకు తెరపడింది.

**వియస్సెన్మూర్తి,** విశాఖ మ్యూజిక్ అకాడెమి.

**విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ విశాఖ.**
**హరికథా మహోత్సవాలలో కథాగానం చేసిన శ్రీమతి కాళ్ళ నిర్మల భాగవతారిణి,**
**శ్రీ జేజి నారాయణ భాగవతార్. శ్రీమతి నేమాని నాగలక్ష్మి భాగవతారిణి**







## శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం, గుంటూరు.




ఆధ్వర్యంలో తేది 06.09.2025 న వారణాసి శ్రీకృష్ణరాఘవ వైలన్ సోలో కచేరి జరిగింది. సి.హెచ్. సూర్య, గుంటూరు, మృదంగంపై, ఏ.కౌండిన్య ఘటంపై సహకరించారు. వర్ధిష్ణు కళాకారుల ప్రోత్సాహంగా ఈ కచేరి ఏర్పాటు చేశారు. నవరాగమాలిక వర్ణంతో ప్రారంభించి, శ్రీనారద గురుగుహో, మాయామాలవగౌళ, మరివేరే– ఆనంద భైరవి, మోహనకళ్యాణిలో విద్వాన్ కుమరేశ్ రచన, మీనాక్షి మేముదం, పూర్వికళ్యాణి (ప్రధానాంశం) నళినకాంతి లో కుమరేశ్ ప్రత్యేకరచన మొదలైనవి వినిపించారు.

## స్వర్గీయ కె.వి.యస్. ఆంజనేయ మూర్తి సంస్మరణ సభ



శ్రీ KVS ఆంజనేయ మూర్తి గారు. ఈ పేరు కాకినాడ పట్టణంలో అనేక మందికి సుపరిచితమైనదే. ఒక మనిషి నిరంతర కృషితో, విలువలను పోషిస్తూ సమాజహితానికి తనదైన మార్గంలో రాజీలేని పోరాటం సలిపితే ఒక మహా మనిషిగా రూపుదిద్దుకుంటాడు అనే దానికి నిలువెత్తు సాక్ష్యం శ్రీ ఆంజనేయ మూర్తి గారు. ఒక సాధారణ ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్ గా జీవితాన్ని ప్రారంభించి ఏడుగురు అన్నదమ్ములలో పెద్దన్నగా ఉండి, కుటుంబాన్ని తన కష్టంతో నిలిపి, బాధ్యతా వహించడమే కాకుండా సామాజిక సేవలో అలుపెరుగకుండా పరిశ్రమించారు. కాకినాడలో TAXATION ప్రాక్టీసు చేసే వాళ్ళలో అగ్ర గణ్యుడిగా ఉంటూ పట్టణం లోని ప్రముఖులందరికీ వ్యాపార సలహాదారు కావడమే కాకుండా రోటరీ వంటి అంతర్జాతీయ సేవా సంస్థలో చేరి ఆ సంస్థలో క్లబ్ అధ్యక్షుడు మొదలుగొని డిస్ట్రిక్ట్ గవర్నర్ కావడమే కాకుండా, రోటరీ అంతర్జాతీయ సంస్థ ఇచ్చిన అనేక బాధ్యతలని ఆయన ఒంటి చేత్తో సగర్వంగా నిర్వర్తించారు.

కాకినాడ పట్టణం లోని కాస్మోపాలిటన్

క్లబ్ గానీ, లిటరరీ అసోసియేషన్ (టౌన్ హాల్) గానీ, మెసానిక్ లాడ్జి గానీ, తూర్పుగోదావరి జిల్లా అసోసియేషన్ గానీ, సంస్థ ఏదైనప్పటికీ దానికి కార్యదర్శిగా, ఆపైన అధ్యక్షుడిగా విధులు నిర్వర్తించడం ఆంజనేయ మూర్తి గారికి పరిపాటి. కాకినాడ లోని మొట్టమొదటి వృద్ధాశ్రమం ఆశ్రమ శ్రావణ, సంగీత సాహిత్య నాటక కళలను పెంచి పోషించే 120 సంవత్సరాల పైబడిన కళా సంస్థ సరస్వతీ గానసభ అధ్యక్షుడిగా, తూర్పుగోదావరి జిల్లా అసోసియేషన్ కు అధ్యక్షుడిగా ఆయన చనిపోయే వరకు కొనసాగారు. వాటి నిర్వహణలో అత్యంత సామర్థ్యాన్ని ఆయన ప్రదర్శించగలిగారు.

అటువంటి అత్యున్నత స్థాయి వ్యక్తి మరణం నిజంగా వారి కుటుంబానికే కాక కాకినాడ పట్టణానికి, సమాజానికి కలిగిన విఘాతం. ఈ లోటు పూడ్చలేనిది. వారి స్మృతికి నివాళులు అర్పిస్తూ సరస్వతీ గానసభ ఈ రోజు అనగా ది. 30-07-2025 తేదీన లక్కరాజు సత్యనారాయణ్ (టిక్కు) గారి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో సరస్వతీ గానసభ కార్యవర్గ సభ్యులు శ్రీమతి పెద్దాడ సూర్య కుమారి, పేపకాయల రామకృష్ణ, కొమ్మిరెడ్డి నానాజీ, చెరుకువాడ సత్యనారాయణ ప్రభుతులు మరియు అనేక మంది ఇతర సభ్యులు పాల్గొని ఆంజనేయ మూర్తి గారికి నివాళులు అర్పించారు.

**పేపకాయల రామకృష్ణ,** సెక్రటరీ,

# సంస్మరణ



**సరస్వతీ గానసభ , కాకినాడ అధ్యక్షులు, అనేక సేవా సంస్థ లలో కీలకమైన బాధ్యతాయుతమైన పదవులు నిర్వహిస్తూ తనదైన శైలిలో పట్టువిడుపుల నైపుణ్యంతో ఆయా సంస్థల పురోభివృద్ధికి అపారమైన సేవలందించిన శ్రీ కె.వి.ఎస్.ఆంజనేయమూర్తి మహోదయులు ది.27.7.2025 ఆదివారం రాత్రి పరమపదం చేరారు.**

**వారి సేవలు నిరుపమానం. గానకళ వారికి నివాళులర్పిస్తున్నది**

# శ్రీరామ సమాజం, కాకినాడ
## వారి131వ వార్షిక గణపతి సంగీతహరికథానాటక మహోత్సవాలు

కాకినాడ సూర్య కళామందిరంలో ఆగస్ట్ 27 నుండి ప్రారంభమై సెప్టెంబరు 4వ తేది దాక తొమ్మిది రోజులు కళాకారుల ప్రజ్ఞాపాటవాలకు నిలువుటద్దంలా సాగాయి. ప్రారంభ కచేరీ పెద్దల జ్యోతిప్రజ్వలన తో ప్రారంభంకాగా ఈ మధ్యకాలంలో ఆకాశవాణి వారి 'ఏ' గ్రేడు పొందిన విదుషి శ్రీమతి జి.అరుణ గాత్ర సంగీత సభ చురుకుగా సాగింది.శ్రీ హెచ్. రామచరణ్, శ్రీ ఎమ్.ఏడుకొండలు వైలన్, మృదంగ సహకారాలను చక్కగా అందించారు. సారంగ వర్ణం తో కచేరి సొగసుగా ప్రారంభించి, గంగణపతే –హంసధ్వని – ముత్తయ్య భాగవతార్; రామా ఇక నన్ను బ్రోవరాదా – శహన – పట్నం సుబ్రమణ్యయ్యర్; గౌరీ సుకుమారి – వసంత – శ్రీ ఎన్.సి.హెచ్.కృష్ణమాచార్యులరచన;

శరశరసమరై – కుంతలవరాళి – త్యాగరాజు; సొగసుగా – శ్రీరంజని – త్యాగరాజు; "మాకేలరా విచారము" రవిచంద్రికలో; త్యాగరాజకృతి "ఏ తావునరా" – కల్యాణిరాగ అంశం ప్రధానంగా విశేషంగా వినిపించి గోవర్ధన గిరిధర – తరంగం అంశాలతో ముగించారు.

ప్రఖ్యాత గాయనీమణి విదుషి శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి గారి శిష్యులైన శ్రీమతులు ఉమాముకుంద్, నవిత గారలు వర్ధిష్ణు కళాకారుల ప్రోత్సాహ కార్యక్రమం లోసాయంకాలం 5.30గం॥కు గానంచేయగా శ్రీ ముకుంద ప్రవీణ్ వాయులీనంపైన, శ్రీ అనిపిండి అనిల్ కుమార్ మృదంగంపైన తగురీతిన సహకారం అందించి మెప్పు పొందారు.



జ్యోతి ప్రజ్వలన అనంతరం సమాజ అధ్యక్షులు విద్వాన్ శ్రీ ఆకొండి శ్రీనివాసరాజారావు తమ ముందు మాటలో సమాజ కార్యక్రమాలను వివరిస్తూ విజ్ఞులైన అందరి సహకారం కోరారు. రెండవ రోజు కార్యక్రమంలో సాయంతనం 6.30గం॥కు॥విద్వాన్ నిరంజన్ దిండోడి(చెన్నై) గాత్రసంగీత సభ ఆద్యంతం రక్తిగా సాగి సభికులను ఆకర్షించింది.శ్రీ పప్పు జ్ఞానదేవ్, శ్రీ పుత్తూర్ నిక్షిత్ సహకారాలు దీటుగా సాగాయి.వారి కచేరీలో శ్రీరామ సమాజాన్ని తమ శిష్యుడు కాకినాడ కృష్ణయ్యర్ తో కలిసి సందర్శించినపుడు సమాజ భవనంలో రాముని ఎదుట పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్ గానం చేశారని చెప్పబడుతున్న(విద్వాన్ కె.వి.ఎస్.ఎమ్.గీర్వాణీరావు తమ గ్రంథాలలో ఉటంకించారు) కీర్తనలలో ఒకటైన 'అభిమానమెన్నడు కల్గు రామ' – బేగడ – పట్నం సుబ్రహ్మణ్యయ్యర్ – ఆదితాళం లో ఆలపించి పాత రోజులు గుర్తుకు తెచ్చారు. పూర్వి కల్యాణి – (ఉప ప్రధానాంశం) నిన్ను వినగా మరి దిక్కెవరున్నారు – శ్యామశాస్త్రి – మిశ్రచాపు; పట్టివిడువరాదు – మంజరి – త్యాగరాజు; కాంభోజి (ప్రధానాంశం)

– ఓ రంగ సాయి – త్యాగరాజు; ఎంత మాత్రమున – అన్నమాచార్య – రాగ మాలిక జగదోద్ధారణ – పురందర దాసు – కాపి ; థిల్లానా రామచంద్రాయ జనకరాజజా మనోహరాయ – రామదాసు (మంగళం) ముగించారు.

మూడవ రోజు కార్యక్రమంలో 29.8.25న సాయంకాలం "వాచస్పతి" శ్రీ ముప్పవరపు సింహాచలశాస్త్రి భాగవతార్ "భక్తపోతన" హరికథ విశేషమైన కథా సంవిధానంతో సాగింది. అనేక మైన సామాజిక అంశాలను స్పృశిస్తూ సామాజిక మార్పుకు దోహదపడేలా కథా సంవిధానాన్ని మలచారు.

శ్రీ జ్ఞానదేవ్, శ్రీ అనిల కుమారు వైలన్, మృదంగ సహకారం అందించారు. విశేషంగా శ్రోతలు విచ్చేశారు.

30.8.25 న మొదటగా విదుషి శ్రీమతి పుష్పా రామ్మోహనరావు గారి శిష్యురాలు కుమారి రావుల దేవీశ్రీప్రియ(ఇంజనీరింగు విద్యార్థి) వీణావాదన కచేరి వర్ధిష్ణు కళాకారుల విభాగంలో ప్రతిభావంతంగా సాగింది.




ప్రఖ్యాత వీణ విద్వాంసులు శ్రీ నగేశ్ బాబు ఆమె వాయిద్యపు మెళకువుల గూర్చి ప్రస్తావిస్తూ సమాజం తరపున సత్కరించారు.

అనంతరం సాయంకాలం 6.30కు శ్రీకొమాండూరివెంకటకృష్ణ–తిరుపతిమొదటిసారిగా కాకినాడ లో గాత్రసంగీత సభ నిర్వహించారు ప్రతిభావంతంగా. వైలన్ విద్వాంసులుగా పరిణితి చెందిన వారి అనుభవం గాత్ర సభలో ప్రస్ఫుటమైంది. శ్రీ జ్ఞానదేవ్ వైలన్ పై శ్రీ కోటిపల్లి రమేశ్ మృదంగంపై రక్తి కి దోహదం చేశారు.

సారంగ వర్ణం అనంతరం వందే వందే–అభోగి–ఆకొండి శ్రీనివాస రాజారావు రచన, శోభిల్లు సప్తస్వర–జగన్మోహిని–త్యాగరాజు శాంతము లేక –సామ–త్యాగరాజు; మరివేరె దిక్కెవరయ్య–షణ్ముఖప్రియ–పట్నం సుబ్రహ్మణ్యయ్యర్; భోగీంద్ర శాయినం– కుంతల వరాళి– స్వాతి తిరునాళ్; ఎందుకు పెద్దల(ప్రధానాంశం)– శంకరాభరణం–త్యాగరాజు; ఎదుటనున్నాడు వీడే–అన్నమయ్య; తిల్లానాతో ముగించారు. శంకరాభరణం లో విశేషమైన మనోధర్మ ప్రదర్శన కనిపించింది.

31.8.25 ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు విద్వాన్ శ్రీ ఆకొండి శ్రీనివాసరాజారావు రచనలపై సంగీత పోటీలు నిర్వహింపబడ్డాయి. విజయవాడకు చెందిన విద్వాంసులు శ్రీ వేమూరి విశ్వనాధం, కాకినాడ కుచెందిన వైణికులు శ్రీ ద్విభాష్యం నగేశ్ బాబు న్యాయనిర్ణేతలు గా వ్యవహరించి సమ న్యాయం చేశారు. ఇందు జూనియర్ విభాగంలో యడవల్లి సంతోష్తమన్ ప్రధమ, కె.శ్రీప్రజ్ఞ – ద్వితీయ, ఎమ్.రమ్యశ్రీ – తృతీయ స్థానాలు, సీనియర్ విభాగంలో ఎమ్.జోషిక, వై.కనిష్క, ఎమ్.సాయిశృతి ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందగా కె.భార్గవ్ కు కన్సోలేషన్ బహుమతి అందుకొన్నాడు. రాష్ట్రం నలుమూలలనుండి పోటీదారులువచ్చారు.

విజేతలకు నగదు, ప్రశంసాపత్రం, మెమెంటో శ్రీ రాజారావు రచించిన వాగ్గేయకారుల గ్రంథాలు బహుమతులుగా రాజారావుగారి చేతుల మీదుగా అందుకొన్నారు.



అనంతరం సాయంకాలం 6.30 కు విజయవాడ కు చెందిన శ్రీ సాయిబాబ నాటక సమాజం నిర్వహణలో "జయహో" ఛత్రపతి శివాజి మహరాజ్ నాటకం ఆధునిక హంగులతో, అరవైమంది కళాకారులతో చక్కని సంపుటీకరణతో అద్భుతంగా ప్రదర్శితమైంది.

దర్శకులు డా.పి.వి.ఎన్.కృష్ణ 46 సంవత్సరాలుగా నాటకరంగంలో విశేషానుభవ శీలి, మీదు మిక్కిలి 14 నంది అవార్డులను అందుకొన్న నటకిరీటి. చక్కని క్రమశిక్షణ కు ఈ బృందం ఉదాహరణ గా నిలిచింది. బాలలు, బాలికలు, ఉద్యోగ వ్యవస్థలో వున్న యువతులు, విశ్రాంత ఉద్యోగులు ఇలా అనేక రంగాల వారు, సాంకేతిక నిపుణులు మమేకమై నాటకాన్ని ఆధునిక సినిమా కన్న మిన్నగా తీర్చిదిద్ది సమర్పించారు. క్రిక్కిరిసిన ప్రేక్షకులు సూర్యకళామందిరం చాలక నిల్చుని చూసి మరీ మురిసి పోయారు. పాత్రధారులందరూ ప్రశంసనీయులే!

రచన, దర్శకత్వ బాధ్యులైన నందుల కృష్ణగారు (వారందుకొన్న నంది అవార్డుల సంఖ్యకు) సమర్ధ రామదాసు పాత్రలో ఒక ప్రత్యేకతను , సమర్థతను చూపారనడం అతిశయోక్తి కాదు. వారి కుమారులు పి.సాయిశంకర్ శివాజీగా చక్కగా కుదిరారు.అఫ్జల్ ఖాన్ పాత్రధారి అనంత్ శ్రీచరణ్. అలాగే మిగిలిన పాత్రధారులందరూ పాత్రోచిత సంభాషణలతో, ఆహార్యంతో, దూరశ్రవణ యంత్రాల సమర్ధ వినియోగంతో ప్రేక్షకుల కరతాళ ధ్వనులను పదే పదే అందుకొన్నారు. దర్శకులు శ్రీ కృష్ణ దాదాపు ఐదువందల మంది కళాకారులను తయారు చేశారంటే ఎంతటి సేవలందిస్తున్నారో అర్ధమవుతుంది.వారి శ్రీమతి సహకారం కూడా నిరుపమానం. వారు సంస్కార భారతి రాష్ట్ర శాఖకు అధ్యక్షులు కూడా. వారి ఈ ప్రయత్నంలో ఎక్కడ ప్రదర్శన జరిగినా శ్రీ చలసాని బలరామయ్యగారు ఆర్థిక అండదండలందించి సంస్థలను ప్రోత్సహిస్తున్నారు. వారికి సమాజంతరపున ధన్యవాదాలు అందించారు సభ సభ్యులు.

1.9.25 న చెన్నై నివాసులు యువ యుగళగాన కళాకారిణులు కుమారీలు శ్రియ శ్రీనివాస్ , శ్రీజ శ్రీనివాస్ గాత్ర యుగళం చురుకుగా సాగింది. విశాఖ కు చెందిన ఈ సోదరీ మణులు అనేక ప్రాంతాల సభలలో పాల్గొన్నవారుకావడం విశేషం. శ్రీ సరస్వతుల పార్థివ, శ్రీ తాడూరి వెంకట కృష్ణవంశి సహకారం అభినందించ తగ్గది. శ్రీజ, శ్రియ కరి కలభ ముఖం – సావేరి – రూపకం – ముత్తుస్వామి రచన తో ఆరంభించి కృప జూచుటకు వేళరా రామ – ఛాయా తరంగిణి – ఆది – త్యాగరాజు; భజన సేయ రాదా – ధర్మవతి, – రూపకం – మైసూర్ వాసుదేవాచారి; సరస సామ దాన – కాపీ నారాయణి – ఆది – త్యాగరాజు, జనని నిన్ను వినా దిక్కెవరమ్మా – రీతి గౌళ – మిశ్రచాపు – సుబ్బారాయశాస్త్రి ('తామసము సేయకనే బ్రోవుము' వద్ద విశేషమైన

స్వరవిన్యాసం), 'వరాళి' ప్రధానాంశంగా – రాగం, తానం, పల్లవి (రాగమాలిక) అన్నమాచార్య; థిల్లానా అంశాలతో తమ ప్రతిభను చాటుకొన్నారు. అనుభవం తో వారు సమీప భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరన్న నమ్మకాన్ని కలిగించారు. చెన్నైలో నివాసముంటూ తమ కుమార్తెల సంగీతాభివృద్ధికి తండ్రి శ్రీ శ్రీనివాస్ పాటుపడుతున్నారు.

2.9.25న శ్రీమతి సుచిత్ర బాల సుబ్రహ్మణ్యం– చెన్నై గాత్ర సంగీత సభ ఊపిరి తీసుకోలేనంత వేగంగా చకచకా పరుగులు పెట్టింది. శ్రీ మావుడూరి సత్యనారాయణశర్మ, శ్రీ కె.సద్గురు చరణ్ సహకారాలు ఆ వేగానికి, శ్రుతికి నిలబడి రక్తి కట్టించాయి.

శ్రీమతి సుచిత్ర బాలసుబ్రహ్మణ్యం వసంతరాగ వర్ణం – నిన్ను కోరి – ఆది; జయ జయ జానకీ కాంత – నాట – ఖండ చాపు – పురందర దాస; దేవ దేవ కలయామితే – మాయామాళవగౌళ– రూపకం – స్వాతి తిరుణాల్ (విశేషమైన నెరవు, స్వరకల్పన) రామ భద్ర రా! రా! శ్రీ రామచంద్ర రా రా – ఆనంద భైరవి – ఆది –భద్రాచల రామదాసు; హిమగిరి తనయే – శుద్ధ ధన్యాసి – ఆది – ముత్తయ్య భాగవతార్ ఏ తావున రా! నిలకడ నీకు – కల్యాణి – ఆది – త్యాగరాజు ('శ్రీకరుడగు త్యాగరాజార్చిత' వద్ద విశేషమైన నెరవు, స్వర కల్పన); గంధము పుయ్యరుగా – పున్నాగవరాళి – ఆది – త్యాగరాజు; మాధవా కేశవా మధుసూదనా – అన్నమాచార్య; థిల్లానా – హంసానంది రాగం(వారి గురువులు శ్రీ శ్రీమూష్ణం రాజారావు రచన) వినిపించారు.

3.9.25న కుమారి విష్ణుభట్ల శివాని వయొలిన్ సోలో కచేరి మొదటిసారిగా కాకినాడ లో జరిగింది. భైరవి – ఆట తాళ వర్ణం తో శుభారంభం చేసి, గం గణపతే – హంసధ్వని – ఆది – తిశ్రగతి – ముత్తయ్య భాగవతార్ రచన; మరుగేలరా – జయంతశ్రీ – ఆది – త్యాగరాజు; జ్ఞానమొసగరాదా – పూర్వీ కల్యాణి – రూపక – త్యాగరాజు; పలుకే బంగారమాయేనా – ఆనంద భైరవి – ఆది – రామదాసు మనవి ఆలకింపరాదటే – నళినకాంతి – ఆది – త్యాగరాజు వర నారద నారాయణ – విజయశ్రీ – ఆది – త్యాగరాజు ; పరమాత్ముడు – వాగధీశ్వరి – ఆది – త్యాగరాజు (ప్రధానాంశం) ఎంత మాత్రము – అన్నమాచార్య థిల్లానా – సింధుభైరవి లో వినిపించారు. సహకార వాద్య కళాకారిణిగా ప్రఖ్యాత మైన కుమారి శివాని సోలో విద్వాంసురాలిగా మొదటిసారి కాకినాడ శ్రోతలకు పరిచయం అయ్యారు. మరింత గా అవకాశాలు లభించాలని కోరుకోవచ్చును.

4.9.25 న సప్త వాద్య సమ్మేళనం విద్వాంసులు సర్వశ్రీ విష్ణుభట్ల శ్రీరామచంద్రమూర్తి–కాకినాడ– వైలన్ పై;భైరవభట్ల సుబ్రహ్మణ్య శర్మ –పెనుగుదురు– వేణువుపై,కొక్కొండ సూర్య సుబ్రహ్మణ్యం–రాజమండ్రి –వీణపై;బందరు వీరబాబు–క్లారినెట్ పై పాల్గొనగా శ్రీ కోటిపల్లి సూరిబాబు–కపిలేశ్వరపురం–మృదంగం పై, శ్రీ అనిల కుమార్–కాకినాడ–ఘటంపై, శ్రీ తెలుగు పవన్ కుమార్ కంజర పై సహకరించారు. ఈ కార్యక్రమంలో నవరాగ మాలికా వర్ణం; వాతాపి గణపతిం–హంసధ్వని–ఆది–ముత్తుస్వామి దీక్షితర్ కృతి; బ్రోవ భారమా – బహుదారి–ఆది– త్యాగరాజు అంశం; పరిదాన మిచ్చితే – బిలహరి–ఖండచాపు– పట్నం సుబ్రహ్మణ్యయ్యర్; సీతమ్మ మా యమ్మ– వసంత – రూపక – త్యాగరాజు మరి వేరే గతి మాకు – ఆనంద భైరవి– మిశ్ర చాపు– శ్యామశాస్త్రి;

వాసుదేవయని–కల్యాణి–ఆది– త్యాగరాజు; రాగం –తానం –పల్లవి – మధ్యమావతి లోచోటుచేసుకోగా చివరలో కొండలపై నెలకొన్న – అన్నమాచార్య ;భాగ్యద లక్ష్మీ బారమ్మా – పురందర దాసు; మానస సంచరరే – సదాశివ బ్రహ్మేంద్ర; వెంకటాచల నిలయం – పురందరదాసు అంశాలు అలరించాయి. పాఠాంతరాలు వేరైనా సంపుటీకరణ బాగున్నది.

ఈ కార్యక్రమానికి ముందుగా విదుషి శ్రీమతి చావలి సూర్యకుమారి నేతృత్వంలో వారి శిష్యబృందం –శ్రీమతులు టి.పద్మావతి, లత, పరిమళ, మహాలక్ష్మి, ఆనంది, వైష్ణవి, ప్రశాంతి, లలిత, వెంకటలక్ష్మి, సాత్విక్, పర్ణిక, మేఘన, మోహన గానంచేయగా; అనంతరం విదుషి శ్రీమతి పుష్పారామమోహనరావు నేతృత్వంలో వారి శిష్యబృందం శ్రీమతులు సుభద్ర, భవాని, సీతామహాలక్ష్మి, సుధా అనంత్, షర్మిల, కృప, కుమారీలు శ్రీప్రియ, కీర్తన, శర్వాణి మొదటికార్యక్రమంలో గానం చేశారు. శ్రీ కొక్కొండ సూర్య సుబ్రహ్మణ్యం – వైలన్నె, శ్రీ అనిల్– మృదంగంపై సహకరించారు. ఈ కార్యక్రమ ఏర్పాటు బాధ్యత వహించి సహాయకార్యదర్శిని విదుషి శ్రీమతి చావలి సూర్యకుమారి విజయవంతంగా నడిపారు. సంగీత కార్యక్రమాలన్నింటికి చివర వీణ విద్వాంసులు శ్రీ ద్విభాష్యం నగేష్ బాబు చక్కని తమ పరిపుష్టమైన విశ్లేషణ అందించి ప్రశంసలు పొందారు. తొమ్మిది రోజులపాటు నిర్విఘ్నంగా, వర్షాటంకం లేకుండా కార్యక్రమాలు జరిపించినందుకు శ్రీ నల్లమిల్లి మణిబాబు, (ట్రెజరర్) భగవంతునికి సభా ముఖంగా కృతజ్ఞత తెలిపారు. కార్యదర్శి, ట్రస్టీ మునుగంటి వెంకటరావు కళాకారులను పరిచయం చేయగా, కార్యక్రమాలకు సౌజన్యం అందించిన ఉదారులైన దాతలు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో ప్రతిరోజూ పాల్గొన్నారు. ఎమ్వీవిజిరాజు కళాకారుల వసతి సౌకర్యాలను చూడగా ఎన్.మణిబాబు శ్రీరామ సమాజం వారు ప్రతి సంవత్సరం సమాజానికి పంట భూమిని దానంచేసిన కీ.శే. మునుగంటి సుభద్రమ్మ గారి పేరున చేసిన ప్రసాద వితరణకు ఏర్పాటు చూసుకొన్నారు. వారి శ్రీమతి. సూర్యరత్నం.. పెద్ద వయస్సును లెక్క చేయక ప్రసాదవితరణ లో సహకరించారు.

కమిటీ సభ్యులు సూర్యకళామందిరం అధినేతలు సరస్వతీ గానసభ వారికి, పాత్రికేయులకు, టీ.వి మాధ్యమం ద్వారా సహకరించిన వారికి సభాముఖంగా ధన్య వాదాలు తెలిపారు.






# విశాఖ మ్యూజికల్ & డాన్స్ అకాడమీ కళాభారతి
## 24వ వార్షిక జాతీయ పురస్కార సభ, ఆరు రోజుల సంగీత, నృత్య, నాటక ఉత్సవాలు



విశాఖ మ్యూజిక అకాడమీ కళాభారతి 24వ వార్షిక జాతీయ పురస్కార సభ, ఆరు రోజుల సంగీత, నృత్య, నాటక ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

ఈరోజు ముఖ్యఅతిథి జస్టిస్ శ్రీ డి. వి.ఎస్. ఎస్. సోమయాజులు, ఆత్మీయ అతిథి ఆర్ కె మిషన్ వైజాగ్ కార్యదర్శి మహారాజ్, VMDA అధ్యక్షులు శ్రీ M. S. N. రాజు, కార్యదర్శి శ్రీరామదాస డాక్టర్ రాంబాబు నేటి పురస్కార గ్రహీత శ్రీ ద్వారం దుర్గాప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి సుభారంభం చేశారు.

ద్వారం త్యాగరాజు ఆధ్వర్యంలో శ్రీద్వారం అకాడమీ విద్యార్థులు వందేమాతరం ప్రార్ధన గీతంతో ప్రారంభం అయ్యింది.

తదుపరి అధ్యక్షులు MSN రాజు తొలిపలుకులు పలుకుతూ కళాభారతి నిస్వార్ధంగా గత 39 సంవత్సరాలుగా అన్ని కళలని ఆదరించి పోషిస్తూ వస్తున్నదని ఇప్పుడు ఈ నెల 23 నుంచి 28 వరకు ఆరు రోజులు పాటు ఉత్సవాలు నిర్వహించబోతున్నామని ఈరోజు ప్రముఖ వైలన్ విద్వాంసులు శ్రీ ద్వారం దుర్గాప్రసాద్ రావు గారికి "నాద విద్యా భారతి" బిరుదు ప్రదానం చేయడం చాలా ఆనందంగా ఉందని, ఈ ఆరు రోజులు కార్యక్రమానికి ప్రేక్షకులు అధికంగా విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా కోరారు.

ఆత్మీయ అతిధి ఆర్కే మిషన్ కార్యదర్శి మహారాజ్ మాట్లాడుతూ ప్రస్తుతం అందరూ మన సంస్కారాన్ని, సభ్యతను, సాంప్రదాయాలను మరిచిపోతున్నారని, భావితరాలకు చెప్పాల్సిన ఆవశ్యకత ఎంతో ఉన్నదని ఆ బాధ్యత కళాభారతి నిర్వహిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని కొనియాడారు.

తర్వాత నేటి పురస్కార గ్రహీత వారి సతీమణి ఇద్దర్నీ ప్రత్యేక ఆసనాలపై కూర్చుండబెట్టి డాక్టర్ పేరాల బాలమురళీకృష్ణ అద్భుతంగా రాసిన ప్రశంసా పత్రాన్ని ఆయనే చదివి వినిపించి అందరి హర్షధ్వానాలను అందుకున్నారు.

తర్వాత విశిష్ట అతిథి సన్మాన గ్రహీతను దుస్సాలువ & పూల మాలతో సత్కరించారు.

శ్రీ పైడా కృష్ణ ప్రసాద్ దంపతులు నేటి పురస్కార గ్రహీత కు సతీమణికి నూతన వస్త్రాలు సాంప్రదాయబద్ధంగా బొట్టు పెట్టి అందజేశారు.







తర్వాత కళాభారతి అధ్యక్షులు శ్రీ ఎంఎస్ఎన్ రాజు కార్యదర్శి డాక్టర్ రాంబాబు లక్ష రూపాయలు నగదు బహుమతి చెక్కును, పురస్కారంలో భాగంగా కిరీటాన్ని, ఫలాలను అందజేశారు.

తర్వాత గత 24 సంవత్సరాలుగా స్వర్ణ కమలాన్ని స్పాన్సర్ చేస్తున్న వైభవ్ జువెలర్స్ అధినేత్రి శ్రీమతి మల్లికా మనోజ్ ఈ సంవత్సరం కూడా స్వర్ణకమలాన్ని ముఖ్య అతిది శ్రీ జస్టిస్ సోమయాజులు గారికి అందజేయగా సన్మాన గ్రహీతకు స్వర్ణకమలాన్ని అందజేశారు. వెంటనే "నాద విద్యా భారతి" బిరుదు పురస్కారాన్ని కూడా అందజేశారు.

తర్వాత అనేక సభల నిర్వాహకులు,, వందలాదిమంది కళాకారులు, శ్రోతలు "నాదవిద్యాభారతి" శ్రీ దారం దుర్గాప్రసాదరావు గారిని సన్మానించారు.

సన్మాన గ్రహీత దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఆయన స్పందనలో ఈ పురస్కారానికి, బిరుదులుకి నేను మొదటినుంచి చాలా దూరమని, DR. గుమ్ములూరి రాంబాబు అడగగా కాదనలేక నన్ను ఒప్పుకునేటట్టుగా చేశారన్నారు.

ఇంత ఘనంగా చేసిన పురస్కారం నేను







జన్మలో మర్చిపోనని ఇంత మంది అభిమానుల మధ్య జరగడం అది కళలకు నిలయమైన కళాభారతిలో జస్టిస్ సోమయాజులు, స్వామీజీ చేతుల మీదుగా అధ్యక్ష కార్యదర్శులు చేతుల మీదుగా ఈ పురస్కారం జరగడం చాలా ఆనందదాయకంగా ఉందని అన్నారు.

ఒప్పుకొని ఉండకపోయింటే ఇంత మంచి సత్కారాన్ని, అభిమానాన్ని కోల్పోయి ఉండేవాడినని అన్నారు. హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేసేరు.

తర్వాత జరిగిన వైయోలిన్ కచేరీ, "సంగీత సుధా నిధి", "సంగీత సమ్రాట్' విద్వాన్ శ్రీ ద్వారం సత్యనారాయణ రావు కచేరి శ్రీ శ్యామ్ నీలాద్రి రావు సహకారం అందించగా, 'సంగీత



కళాభారతి' "మృదంగరత్న" డాక్టర్ వంకాయల వెంకటరమణమూర్తి గారు మృదంగంపై, అలాగే ఘటంపై "ఘట వాద్యరత్న" విద్వాన్ శ్రీ హనుమంతరావు సహకరించి కచేరిస్థాయిని ఎన్నో రేట్లు పెంచారు.

కార్యదర్శి డాక్టర్ రాంబాబు వందన సమర్పణ చెబుతూ సోమయాజులు గారు ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా వచ్చి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చక్కటి సందేశాన్ని అందించి, అలాగే విశిష్ట అతిథి రామకృష్ణ మిషన్ స్వామీజీ వారిద్దరూ కేతుల మీదుగా బిరుదు ప్రధాన మహోత్సవం విజయవంతం చేసినందుకు వారికి, స్పాన్సర్స్ నీ, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి, అధికంగా విచ్చేసిన ప్రేక్షకులకు ధన్యవాదములు తెలియజేసేరు.

## సరస్వతీ గానసభ, కాకినాడ వారి 122వ దసరా సంగీత నృత్యోత్సవాలు

సరస్వతీ గానసభ, కాకినాడ వారి 122వ దసరా సంగీత నృత్యోత్సవాలలో మొదటి విడత నాలుగు కార్యక్రమాలు జరిగాయి.

మొదటి రోజు చిన్నారి గంగా శంకరన్ వైలన్ కచేరి నిండు శ్రోతలతో నిర్వాహకుల గుండె నింపింది. దైవదత్తమైన ప్రతిభ ఆమెకు వరం. భవిష్యత్తులో మరింత ప్రతిభా పాటవాలను చూపగలదనే నమ్మకం కల్పించింది.

రెండవరోజు కుమారి లంక తేజస్వి గాత్ర సంగీత సభ చక్కగా సాగింది.

మూడవరోజు విఘ్నేశ్ ఈశ్వర్ గాత్రంతో అలరించారు.

నాల్గవరోజు శ్రీ వసంత్ కిరణ్, బెంగుళూరు "శ్రీహరి లీలా కల్పతరు " పేరిట హరి అవతార విశేషాలను గుదిగ్రుచ్చి రసవంతంగా అందించారు. ఇందు యాభై మంది కళాకారులు పాల్గొన్నారు.












## సంగీత విద్వత్సభ (రి), కాకినాడ.

### 78వ వార్షికోత్సవ సంక్రాంతి గానసభలలో భాగంగా రాష్ట్ర స్థాయి గాత్ర, వీణా/వేణువు/వయోలిన్ వాద్య పోటీలు

25.1.2026 ఆదివారం ఉదయం 9 గంటల నుండి.

**జూనియర్, సీనియర్ విభాగాలు:** 16 సంవత్సరముల లోపు బాలబాలికలు జూనియర్లు గాను, 17సం.ల నుండి 26సం. లోపు వారు సీనియర్లు గాను పరిగణింప బడుదురు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో నివసించే అభ్యర్థులే పాల్గొనడానికి అర్హులు.

**నిబంధనలు: జూనియర్ విభాగం:**

1. ఆది తాళ వర్ణం రెండవ కాలంలో పాడవలెను/వాయించవలెను.

2. మూర్తిత్రయం కృతులలో కనీసం ఇద్దరి కృతులు మరియు మైసూర్ వాసుదేవాచార్యులు గారి కృతి ఒకటి అందజేసి అందులో న్యాయనిర్ణేతలు కోరిన కృతిని పాడవలెను/వాయించవలెను.

**నిబంధనలు: సీనియర్ విభాగం:**

1. ఆది తాళ వర్ణం రెండవ కాలంలో పాడవలెను/వాయించవలెను.

2. మూర్తి త్రయం కృతులలో కనీసం యిద్దరి కృతులు మరియు మైసూర్ వాసుదేవాచార్యులు గారి కృతి ఒకటి అందజేసి అందులో న్యాయనిర్ణేతలు కోరిన కృతిని పాడవలెను/వాయించవలెను. తప్పని సరిగా రాగాలాపన, నెరవల్, స్వరకల్పన ప్రదర్శింపవలెను.

**బహుమతులు:**

**గాత్ర విభాగం: జూనియర్లు:**

ప్రథమ: ₹ 2,000/-

ద్వితీయ: ₹ 1,500/-

తృతీయ: ₹ 1,000/-

**సీనియర్లు:**

ప్రథమ: ₹ 4,000/-

ద్వితీయ: ₹ 3,000/-

తృతీయ: ₹ 2,000/-

**వీణ /వేణువు /వయోలిన్ విభాగం:**

**జూనియర్లు:**

ప్రథమ: ₹ 2,000/-

ద్వితీయ: ₹ 1,500/-

తృతీయ: ₹ 1,000/-

**సీనియర్లు:**

ప్రథమ: ₹ 4,000/-

ద్వితీయ: ₹ 3,000/-

తృతీయ: ₹ 2,000/-

**వేదిక:** సూర్యకళా మందిరం, సినిమా రోడ్, మునిసిపల్ ఆఫీసు ఎదురుగా, కాకినాడ

సంగీత గురువులకు నమస్కరిస్తూ, ఈ పోటీలకు మీ శిష్యులను పంపించ వలసిందిగా కోరి ప్రార్థిస్తున్నాము.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :

**9246049046, 9441011668,**

**9440149002**

# సద్గురు సన్నిధి, రాజమండ్రి



156వ నెలవారి సంగీత కార్యక్రమం 7.9.2025 ఆదివారం జరిగింది. మొదటగా దల్లాత్ అమెరికా నుండి విచ్చుసిన శ్రీమతి డాక్టర్ నముదూరి సవిత గాత్ర కచేరీకి శ్రీ హనుమంతు రామచరణ్ వయోలిన్ పై, శ్రీ తల్లూరి శ్రీనివాస్ మృదంగం పై సహకరించారు. కచేరీలో

శ్రీ సకల గణాధిప– ఆరభి రాగం– ఆది తాళం– డా. మంగళంపల్లి బాలమురళీ కృష్ణ కృతి, దేవాది దేవ– సునాద వినోదిని రాగం– ఆది తాళం– శ్రీ మైసూర్ వాసుదేవాచార్య కృతి. ఆనంద నటన ప్రకాశం– కేదారం రాగం– మిశ్ర చాపు తాళం – శ్రీ ముత్తుస్వామి దీక్షితార్ కృతి నీవాద నేగాన– సారంగ రాగం– ఖండ చాపు తాళం– శ్రీ త్యాగరాజ స్వామి కృతి, అప్ప రామ భక్తి– పంతువరాళి రాగం– రూపక తాళం – శ్రీ త్యాగరాజ స్వామి కృతి, నిన్ను పొగడ తరమా– కుంతల వరాళి రాగం– ఆది తాళం– శ్రీ జి. ఎన్. బాలసుబ్రమణ్యం కృతి, పాలించు కామాక్షి– మధ్యమావతి రాగం–ఆది తాళం– శ్రీ శ్యామ శాస్త్రి కృతి, ఎంతటి కులుకే– కళ్యాణి రాగం– రూపక తాళం– ధర్మపురి సుబ్బరాయర్ జావళి, నారాయణ నిన్న నామద– శుద్ధ ధన్యాసి– ఖండ చాపు తాళం– పురందర దాసు కీర్తన, రాగశ్రీ తిల్లాన– ఆది తాళం– శ్రీ లాల్గుడి జయరామన్, రామా దయజూడవే– భైరవి రాగం– ఆది తాళం– భద్రాచల రామదాసు కీర్తన.

కచేరీ అనంతరం నాట్యాచార్య శ్రీ మెహర్ ప్రభాకర్ బృందం భరతనాట్య ప్రదర్శన జరిగింది. పుష్పాంజలి, గంభీర నటరాగం ఆదితాళం శ్రీ రవి కిరణ్ గారి స్వర కల్పన నృత్య దర్శకత్వం మెహర్ ప్రభాకర్, శ్రీరామ కీర్తన, వరాలి రాగం ఆదితాళం నృత్య దర్శకత్వం.శ్రీ పన్నగ రావు, వెంకటాచల నిలయం పురందరదాస కీర్తన సింధు భైరవిరాగం ఆదితాళం నృత్య దర్శకత్వం శ్రీ మేహార్ ప్రభాకర్, శ్రీ రాజరాజేశ్వరి అష్టకం, రాగమాలిక ఆదితాళం, నృత్య దర్శకత్వం శ్రీ మెహెర్ ప్రభాకర్, సంధ్య తాండవం శంకరాభరణం రాగం ఆదితాళం నృత్య దర్శకత్వం శ్రీమతి స్వాతి సోమనాథ్ గారు, ఆడినమ్మా హరుడు, పరాస్ రాగం ఆదితాళం వచ్చేదర్శకత్వంశ్రీమెహర్ప్రభాకర్,కథనకుతూహలతిల్లాన ఆదితాళం రచన శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గారు నృత్య దర్శకత్వం శ్రీ మెహర్ ప్రభాకర్

నాట్య కార్యక్రమంలో శ్రీమతి అన్నపూర్ణ, కుమారి హేమ, చిరంజీవులు తన్వీ, రేష్మ, దీక్షితార్, మధుమిత, రోషిత, ఆద్య పాల్గొన్నారు.



# వీణ కచేరీతో బాలమురళి కి నీరాజనం




**వీణ కచేరి చేస్తున్న డాక్టర్ నిష్టల కృష్ణవేణి బృందం**




**బాలమురళి చిత్రపటానికి పూలమాలలు వేస్తూ నివాళులు అర్పిస్తున్న అసోసియేషన్ సభ్యులు**

ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ విజయనగరం 718వ కార్యక్రమం తేది 06-07-2025 ఆదివారం సాయంత్రం ఆర్యసోమయాజుల కాశీపతిరావు స్మారక భవనంలో జరిగిన "పద్మవిభూషణ్" డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ 95వ జయంతి ఉత్సవంలో విశాఖకు కి చెందిన డాక్టర్ నిష్ఠల కృష్ణవేణి కేవలం ఆయన రచనలతోనే చేసిన వీణ కచేరి అందరిని అలరించింది. పంతువరాళి రాగవర్ణంతో కచేరి ప్రారంభించి, ఆరభి రంగంలో సకల గణాధిప, కానడ రాగంలో బృహదీశ్వర మహాదేవ, ప్రధానాంశంగా కీరవాణి రాగంలో దక్షిణామూర్తి, బృందావన తిల్లాన తదితర కృతులు, ఆలపించారు. వీరికి వేదుల అరుణ వీణపై సహకారం అందించగా ప్రముఖ మృదంగ విద్వాంసులు సంస్థ కార్యదర్శి అయిన డాక్టర్ మండపాక రవి మృదంగంపై అద్భుతంగా సహకారాన్ని అందించి కచేరి రక్తి కట్టించారు. ఈ కచేరికి అసోసియేషన్ అధ్యక్షులు ధవళ సర్వేశ్వర రావు, సభ్యులు బాలమురళి చిత్రపటానికి పూలమాలలు వేసి వారి జీవిత విశేషాలు తెలియజేశారు. దూసి శివరాం శర్మ, టి.మహేశ్వర రావు ఈ కార్యక్రమాన్ని సమర్పించారు..

**– డాక్టర్ మండపాక రవి**



8-12-2025 విజయవాడలో సీనియర్ సంగీత విద్వాంసులు విద్వాన్ శ్రీ కె.వి. బ్రహ్మానందం గారి 83వ జన్మదినం సందర్భంగా సత్కారం పొందిన కళాకారులు శ్రీ అంగాడి శివప్రసాద్, శ్రీమతి శారదా సాయి, శ్రీమతి పట్నాల మానస, శ్రీ కె.వి.బి. ఆనంద్, కట్టా సాయిజ్యోతి

# అలరించిన యుగళ భక్తి సంగీతలహరి



ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ విజయనగరం 720వ కార్యక్రమం సంగీత విజ్ఞానం హైదరాబాద్ సంయుక్తంగా తేది 17-7-2025 గురువారం సాయంత్రం ఆర్యసోమయాజుల కాశీపతిరావు స్మారక భవనంలో ప్రముఖ విద్యావేత్త, అడ్వకేటు అయినటువంటి తాత లక్ష్మీ కాంతారావు 75 వ పుట్టినరోజు సందర్భంగా వారికి నివాళిగా సంస్థ కార్యదర్శి కాంతారావు మేనల్లుడు అయిన డాక్టర్ మండపాక రవి వారి సతీమణి శారద చేసిన భక్తి సంగీత కచేరి అందరిని అలరించింది. "వందే ఉమానందనం" అనే గణపతి స్తుతితో ప్రారంభించి, ఆదిభట్ల నారాయణదాసు, తూము లక్ష్మీ నరసింహ దాసు, భద్రాచల రామదాసు, పురందర దాసులు, నారాయణ తీర్థులు, త్యాగరాజ స్వామి ఉత్సవ సంప్రదాయ కీర్తనలు సత్యసాయి కీర్తనలు, గణపతి సచ్చిదానంద స్వామి కీర్తనలు, ఉపద్రష్ట శివరామ దాసు తదితరల కీర్తనలు ఆలపించారు. వీరికి ఎం. ఈశ్వరమ్మ వయొలిన్ పై, ప్రముఖ మృదంగ విద్వాంసులు శివకుమార్ మృదంగంపై, మహేశ్వర రావు కంజీర పై సహకారాన్ని అందించారు. ఈ కచేరికి అసోసియేషన్ అధ్యక్షులు ధవళ సర్వేశ్వర రావు, యామిజాల ప్రభాకర సన్యాసిరావు, కాంతారావు బంధువులు, ఆన్లైన్లో హైదరాబాద్ నుండి తాత శ్యామ్ కుమార్, సురేష్ కుమార్, దేశ విదేశాలలో ఉన్న అనేక మంది శ్రోతలు సంస్థ యూట్యూబ్ ద్వారా అలాగే ఇక్కడ ఉన్న శ్రోతలు విశేషంగా పాల్గొన్నారు.

**డాక్టర్ మండపాక రవి**



**సరస్వతీ గానసభ, కాకినాడకు అధ్యక్షులుగా ఎన్నికైన**
**డా.ముళ్ళపూడి నాగేశ్వరరావు గారికి గానకళ అభినందనలు అందిస్తున్నది.**

# ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ విజయనగరం లో వైభవంగా జయలయోత్సవం



ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ విజయనగరం మరియు రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ సంయుక్త నిర్వహణలో కొత్త అగ్రహారం లోగల రోటరీ కమ్యూనిటీ హాల్ లో మంగళవారం రాత్రి మండపాక మృత్యుంజయరావు 21వ వర్ధంతి సందర్భంగా జరిగిన జయలయోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ముందుగా ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అధ్యక్షులు ధవళ సర్వేశ్వర రావు, ద్వారం నరసింగరావు స్కూల్ అధ్యక్షులు ఉసిరికల చంద్రశేఖర్ రావు వివి రమణమూర్తి, మృత్యుంజయ రావు కుటుంబ సభ్యులు తదితరులచే జ్యోతి ప్రకాశంతో ఉత్సవం ప్రారంభం అయ్యింది. ప్రపంచ ప్రఖ్యాత మృదంగ విద్వాంసులు విశాఖపట్నం ఆకాశవాణి విశాఖపట్నం విశ్రాంత నిలయ విద్వాంసులు డాక్టర్ వంకాయల వెంకటరమణమూర్తి బృందం లయవిన్యాస కార్యక్రమం అందరిని అలరించింది. ఘటం పై సూర్యప్రసాద రావు, మోర్సింగ్ పై జి .వెంకటేష్, కంజీరా పై డాక్టర్ మండపాక రవి, వయొలిన్ పై డాక్టర్ మావుడూరు సత్యనారాయణ శర్మ సహకరించారు. నాటకురంజి రాగ వర్ణం, సిద్ధివినాయకం, శ్రీరంజని రాగంలో సొగసుగా మృదంగ తాళం అనే కృతి, ప్రధానాంశంగా బృందావని రాగం-తాళం-పల్లవి లో చేసిన లయవిన్యాసం ప్రతిభావంతంగా అందరి మన్ననలు పొంది విశేషంగా ఆకట్టుకుంది. చివరగా వంకాయల నరసింహం గారి కీర్తన రేవతి రాగంలో శ్రీవేంకటేశ దయాసాగరా తో లయవిన్యాస కార్యక్రమం జరిగింది. పిమ్మట డాక్టర్ వంకాయల వెంకటరమణమూర్తి, మీనాకుమారి దంపతులకి సన్మానకార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. సభలో రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ అధ్యక్షులు ఎం.అనిల్ కుమార్, ధవళ సర్వేశ్వర రావు, మండపాక కృష్ణకిశోర్, ముఖ్య అతిథిగా విశ్రాంత పోలీసు శిక్షణా కళాశాల అధ్యక్షులు కె.రాజాశిఖామణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమణమూర్తికి "మృదంగ జయలయ పతాక" అనే బిరుదు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెండు సంస్థల సభ్యులు ఉసిరికల చంద్రశేఖర్ రావు, బి ఎ నారాయణ, డాక్టర్ అయ్యగారి రాఘవరావు, డాక్టర్ శ్రీనగేష్ పోదూరి, డాక్టర్ భైరవభట్ల విజయాదిత్య, ధన్వాడ సుధాకర్,యామిజాల సన్యాసిరావు, కె.సుబ్బారావు, ఏడుకొండలు, టి.మహేశ్వర రావు, మోదేకుర్తి శ్రీనివాస్ రావు, మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల అధ్యాపకులు, రోటేరియన్లు, అకాడమీ అధ్యాపకులు డాక్టర్ కె.ఎ.పద్మప్రియ, మంగతాయారు, శారద, సంధ్య, కాళ్ళ నిర్మల, మహేశ్వర రావు, మోదేకుర్తివెంకట కామేశ్వర రావు, సంగీతాభిమానులు, కార్యవర్గ సభ్యులు, విద్యార్థులు విశేషంగా పాల్గొన్నారు. **– డాక్టర్ మండపాక రవి**



# చాలా కాలం తర్వాత ఒక సంగీత ప్రదర్శనకు
# STANDING OVATION (ఉత్తిష్ఠిత ప్రశంస)

7-12-2025 'గాయకసార్వభౌమ' సంగీత పరిషత్ మరియు 'స్వరఝురి' సంస్థల సంయుక్త నిర్వహణలో జరుగుతున్న పారుపల్లివారి జయంతి ఉత్సవాలలో మృదంగం విద్వాన్ కొమ్మ్మాజోశ్యుల సద్గురుచరణ్ గారి తాళావధానానికి శ్రోతలు స్వచ్ఛందంగా నిలబడి కరతాళధ్వనులు చేశారు. రెండు చేతులు, రెండుకాళ్ళు, భుజాలతో ఏకకాలంలో అయిదు తాళాలు నడుపుతూ, స్వయంగా కీర్తనాగానం కూడా చేస్తూ చరణ్ గారు నిర్వహించిన అవధానం జనాలను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. ఒకనాడు ఆదిభట్ల నారాయణదాసు గారు ఈ విన్యాసం చేసేవారట.. ఈనాడు అలా చేయగలిగిన ఏకైక వ్యక్తి సద్గురుచరణ్ గారే.. అటువంటి కళాకారుని నిజంగా ఎంత గౌరవించుకున్నా తక్కువే! అంతకు ముందు పద్మశ్రీ అన్నవరపు రామస్వామి గారి చేతుల మీదుగా చరణ్ గారికి ఘన సత్కారం, పరిషత్ వార్షికంగా ఇచ్చే "సునాద సుధానిధి" బిరుద ప్రదానం అద్భుత రీతిలో జరిగాయి. సన్మాన సభలో బెజవాడ మాజీ మేయర్ డా.జంధ్యాల శంకర్, సంగీత సన్మండలి ఉపాధ్యక్షులు శ్రీ జొన్నవిత్తుల ప్రభాకరశాస్త్రి, గాయకులు డా.మల్లాది రవికుమార్, శ్రీ పోపూరి గౌరీనాథ్, శ్రీమతి పాటిబండ్ల జానకి తదితరులు పాల్గొన్నారు.

**– మోదుముడి సుధాకర్**

# సంస్మరణ



**గాయత్రీ మహిళా సంగీత సన్మండలి వ్యవస్థాపక అధ్యక్షురాలు,**

**'సంగీత సాహితీ మూర్తి', 'సంగీత సేవానిరత'**

**తేది 2-12-2025 న కీర్తిశేషులైన డా. వేదుల సూర్యకాంతం గారికి**

**గానకళ శ్రద్ధాంజలి ఘటిస్తున్నది.**

# కళాకారులకు ప్రోత్సాహం అవసరం




**బ్రహ్మానందం, ఫౌజియాను సత్కరించిన ఆశాకిరణ్, విజయలక్ష్మి తదితరులు**

నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం మహానటి సావిత్రి జయంతి వేడుకలు నిర్వహిం చారు. మహానటి సావిత్రి సాహిత్య సాంస్కృతిక కళాపీఠం సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పరుచూరి విజయలక్ష్మి ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి నిర్వహించారు. విశ్రాంత సంగీత ఆచార్యులు కె.వి. బ్రహ్మానందం, ఫౌజియా తరన్నమ్లకు మహానటి సావిత్రి పురస్కారాలు అందించి, సత్క రించారు. వంగవీటి ఆశాకిరణ్, ఏపీ నాటకరంగం ఛైర్మన్ గుమ్మడి గోపా లకృష్ణ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. దక్షిణ భారతదేశ చలనచిత్ర చరిత్రలో మకుటం లేని మహారాణి సావిత్రి అని కొనియాడారు. గాయ కులను అభినందించారు. కళాకారులను ప్రోత్సహించాల్సి బాధ్యత అందరి పైనా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గోళ్ల నారాయణరావు, ప్రసూన రామన్, వీరభద్రరావు, డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పద్మశ్రీ డాక్టర్ ద్వారం వెంకటస్వామి నాయుడు 132 వ జయంతి....

విజయనగరం కొత్తగ్రహారంలో గల రోటరీ ద్వారం నరసింగరావు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సొసైటీ ద్వారా నడుపబడుతున్న రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ లో ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ తో సంయుక్తంగా శనివారం సాయంత్రం పద్మశ్రీ డాక్టర్ ద్వారం వెంకటస్వామి నాయుడు 132 జయంతి ఘనంగా జరిగింది. అధ్యక్షులు ధవళ సర్వేశ్వర రావు, ఉసిరికల చంద్రశేఖర్ రావు, అకాడమీ ప్రిన్సిపాల్ మరియు ఎఫ్. ఎఫ్.ఎ కార్యదర్శి డాక్టర్ మండపాక రవి, విశాఖకు చెందిన ప్రఖ్యాత టాప్ గ్రేడ్ వాయులీన విద్వాంసులు ఎం ఎస్.ఎన్. మూర్తి, తదితరులు నాయుడు గారి చిత్రపటాలకు పూలమాలలు వేసి వారియొక్క జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఎం.ఎస్.ఎన్. మూర్తి వయొలిన్ కచేరి అందరిని అలరించింది. స్వాతితీరునాళ్ రచన సారసాక్ష, శ్యామశాస్త్రి కృతి ఆనందభైరవి రాగంలో మరివేరే, త్యాగరాజ కృతి శంకరాభరణ రాగంలో స్వరరాగసుధ ఇత్యాది కృతులను హృద్యంగా పలికించారు. గాయత్రి వరేణ్య సహకార వయొలిన్ డాక్టర్ మండపాక రవి మృదంగంపై ధీటుగా సహకారం అందించారు. సూర్యలక్ష్మి, బాపూజీ దంపతులు ఈ కార్యక్రమాన్ని సమర్పించారు. అకాడమీ గౌరవాధ్యక్షులు డాక్టర్ డి .వి.శ్రీకాంత్, డాక్టర్ శ్రీనగేష్ ఎఫ్.ఎఫ్.ఎ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు, సంగీతాభిమానులు, తల్లిదండ్రులు, రొటీరియన్లు పాల్గొన్నారు.

**– డాక్టర్ మండపాక రవి**

## సంగీతలహరి, రాజమహేంద్రవరం.



29.11.2025 శనివారం సాయంకాలం శ్రీమతి జి. అరుణ(కాకినాడ) తమ గాత్ర కచేరీని తోడి వర్ణం తో ప్రారంభించి , కళ్యాణి రాగం లో 'గణపతే మహామతే' అనే కీర్తన పాడి, అనంతరం కానడ రాగం లో త్యాగరాజ కీర్తన " సుఖి ఎవ్వరో " మధురంగా ఆలపించారు. 'అనుపమ గుణాంబుధి యని' అనే త్యాగరాజ కీర్తన అఠాణ రాగం లో పాడారు. సింహేంద్ర మధ్యమం రాగం లో 'నిన్నే నమ్మితినయ్య' అనే కీర్తన ఉప ప్రధానాంశంగా పాడి అందులో వారు చేసిన స్వరకల్పన శ్రోతలను ఆకొట్టుకుంది.జనరంజని రాగం లో త్యాగరాజ కీర్తన 'విడజాలదురా నా మనసు' అనే కీర్తన దురిత కాల ప్రమాణంలో పాడి, ముఖ్యాంశం గా మోహన రాగం మోహనం గా ఆలపించి "మోహన రామ" అనే కీర్తన నెరవల్ మరియు స్వరప్రస్థారంతో పాడి శ్రోతలను ఆనంద పరవశులను చేశారు. వయోలిన్ పై సహకరించిన జ్ఞానదేవ్(చెన్నై) అద్భుతమైన సహకారం అందించారు. వారు వాయించిన కానడ మరియు మోహన రాగాలు వారి విద్వత్తు కు మచ్చు తునకలు. మృదంగం పైసహకరించినశ్రీఅరవింద్(విజయవాడ) అద్భుతమైన సహకారం అందించారు. వారు హనుమంత రావు గారు (ఘటం–బోడపాడు) కలిసి వాయించిన తనియావర్తనం శ్రోతలను ఆనంద పరిచింది.

## గాయత్రీ మహిళా సంగీత సన్మండలి



**8–11–2025 న శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావుగారి శ్రీ తూము లక్ష్మీనరసింహదాసు కీర్తనల గానం**



**12–10–2025 న విదుషి పద్మశ్రీ శ్రీనివాసన్ గాత్ర సంగీత సభ దృశ్యం**



**9–08–2025 డా. శ్రీమతి కమలా రమణి గారి గాత్ర సభ**



**సమతాజ్యోతి సంగీత కళాసమితి 35వ వార్షికోత్సవంలో మృదంగ ఘట వాయిద్యవిద్వాంసులు కె.వి.రామకృష్ణ గారికి జరిగిన సత్కారం.**

# శ్రీరామ సమాజం, కాకినాడ

## 131వ గణపతి సంగీత హరికథా నాటక మహోత్సవాలు 27-08-2025 నుండి 04-09-2025 వరకు















జయహో ఛత్రపతి శివాజీ మహరాజ్ నాటకంలోని దృశ్యం







జయహో ఛత్రపతి శివాజీ మహరాజ్ నాటకంలోని దృశ్యం

Editor & Publisher : Ganakala, M.Venkatarao
30-1-29, Rangayyanaidu St, Kakinada - 1, Cell, 9441488721